

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

సూర్య ఆదివారం
sunday@suryaa.com
విజ్ఞానం, వినోదం, కథలు మరియు ఆధ్యాత్మిక అంశాలతో కూడిన విషయాలు మీకు ఆదివారం ఉచితంగా అందిస్తున్నది 'సూర్య' ఆదివారం
ప్రతి ఆదివారం 'సూర్య'తో ఉచితంగా అందుకోండి

సంపుటి 10 | సంచిక 281a
గురువారం | 10 ఆగస్టు 2017 | విజయవాడ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, శ్రావణ మాసం, బహుళ, తిథి : తదియ రా. 11.33 నక్షత్రం : శతభిషం ఉ. 6.06 వర్జ్యం మ. 12.32 నుంచి 2.08 వరకు
రాహుకాలం: మ. 1.30 నుంచి 3.00 వరకు; దుర్ముహూర్తం: ఉ. 9.59 నుంచి 10.50 వరకు, తిరిగి మ.3.05 నుంచి 3.57 వరకు సూర్యోదయం: ఉ. 6.01 గం; సూర్యాస్తమయం: సా. 6.42 గం.



కాబోయే గవర్నర్ మోత్కుపల్లి

• త్వరలో శుభవార్త అన్న వెంకయ్యనాయుడు • మోత్కుపల్లికి అభినందనలు చెప్పిన కాబోయే ఉపరాష్ట్రపతి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి అంచలంచెలుగా ఎదిగిన వెంకయ్యనాయుడికి ఉపరాష్ట్రపతి పదవి దక్కడం తెలుగువారందరికీ గర్వకారణమని తెలంగాణ తెలుగుదేశం నేతలు కొనియాడారు. బంజారాహిల్స్‌లోని వెంకయ్యనాయుడు నివాసానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ, సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎంపీ, నామా నాగేశ్వరరావు, పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రావు తదిత రులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి వెంకయ్య నాయుడు వన్నె తెస్తారని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు ఇష్టాగోష్ఠిలో మాట్లాడుతూ మోత్కుపల్లికి త్వరలో గవర్నర్ హోదా దక్కబోతోందని వ్యాఖ్యానించినట్లు సమాచారం.

రెచ్చిపోతే అంతు చూస్తా

• ఉత్తర కొరియా అధినేత కిమ్‌కు ట్రంప్ తాజా హెచ్చరిక • అమెరికాకు చెందిన ద్వీపంపై అణు బాంబు వేయనున్నామన్న ఉత్తర కొరియా • తీవ్రంగా మండిపడ్డ ట్రంప్



వాషింగ్టన్ : వారానికి ఒక సారి క్షిపణి పరీక్షలు జరుపుతూ, తమ దేశంపై దాడులు చేస్తామని హెచ్చ రికలు జారీ చేస్తున్న ఉత్తర కొరి యాపై అమెరికా అధ్యక్షుడు డొ నాల్డ్ ట్రంప్ మరోసారి విరుచుకు పడ్డారు. గతంలో ఎన్నడూ మాట్లా డనంత తీవ్ర స్థాయిలో మాట్లా డిన ట్రంప్ ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్‌కు సీరియస్‌గా వార్నింగ్ ఇస్తూ, రెచ్చిపోతే అంతు చూస్తానని ఆగ్రహంతో వ్యాఖ్యా నించారు. అమెరికా అధీనంలోని ద్వీపంపై అణు దాడి చేస్తామని ఉత్తర కొరియా ప్రకటించడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నా రు. కిమ్‌ను మంటల్లో కలిపేస్తానని హెచ్చరించారు. ఉత్తర కొరియా ఒక్క అడుగు వేయాలని చూసినా, అడుగు పడే లోపే ఆ దేశం సర్వనాశనం అవుతుందని అన్నారు. ఐక్యరాజ్య సమితి తాజాగా ఆంక్షలు విధించడాన్ని ప్రస్తావించిన ట్రంప్ ఉత్తర కొరియా వాటిని పెడచెవిన పెట్టిందని విమర్శించారు. ఇకపై కిమ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తుంటే మిగతా 6లో

రాజీవ్ గాంధీ అసమర్థుడు



• అప్పట్లో అంచనా వేసిన అమెరికా నిఘా సంస్థ 11లో

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి

యువతలో రగలాలి

ప్రపంచానికి ఇండియానే పెద్ద దిక్కు

• వాళ్లు టూరిస్టులు • విచారణ ఆధారంగా.. బాధ్యులెవరైనా చర్యలు తప్పవు • ప్రజల నుంచి దూరం చేయలేరు • వారి ఆశీర్వాదంతోనే మంత్రి స్థాయికి ఎదిగాను • నేరెళ్ల ఘటన దురదృష్టకరం • బాధితులను పరామర్శించిన మంత్రి • మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం •

న్యూఢిల్లీ : ప్రపంచమంతా ఇప్పుడు అవకాశాల కోసం ఇండియా వైపే చూస్తోందని లోక్ సభలో ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. అగ్ర రాజ్యాలుగా పేరు ఉన్న దేశాలు సైతం ఇండియాతో స్నేహం కోసం ముం దుకు వస్తున్నాయని, భవిష్యత్తులో ప్రపంచ వృద్ధికి పెద్ద దిక్కుగా ఇండియా నిలిచే రోజు ఎంతో దూరంలో లేదని అన్నారు. భారత యువ శక్తి సత్తా అపూర్వమని, వారు తమను తాము నిరూపించుకుంటూ ముందుకు సాగు తున్నారని అన్నారు. సుభాష్ చంద్ర బోస్ నుంచి అంబ ేద్కర్, లాల్ బహదూర్ శాస్త్రి వరకూ మిగతా 6లో




ఎలాంటి సవాళ్లకైనా సిద్ధం

• పార్లమెంట్‌లో అరుణ్ జైట్లీ వెల్లడి • సైన్యం నిరంతరం సన్నద్ధంగా ఉంది • చైనా బలగాలను ఎదుర్కోవాలంటే మరో రూ. 20 వేల కోట్లు కావాలి • కేంద్రానికి రక్షణ శాఖ వినతి



న్యూఢిల్లీ : డోక్లామ్‌లో చైనాతో ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో రక్షణ, ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ సైన్యం ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు ఎల్లప్పు డూ సిద్ధంగా ఉంటుందన్నారు. క్విట్ ఇండియా ఉద్యమానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం రాజ్యసభలో జైట్లీ ప్రసంగించారు. పొరుగు దేశాల నుంచి ఎలాంటి సవాళ్లనైనా ఎదు ర్కొనే సత్తా భారత్‌కు ఉందని స్పష్టం చేశారు. దశాబ్దాలుగా దేశం అనేక సవా ళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ ధైర్యంగా ముందుకు సాగుతోందన్నారు. 1962లో చైనాతో యుద్ధం తరువాత దేశ సైన్యం నిరంతరం సిద్ధంగా ఉండాలనే పాఠాన్ని నేర్చుకుందన్నారు. పొరుగు దేశాల నుంచి భారత్ పలు సవాళ్లను ఎదుర్కొ ంటోందన్నారు. వాటిని తిప్పి కొడుతూ దేశాన్ని సురక్షితంగా ఉంచేందుకు మన వీర సైనికులు నిరంతరం కష్టపడుతున్నారని ఆయన చెప్పారు. పశ్చిమ, తూ ర్పు సరిహద్దుల్లో ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు సైనికులు ఎంతటి త్యాగానికైనా వెనుకాడబోరని జైట్లీ చెప్పారు. తమ భూ భాగంలో ఒక్క భారత సైనికుడు ఒక్క రోజు ఉన్నా అది తమ సార్వభౌమత్వాన్ని, మిగతా 6లో

చైనాలో భూకంపం



• వణికిన సిచువాన్ 11లో
• మృతుల సంఖ్య 100కు పైనే

కాకినాడ కార్పొరేషన్‌పై కన్ను

• మేయర్ పదవిని కాపులకు కేటాయిస్తున్నట్లు పార్టీ నేతల ప్రకటన • కాకినాడ గరపాలక ఎన్నికల్లో ఊపందుకుంటున్న నామినేషన్లు • కార్పొరేటర్ అభ్యర్థులపై కసరత్తు షురూ 6లో

అరకు కోసం రూ.5 వేల కోట్లు

• రూ.110 కోట్లతో అరకు ఎకో టూరిజం సర్క్యూట్ • అరకులో హెలీ టూరిజం ఏర్పాటు • మెడికల్ అండ్ హెల్త్ హబ్‌గా మారుస్తాం • గిరిజన యువతులతో థింసా నృత్యం • హాజరైన గవర్నర్ నరసింహన్ • అరకు ప్రజలకు వరాల జల్లు కురిపించిన చంద్రబాబు • దేశ విదేశాల్లో థింసా నృత్య ప్రదర్శనలు • అరకులో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



అరకు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : విశాఖ జిల్లా అరకు ప్రాంతంలో హెలీ టూరిజంను అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం విశాఖ జిల్లా అరకు నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మైదానంలో జరిగిన ఈ వేడుకలను గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించారు. అంతకు ముందు గిరిజన నృత్య ప్రదర్శనలను గవర్నర్, సీఎం తిలకించారు. గిరిజన యువతులతో కలిసి వారిద్దరూ థింసా నృత్యం చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ కూచిపూడి నృత్యం తరువాత ప్రభుత్వం థింసా నృత్యానికి ఆ స్థాయిలో ప్రచారం కలిపిస్తోందని చెప్పారు. దేశ, విదేశాల్లో థింసా నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. పర్యాటకానికీ సరికొత్త ఉత్సాహం ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నా మన్నారు. ముఖ్యంగా అరకుపై ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలిపారు. అరకులో ఏడాదిలోగా రహదారులను విస్తరించి సుందరంగా తయారు చేస్తామన్నారు. అరకు ఎకో టూరిజం సర్క్యూ ట్‌ను రూ.110కోట్లతో పూర్తి చేస్తామన్నారు. లంబసింగి, దల్లాపల్లిలో రిసార్టుల ఏర్పాటుకు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. అరకు లో బెలూన్ ఫెస్టివల్, వాటర్ ఫాల్, ఎల్లో ఫ్లవర్ ఫెస్టివల్స్ ను ఏటా నిర్వహిస్తామన్నారు.

అరకు ప్రజలకు వరాల జల్లు

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరకు ప్రజలకు వరాలజల్లు కురిపించారు. అరకు అభి వృద్ధికి రూ. 5వేల కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటి ంచారు. అరకును పర్యాటక హబ్‌గా మారు స్తామని అన్నారు. అరకులో మహిళా డిగ్రీ కాలేజ్, అంగన్‌వాడి సెంటర్లు ఏర్పాటు చేస్తామని అన్నా రు. అటవీ భూముల్లో కాఫీ తోటలు సాగు చేసేవారికి పట్టాలు ఇస్తామని అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని అరకులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్ర బాబు, గవర్నర్ నరసింహన్, మంత్రులు, ముఖ్య అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ అరకుపై కవిత చదివారు.

ఆదాయ వనరులు పెంచుతాం

గిరిజన ప్రాంతాల్లో ఆదాయ వనరుల్ని పెంచే ందుకు కసరత్తు చేస్తున్నట్లు సీఎం మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

అంతే ఇంతే!



మన క్రాస్ ఓటింగ్ వ్యూహం ఆయన్ని ఓడించలేక పోయింది

మేము వదిలేసి ఉంటే నంద్యాలకు

రూపాయి వచ్చేది కాదు

మహా సంగ్రామానికి నంద్యాల నాంది పలకాలి

• మాకు ఓటు వేస్తే నంద్యాలను నా గుండెల్లో పెట్టుకుంటా • మా నాన్న సంక్షేమ పథకాలే నా ఆస్తి • మూడున్నరేళ్లుగా దోచుకొన్న బాబు ఈ ఎన్నికల్లో ఖర్చు చేస్తున్నారు • మేం పోటీకి దిగడం వల్లే నంద్యాలలో ఈ అభివృద్ధి



నంద్యాల, మేజర్‌న్యూస్ః రాబోయే మహా సంగ్రామానికి నంద్యాలే నాంది కావాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పిలు పునిచ్చారు. చంద్రబాబు చేస్తున్న మోసాలకు, అన్యాయాలకు, అధర్మాలకు వ్యతిరేకంగా నంద్యాల ప్రజలు ఓటు వేయాలని కోరారు. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డికి సంపూర్ణ మద్దతు పలకాలని మిగతా 6లో

సూర్య
హైదరాబాద్
గురువారం
10 ఆగస్టు 2017

నేరెళ్ల ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వండి

రాష్ట్ర హోం శాఖకు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, న్యూస్‌నెట్‌వర్క్: నేరెళ్ల ఘటనపై పూర్తి వివరాలతో కూడిన నివేదికను వారం రోజుల్లోగా సమర్పించాలని రాష్ట్ర హోంశాఖను హైకోర్టు ఆదేశించింది. వేములవాడలో ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న వారికి ఇద్దరు సీనియర్ వైద్యులతో ఆరోగ్య పరీక్షలు జరిపి హోంశాఖ ముఖ్యకార్యదర్శికి వివరాలు సమర్పించాలని ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. నేరెళ్ల ఘటనపై పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు లక్ష్మణన్ దాఖలు చేసిన అత్యవసర వ్యాజ్యంపై బుధవారం విచారించింది. సిరిసిల్ల ఎస్పీ విశ్వజిత్, ఎస్సై రవీందర్‌లపై ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం ప్రకారం కేసులు నమోదుచేయాలని పిటిషనర్ తరపు న్యాయవాది కోరారు. ఈ కేసు దర్యాప్తును సీబీఐ లేదా సిట్‌కు అప్పగించాలంటూ ఆయన వాదించారు. బాధితుల్ని మెరుగైన వెద్య చికిత్సల కోసం నిమ్స్ ఆస్పత్రికి తరలించి.. ఒక్కొక్కరికి రూ.10లక్షల చొప్పున పరిహారం చెల్లించేలా ఉత్తర్వులు జారీ చేయాలని నివేదించారు. దీనిపై స్పందించిన హైకోర్టు అసలేం జరిగిందో ప్రభుత్వం నుంచి తెలుసుకున్నాకే పూర్తిస్థాయి విచారణ చేపడతామని తెలిపింది. అలాగే నేరెళ్ల బాధితుల ఆరోగ్యంపై పూర్తి నివేదిక ఇవ్వాలని తెలంగాణ సీఎస్‌కు హైకోర్టు ఆదేశించింది. వరంగల్ ఎంజీఎంకు చెందిన సీనియర్ వైద్యులతో బాధితులకు మెడికల్ ఎగ్జామినేషన్ నిర్వహించాలని ఆదేశించింది. ఆరోగ్యం సరిగా లేకుంటే నిమ్స్‌కు తరలించాలని హైకోర్టు స్పష్టం చేసింది. తదుపరి విచారణ ఈనెల 16కు వాయిదా వేసింది.

నేరెళ్ల బాధితులను మంత్రి కేటీఆర్ మంగళవారం పరామర్శించిన విషయం తెలిసిందే. బాధితులకు మెరుగైన వైద్యం ప్రభుత్వం నుంచి అందించడానికి అభ్యంతరాలు లేవని, హైదరాబాద్ తీసుకెళ్లి వైద్యసేవలు అందించడానికి వారి న్యాయవాదులతో, కోర్టుతో మాట్లాడతామని కేటీఆర్ చెప్పారు. ఏ ఉద్దేశంతో జాతీయ స్థాయి సమస్య చేయాలనుకుంటున్నారోగానీ, టీఆర్ఎస్ పార్టీ అలాంటి వాటిని ప్రోత్సహించదని తెలిపారు. బాధితులకు అన్ని రకాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

నేనిక రాజకీయాలు మాట్లాడకూడదు

- పార్టీకి దూరంగా ఉండాలంటే బాధగా ఉంది
- ఇకపై దేశాభివృద్ధే అజెండాగా ముందుకు
- రాజకీయ నేతలు ప్రజల్లో ఉంటేనే రాణిస్తారు
- 20 ఏళ్లు ఎంపీగా పనిచేసిన వ్యక్తి ఉపరాష్ట్రపతిగా ఎంపిక కావడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి

హైదరాబాద్‌లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో వెంకయ్య నాయుడు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నపుడు స్వేచ్ఛగా మాట్లాడే అవకాశాలు ఉండవని అందుకే ఇకపై తాను మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడే అవకాశాలు ఉండవని ఉపరాష్ట్రపతి గా ఎన్నికైన ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. తాను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైన తరువాత సుష్మాస్వరాజ్‌గాను పార్లమెంటరీ కమిటీలో మాట్లాడుతూ ఇకపై వెంకయ్య రెండింటికి దూరమయినట్లేనని చెప్పారు. అవి ఒకటి ప్రెస్, రెండోది పర్యటనగా పేర్కొన్నారన్నారు. నిజంగా ఈ రెండింటికీ తాను దూరమవుతున్నానని వెంకయ్య పేర్కొన్నారు. తాను అడగకముందే తనకు పార్టీ అన్నీ ఇచ్చిందని , అలాగే ఉపరాష్ట్రపతి పదవి కూడా లభించిందన్నారు. ఇకపై తాను రాజకీయాల గురించి మాట్లాడకూడదని తనకు కొత్తగా వచ్చిన బాధ్యతలు(ఉప రాష్ట్రపతి) ప్రకారం తాను రాజకీయాలకు అతీతం అని చెప్పారు. అయితే, ప్రజలకు సంబంధించిన అంశాలపై స్పందించకుండా ఉండటం మాత్రం దీని అర్థం కాదని స్పష్టం చేశారు. హైదరాబాద్ సోమాజీగూడలోని ఓ హోటల్‌లో విలేకరులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే, ఎంపి ఇలా ప్రజాప్రతినిధులు ప్రజలకు తెలవాలన్నా, ప్రజలగురించి వారికి తెలియాలన్నా ఇందుకు ఉపయుక్తమయ్యేది పత్రికలేనని ఆయన పేర్కొన్నారు. ఉప రాష్ట్రపతి ప్రమాణస్వీకారానికి ముందు ఇదే తన చివరి పాత్రికేయ సమావేశమని చెప్పారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నన్ను ప్రతిపాదించగానే ఉద్వేగానికి గురయ్యా. 20 ఏళ్లుగా ఎంపీగా పనిచేసిన వ్యక్తి ఉపరాష్ట్రపతి కావడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. ఇకపై పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండాలంటే బాధగా ఉంది. ఇకపై రాజకీయాలు మాట్లాడను. ప్రజా జీవితంలో దేశానికి అవసరమైన విషయాలపైనే మాట్లాడతా. దేశాభివృద్ధే అజెండాగా ఉంటాం. నేను ఇప్పటివరకు దేశంలోని 623 జిల్లాల్లో పర్యటించాను. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాల్లో కనీసం 20 సార్లైనా పర్యటించాను. రాజకీయ నేతలు ప్రజల్లో ఉంటేనే రాణిస్తారు అని పేర్కొన్నారు. ప్రస్తుతం తాను మరోసారి చదువులో నిమగ్నమై పోయానని, తనకంటే ముందు ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించిన మహనీయులు సర్వేపల్లి రాధాకృష్ణన్, జాకీర్ హుస్సేన్ వంటి వారు చేసిన కార్యకలాపాలను గురించి అధ్యయనం చేస్తున్నానని తెలిపారు. కొత్త బాధ్యతలు తెలుసుకునేందుకు కొంతమంది అధికారులను కూడా సంప్రదించనున్నట్లు వివరించారు. రాజ్యసభ ఛైర్మన్ హోదాలో తాను అర్థవంతమైన చర్చ జరిగేలా చూస్తానని, ప్రతిపక్షాలు, అధికార పక్షము అని కాకుండా అందరికీ సమానంగా మాట్లాడే అవకాశం ఇస్తానని అన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, ఆర్థిక తారతమ్యాలు, వివిధ వర్గాలపై ఉన్న వివక్షతలు, వాతావరణ నిర్లక్ష్యంలాంటి అంశాలను పరిశీలిస్తున్నానని ఈ అంశాల పరిష్కారమే దేశ ప్రధాన అజెండాగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్,ఎమ్మెల్యేలు కిషన్‌రెడ్డి, రామచందర్రెడ్డి ,ఎమ్మెల్సీ రాంచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

'పోచంపాడు సభకు గొల్ల, కుర్మలు భారీగా తరలిరావాలి'



హైదరాబాద్, మేజర్‌న్యూస్: పోచంపాడు బహిరంగ సభకు గొల్లకురుమలు భారీగా తరలిరావాలని టీఆర్ఎస్ ఎంపీ కవిత పిలుపునిచ్చారు. గొల్లకురుమలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ గొర్రెల పంపిణీ చేపట్టారని గుర్తు చేశారు. గొల్లకురుమల అభివృద్ధికి పాటుపడుతున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి వారు వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు జీవ నదిగా మారబోతున్నదని చెప్పారు. ఎస్సారెస్పీ పునరు జ్జీవనంతో మొదట జగిత్యాల జిల్లానే లాభపడుతుందని తెలిపారు. వ్యవసా యాన్ని లాభసాటిగా మార్చేందుకే ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారని, దానిలో భాగంగానే ఎస్సారెస్పీ పునరుజ్జీవన కార్యక్రమని కవిత తెలిపారు. కాళేశ్వరం నీటిని రివర్స్ పంపింగ్ ద్వారా ఎస్సారెస్పీని నింపే కార్యక్రమానికి నేడు కేసీఆర్ శ్రీకారం చుట్టనున్నారన్నారు. నీటి నిల్వ కోసం అదనపే రిజర్వాయర్లను నిర్మిం చడం జరుగుతుందన్నారు. ఇకపై కాలువలో ఎప్పుడూ నీరు నిల్వ ఉంటుం దన్నారు. దీంతో చెరువులు, కుంటలను నింపుకోవచ్చని ఆమె చెప్పారు. పోచం పాడు సభకు రైతులు, ప్రజలు తండోపతండాలుగా తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు.

రైతు రుణవిమోచన కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి : ఇంద్రసేనా రెడ్డి



హైదరాబాద్, మేజర్‌నూన్యస్: ప్రతిపక్షాలు రాజకీయం కోసం కేసులు వేసి అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకుంటున్నాయని, దీనిపై కోర్టులూ ఆలోచించాలని బెదిరింపు ధోరణితో చెప్పిన సీఎం కేసీఆర్ కోర్టుకు ఇచ్చిన హామీ మేరకు రైతు రుణవిమోచన కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని బీజేపీ జాతీయ నేత ఎన్.ఇంద్రసేనారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రతిపక్షాలను మాట్లాడనీయకుండా చేస్తూ వారిని సస్పెండ్ చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం చట్టాలను సక్రమంగా అమలు చేయకపోవడంతోనే పార్టీలు కోర్టులను ఆశ్రయించాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఆత్మహత్యల సంఖ్య పెరిగిందన్నారు. ఇప్పటి వరకు రైతు రుణవిమోచన కమిషన్‌ను ఏర్పాటు చేయకపోవడంతో బీజేపీ రాష్ట్ర శాఖ తరపున తనే పిటిషన్ వేశానని ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. కమిషన్‌కు ఇంతవరకు నియమ నిబంధనలు రూపొందించలేదని, సభ్యులను నియమించలేదని ఆయన విమర్శించారు. కమిషన్ ఏర్పాటు చేస్తే రైతులు తమ బాధలు చెప్పుకోవడానికి అవకాశం ఉంటుందని, కోర్టులను, శాసన సభ్యులను బెదిరించే ధోరణి ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తే ముఖ్యమంత్రికైనా హై కోర్టు మొట్టికాయలు వేస్తుందని ఇంద్రసేనా రెడ్డి తెలిపారు.

హవ్వా ... నెహ్రూను విస్మరించడమా?



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఆర్ఎస్ఎస్ వారసులు క్విట్ ఇండియా ఉద్యమం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని టీపీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. క్విట్ ఇండియా ఉద్యమం గురించి మాట్లాడేటప్పుడు భారత తొలి ప్రధాని నెహ్రూను విస్మరించడం ఏమిటని ఆయన ప్రశ్నిం చారు. బుధవారం ఆయన గాంధీ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ దేశంలో భయానక వాతావరణం నడుస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ పాలనలో దేశవ్యాప్తంగా దళితులు, మైనారిటీలపై దాడులు పెరిగాయన్నారు. మానవ హక్కుల్ని యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అందరికి అండగా , మద్దతుగా ఉంటుందన్నారు. నూతనంగా ఆవిర్భావించిన తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా మానవ హక్కులు కాలరాస్తున్నారన్న ఉత్తమ్, బాధితులకు కాంగ్రెస్‌పార్టీ దన్నుగా ఉంటుందని చెప్పారు.. క్విట్ ఇండియా ఉద్యమం 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గాంధీభవనలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎగురవేశారు. గుజరాత్ నుంచి రాజ్యసభకు అహ్మద్ పటేల్ విజయం సాధించినందుకు గాంధీభవన్‌లో సంబరాలు చేసుకున్నారు.

కృష్ణాజలాల విడుదలకు కర్ణాటక ఓకే

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తాగు నీటి అవసరాల కోసం కృష్ణా జలాలను విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం రాసిన లేఖకు కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. హైదరాబాద్ జంట నగరాల ప్రజలు, నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాల ప్రజల కోసం నీటిని విడుదల చేయాలని కర్ణాటక భారీనీటిపారుదలశాఖ మంత్రి పాటిల్ కు, తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు మంగళవారం లేఖ రాసిన విషయం తెలిసిందే. కర్ణాటక ప్రభుత్వాన్ని మొత్తం 15 టీఎంసీల నీటిని విడుదల చేయాలని మంత్రి హరీష్ రాసిన లేఖను చీఫ్ ఇంజినీర్ ఎస్. సునీల్, కర్నాటక రాష్ట్ర మంత్రి పాటిల్ ను కలిసి అందజేశారు. కృష్ణా భాగ్యజలం లిమిటెడ్ ఎండీని కలవమని మంత్రి పాటిల్, సునీల్ కు సూచించారు. నీటి విడుదలపై పాటిల్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే నీటి విడుదలకు అవకాశాలున్నాయని సునీల్ తెలిపారు.

కనకదుర్గమ్మ సేవలో గవర్నర్



విజయవాడ, సూర్య బ్యూరో : తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్ బుధవారం ఉదయం బెజవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చిన ఆయన ఉదయం ఇంద్రకీలాద్రిపైకి చేరుకున్నారు. దుర్గగుడి అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం అనంతరం అర్చకులు గవర్నర్‌కు ఆశీర్వచనాలు, దుర్గగుడి ఈవో సూర్యకుమారి తీర్థప్రసాదాలు అందించారు.

రెడ్డి హాస్టల్‌కు పదెకరాలభూమి కేటాయింపు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రాజాబహద్దూర్ వెంకట్‌రాంరెడ్డి ఎడ్యూకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న రెడ్డి హాస్టల్, పాఠశాల,వృద్ధాశ్రమం కోసం పదెకరాల భూమిని ప్రభుత్వం కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సొసైటీ సభ్యుడు ఇంద్రసేనారెడ్డి ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. సంబంధితజీవో కాపిని హోంమంత్రి సొసైటీ నిర్వాహకుడు డా.ఏ.రఘుపతి, మాజీ ఎమ్మెల్సీ ఎస్.ఇంద్రసేనారెడ్డిలకు బుధవారంనాడు అందజేశారు. రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ మండల పరిధిలోని బుద్వేల్ గ్రామ సమీపంలో పదెకరాల భూమిని సొసైటీ పేరున కేటాయించారు. త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

రూ.1665 కోట్ల నిధులతో
మూసీ నది సుందరీకరణ

మంత్రి కెటి రామారావు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: మూసీ నది సుందరీకరణ, అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిలు రూపొందిస్తున్నదని మున్సిపల్‌శాఖ మంత్రి కెటి రామారావు తెలిపారు. ఇందుకోసం రూ.1665 కోట్ల నిధులతో వివిధ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈమేరకు బుధవారంనాడు మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, మూసీ డెవలప్ మెంట్ కార్పోరేషన్ అధికారులతో సచివాయలంలోని తన చాంబర్ లో మంత్రి సమావేశమయ్యారు. మెత్తం ఈ రూ.1665 కోట్ల నిధులతో రెండు ప్యాకేజీల్లో పనులు చేపడతామన్నారు. ఇందులో రూ.956 కోట్లతో తొలి ప్యాకేజీ, రూ. 709 కోట్లతో రెండవ ప్యాకేజీలో పనులు జరుగుతాయన్నారు. రూ.500 కోట్లను బడ్జెట్ నుంచి, మిగిలిన నిధులను బ్యాంకులు, ఇతర అర్థిక సంస్థల నుంచి సేకరిస్తామన్నారు. ఈ నిధులకు ప్రభుత్వం పరిపాలన పరమైన అనుమతులను ఇచ్చినట్లు అధికారులు మంత్రికి తెలిపారు. ఈమేరకు ప్రభుత్వం ఒక జీవోను విడుదల చేసిందన్నారు. మూసి సుందరీరణ పనుల ప్రణాళికల రూపొందించేందుకు అధికారులు ఇప్పటికే గుజరాత్లో పర్యటించారన్నారు. అక్కడి సబర్మతి రివర్ ఫ్రంట్ ద్వారా సబర్మతి నదిని అభివృద్ధి చేసిన తీరులోనే మూసి అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈమేరకు అవసరం అయిన పనులు, నిర్మాణాల తాలుకు ప్రణాళికలను అధికారులు తయారు చేస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం నుంచి నిధులకు అనుమతులు వచ్చినందున పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను అదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వాహన రిజిస్ట్రేషన్‌లో ఆధార్ తప్పనిసరి

- ఈ చాలాన్ తరహాలో రవాణా శాఖ వెబ్‌లో వాహన విక్రయ సమాచారం
- ఫైనాన్షియర్ల ఆగడాల నుంచి ఆటోవాలాలకు రక్షణ
- సమీక్ష సమావేశంలో రవాణా శాఖ మంత్రి మహేందర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వాహన రిజిస్ట్రేషన్, బదిలీల్లో ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేయాలని రవాణాశాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో రవాణా, పోలీసు శాఖల అధికారులతో ఆయన వాహన యాజమాన్య హక్కుల బదిలీలో ఉన్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఉన్న సుమారు 95లక్షల వాహనాలలో పెద్ద మొత్తంలో 2వసారి, 3వసారి అమ్మకాలు జరుగుతున్నా..వాహన బదిలీలో కొనుగోలు దారు సహకరించకపోవడంతో ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు. వాహన కొనుగోలుదారు తన పేరుమీదకు బదలీ చేయకుంటే ప్రమాద సమయంలో బీమా వర్తించదని, ప్రమాద కారకులు ఒకరైతే, జరిమానా బాధ్యులు మరొకరవుతారని తెలిపారు. అలాగే ఆటోలు, లారీలు తదితర ఫైనాన్స్ ఇస్తున్న వారు దమన నీతికి పాల్పడి వాహనాలను లాక్కొని ఇతరులకు ఇస్తున్నా.. అధికారికంగా బదిలీ చేయడం లేదని మండిపడ్డారు. ఇటీవలి రోడ్డు భద్రత నిబంధనలు అతిక్రమించే వారికి వేసే పాయింట్‌లలోనూ ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు. ఇలాంటి ఇబ్బందులు రాకుండా చట్టాలలో మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా వాహనాల కొనుగోలు, అమ్మకాలు, రిజిస్ట్రేషన్, బదిలీల అంశాలలో ఆధార్ ఆధారంగా నమోదు తప్పనిసరిగా చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే ప్రత్యేక శిబిరాలతో కొనుగోలుదారు, అమ్మకందారులకు అవగాహన కల్పించాలని సూచించారు. అమ్మకందారు అమ్మిన వాహనాల బదిలీ కాకుంటే బీమా ఇబ్బందులు, రిజిస్ట్రేషన్, బదిలీ, జరిమానాలు పెరుగుతాయని ప్రజలకు వివరించాలని చెప్పారు. హైదరాబాద్‌లో ప్రమాదాలు 33శాతం తగ్గాయని, 73శాతం మరణాలు తక్కువగా నమోదు అయ్యాయని తెలిపారు. ప్రమాద రహిత తెలంగాణ కోసం అవగాహన కల్పిస్తూనే చట్టాలు, నిబంధనలు కఠినంగా అమలు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సీపీ మహేందర్ రెడ్డి, సునీల్ శర్మ, రంగనాథ్, రవిందర్, అశోక్, పాండురంగ నాయక్, ప్రవీణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కూలీ పేరితో కోట్లు వసూలు

- మంత్రులపై చర్యలు తీసుకోవాలి
- గులాబీ కూలీ కాదు బహిరంగంగా అవినీతి
- గులాబీ కూలీ చట్టవిరుద్ధమైన అవినీతి
- కేంద్ర హోంశాఖ, ఎలక్షన్ కమీషన్, సిబిఐ, ఎసిబి లకు రేవంత్ ఫిర్యాదు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: గులాబీ కూలీ పేరితో టీఆర్ ఎస్ ప్రభుత్వానికి చెందిన మంత్రులు చట్టవిరుద్ధంగా, బహిరంగంగా అవినీతికి పాల్పడి కోట్ల రూపాయలు వసూలు చేశారని, చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకొని ఎన్నికలలో పోటీ చేయడానికి అనర్హులుగా ప్రకటించాలని టీడీపీ కార్యనిర్వహక అధ్యక్షుడు, టిడిఎల్పీ నేత అనుముల రేవంత్ రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి, కేంద్ర హోంశాఖ, సిబిఐ, రాష్ట ఎసిబికి ఫిర్యాదు చేశారు. గులాబీ కూలీ పేరిట జరిగిన బహిరంగ వసూళ్లకు సంబంధించి పత్రికల్లో వచ్చిన వార్తా కటింగ్స్‌ను ఈ ఫిర్యాదుతో జతచేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 27 న వరంగల్ జిల్లా కేంద్రంలో టీఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ సభ పేరితో నిర్వహించిన సభకు పార్టీకి చెందిన మంత్రులు, శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు గులాబీ కూలీ పేరిట శ్రమదానం చేసి నిధులను సమీకరిస్తారని ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రకటించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 15 వ తేది నుంచి గులాభీ పార్టీ నేతలు శ్రమదానం పేరిట నిధులను వసూలు చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగానే రాష్ట్రమంతలు అందరూ వివిధ ప్రాంతాలలో శ్రమదానం పేరిట ఒక్కో చోట లక్షల రూపాయల చొప్పున కోట్లాది రూపాయలను వరంగల్ సభకోసం కూడగట్టారు. అయితే గులాభీ కూలీ పేరిట జరిగిన కార్యక్రమంలో మంత్రులు తమ శాఖల పరిధిలోని సంస్థలలో కొన్ని నిమిషాలపాటు సేవ చేసినట్లు నటించి ఆయా సంస్థల నుంచి లక్షల రూపాయలు బహిరంగంగా వసూలు చేశారని వాస్తవానికి ఇది అవినీతి తప్ప శ్రమదానం చేయడం కాదని రేవంత్ రెడ్డి తన ఫిర్యాదులో స్పష్టం చేశారు. రాష్ట్ర వైద్యా ఆరోగ్యశాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డి హైదరాబాద్ నగరంలోని ఒక ప్రవేటు ఆసుపత్రిలో డాక్టర్ గా కొన్ని నిముషాలపాటు వైద్య సేవలు అందించినందుకు రూ. 5 లక్షలు తన కూలీగా తీసుకున్నారని చెప్పారు. అలాగే పౌర సరఫరాలశాఖ మంత్రి ఈటెల రాజేందర్ తన శాఖ పరిధిలోకి వచ్చే రైస్ మిల్లులలో కూలీ చెసినట్లుగా నటించి లక్షలు వసూలు చేశారని ఆయన తెలిపారు. వ్యవసాయమంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ యార్డులలో కూలీ పేరుతో లక్షలు వసూలు చేస్తే రాష్ట్ర విద్యాశాఖమంత్రి కడియం శ్రీహరి వరంగల్ నగరంలోని ప్రవేటు విద్యాసంస్థలలో ఒక గంట పాఠం చెప్పినందుకు లక్షలు కూలీగా తీసుకున్నారని వివరించారు. ప్రైవేటు ఆసుపత్రులను నియంత్రించాల్సిన వైద్యశాఖమంత్రి ప్రైవేటు ఆసుపత్రులలో కొన్ని నిమిషాలు పనిచేసినట్లు నటించి లక్షలు వసూలు చేయడం, అలాగే విద్యాశాఖ మంత్రి ప్రవేటు విద్యాసంస్థలలోను, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖమంత్రులు తాము నియంత్రించాల్సిన రైస్ మిల్లర్ల నుంచి కూలీ పేరిట లక్షల రూపాయలు వసూలు చేయడం అవినీతికాక మరేమిటని రేవంత్ నిలదీశారు. ఐటి మంత్రి కేటిఆర్ ఒక హోటల్ లో జ్యూస్ తయారుచేసే కార్మికుడిగా పనిచేసి వారి నుంచి రూ. 7.5 లక్షలు కూలీగా తీసుకుంటే, మార్కెటింగ్ శాఖమంత్రి హరీష్ రావు టీ లు, కూరగాయలు కొద్దిసేపు అమ్మినందుకు రూ. 8 లక్షలు కూలీగా రాబట్టుకున్నారని చెప్పారు. గృహనిర్మాణ శాఖమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తన నియోజకవర్గం పరిధిలోని ఆసుపత్రి, కిరాణ దుకాణంలలో పనిచేయడం ద్వారా, కొద్దిసేపు పువ్వులు అమ్మడం ద్వారా రూ. 6.11 లక్షలు వసూలు చేశారని తెలిపారు. అలాగే చేపల విక్రయం, టీ కాఫీల అమ్మకాల ద్వారా కూడ లక్షలాధి రూపాయలు వసూలు చేసుకోవచ్చునన్న వినూత్నమైన ఆలోచన కేవలం టీఆర్ ఎస్ మంత్రులకే వచ్చిందని ఆయన ఎద్దేవా చేశారు. పశు సంవర్ధక మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ బోయినపల్లి మార్కెట్ లో క్యారీబ్యాగ్ లు విక్రయించడం ద్వారా రూ. లక్ష సంపాదిస్తే, ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావు బౌద్ధనగర్ లో చేపల అమ్మకం ద్వారా 5 లక్షల కూలీ సంపాదించినట్లు చెప్పుకున్నారని వెల్లడించారు. మొత్తం మీద రాష్ట్ర మంత్రుల వసూళ్ల కార్యక్రమంలో ఎక్సైజ్ మంత్రి పద్మారావు రూ. 16.5 లక్షలు కూలీగా సంపాదించి మొదటి స్థానాన్ని సంపాదిస్తే తలసాని శ్రీనివాస్ యాదవ్ రూ. 15 లక్షల కూలీ సంపాదనతో రెండవ స్థానంలో నిలిచారని రేవంత్ వివరించారు. మంత్రి హరీష్ రావు ఒక ప్రవేటు ఆసుపత్రిలో చెత్త ఉడ్చుడం ద్వార బంగారు షాపులో సెల్స్ బాయ్ గా కొద్దిసేపు పనిచేసి రూ. 5 లక్షలు కూలీ వచ్చినట్లు ప్రకటించుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగానే గులాబీ కూలీకి సంబందించిన వివిధ పత్రికలలోని వార్తల క్లిప్పింగ్ లతోపాటు టీ న్యూస్ లో ప్రసారం చేసిన గులాబీ కూలీ వసూళ్లకు సంబందించిన వీడియో పుటేజులను, మంత్రులు కూలీల రూపంలో వసూలు చేసిన మొత్తాల వివరాలు కూడ రేవంత్ తన ఫిర్యాదుతోపాటు సమర్పించారు. కేంద్ర హోం మంత్రి రాజ్ నాథ్ సింగ్, కేంద్ర ఎన్నికల సంఘం ఉన్నతాధికారులు, సిబిఐ అధికారులకు స్వయంగా ఫిర్యాదులను సమర్పించి వచ్చిన రేవంత్ రాష్ట్ర అవినీతి నిరోధకశాఖ అధికారులకు ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వార ఫిర్యాదులను పంపారు.

సమగ్ర గిరిజనాభివృద్ధికి కృషి చేస్తా: మోహన్ గాంధీ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో గిరిజన సమగ్ర సంక్షేమానికి కృషి చేస్తామని తెలంగాణ గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ మోహన్ గాంధీ నాయక్ అన్నారు. బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని గిరిజన సంక్షేమ శాఖ నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయడంలో భాగంగా రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న గిరిజన తండాలు, గూడేలు, పేటలలో పర్యటించడం జరిగిందన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.



నంద్యాలలో జగన్ రోడ్‌షో షురూ

- రైతునగరం, కానాలలో వైసీపీ అధినేత పర్యటన
- పార్టీ నేతలు కద్దలిరాగా జనం వద్దకు జగన్

నంద్యాల, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నంద్యాల ఉప ఎన్నిక ప్రచారానికి శ్రీకారం చుట్టారు. బుధవారం ఆయన నంద్యాల మండలం రైతునగర్‌లో రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఆయన కానాలలోనూ రోడ్‌షో నిర్వహించారు. అక్కడ నుంచి ఆయన గోస్పాడు మండలం ఎం.చింతకుంట్లలో జరిగిన రోడ్‌షోలో పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ “మీ అందరి దీవెనలు, ఆశీస్సులు వైసీపీకి ఉండాలి. పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డికి మద్దతు తెలపాలి. ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్నది నంద్యాల ఉప ఎన్నిక. నంద్యాల ఉప ఎన్నిక జరగకపోయి ఉంటే మంత్రులు నంద్యాలలో తిష్ట వేసేవారా, చంద్రబాబు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. రుణమాఫీ, డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామన్నారు. జాబు రావాలంటే బాబు రావాలన్నారు. అబద్దాలతో చంద్రబాబు అందరినీ మోసం చేశారు. చంద్రబాబులా మోసం చేయడం నాకు చేతకాదు. ఆయనలా నాకు అబద్ధాలు చెప్పడం రాదు. చంద్రబాబులా అబద్ధాలు చెప్పి ఉంటే ఆ స్థానంలో నేనే ఉండేవాడిని. ప్రతి పార్లమెంట్‌ను ఒక జిల్లా చేస్తూ 25 జిల్లాలు చేయబోతున్నాం. నంద్యాలను మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతాం. ఇచ్చిన హామీని తప్పకుండా అమలు చేస్తాం. ఏడాదిన్నరలో కురుక్షేత్ర యుద్ధం రాబోతుంది. నంద్యాల ఉప ఎన్నికలో వేసే ఓటు ఆ మహా సంగ్రామానికి నాంది పలకాలి. అందరికి ఉపయోగపడేలా నవరత్నాలను మనం ప్రకటించుకున్నాం. నవరత్నాలను ప్రతి ఇంటికి చేరాలి. కేసీ కెనాల్‌లో నీరు లేక సతమతమవుతున్నారు. చంద్రబాబుకు చూపించి అడగండి. ఆయన నోట్లో నుంచి ఒక్క నిజం కూడా రాదు. చంద్రబాబుకు ఒక ముని శాపం ఉంది. నిజం చెబితే ఆయన తల వెయ్యి ముక్కలవుతుందట. నంద్యాలలో ధర్మానికి ఓటు వేస్తారనే సంకేతం అందరికీ వెళ్లాలి” అని కోరారు. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డికి ఓటు వేయాలంటూ ఆయన పిలుపునిచ్చారు.

పాత ఓటు బ్యాంకుపై హస్తం నజర్

- మారుతున్న రాజకీయ సమీకరణలతో ఏపీ కాంగ్రెస్ కొత్త వ్యూహం...?
- మైనారిటీ, ముస్లిం ఓట్లపై హస్తం కన్ను
- గత ఎన్నికల్లో వైసీపీకి ఈ వర్గాలు ఏకపక్షంగా ఓటేశాయన్న భావన
- బీజేపీ పంచన వైసీపీ చేరితే ఆ వర్గాల ఓట్లు చేజారినట్లే ?
- ఒకప్పుడు తమ ఓటు బ్యాంకుగా ఉన్న క్రైస్తవ, ముస్లిం ఓట్లపై కాంగ్రెస్ దృష్టి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణలతో తిరిగి పుంజుకొనేందుకు ఏపీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సమాలోచనలు చేస్తోంది. బీజేపీతో వచ్చే ఎన్నికల్లో వైసీపీ జతకట్టే అవకాశముందన్న ఊహాగానాలు రెక్కెత్తడంతో ఏపీ కాంగ్రెస్‌లో కొత్త ఆశలు పుట్టుకొస్తున్నాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పుట్టుకతోనే కాంగ్రెస్ పార్టీ ఓట్లను చీల్చుతూ పుట్టుకొచ్చింది. కాంగ్రెస్‌కు బలమైన ఓటు బ్యాంకుగా ఉన్న మైనార్టీ వర్గాలు, ముస్లింల ఓట్లు సైతం తన ఖాతాలో వేసుకోవడంలో వైసీపీ సఫలీకృతమైంది. అయితే ప్రస్తుతం నడుస్తున్న చర్చ ప్రకారం బీజేపీతో వైసీపీ జతకడితే మాత్రం క్రైస్తవ, ముస్లిం వర్గాలు జగన్ పార్టీకి దూరమయ్యే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే బీజేపీతో జత కట్టిన టీడీపీని ఇప్పటికిప్పుడు ఈ వర్గాలు నమ్మే పరిస్థితిలో లేవని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ తరుణంలో మైనార్టీ, ముస్లిం వర్గాలకు ఇతర వెనకబడిన వర్గాలకు ఏకైక ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీయే అవుతుందని ఆ పార్టీకి చెందిన ఏపీ నేతలు పేర్కొంటున్నారు. బీజేపీకి వైసీపీ దగ్గరవ్వడం ఆ పార్టీకి ఎంత మేలు చేస్తుందే తమకు తెలీదు గానీ దాని ద్వారా తమ నుంచి చేజారిన ఓట్లు బ్యాంకు తమకు తిరిగి వస్తుందని ఏపీ కాంగ్రెస్ ముఖ్యనేత ఒకరు పేర్కొంటున్నారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా బీజేపీ పుంజుకొన్న నేపథ్యంలో దానికి ఏకైక ప్రత్యామ్నాయం తమ పార్టీయేనని కూడా ఆ కాంగ్రెస్ నేత చెబుతున్నారు.

ఉందిలే మంచి కాలం ముందు ముందున...?

రాజకీయాలలో ఏ అంశం ఎవరికి కలిసొస్తుందో చెప్పలేమన్న వాస్తవం మరోసారి కాంగ్రెస్ పార్టీ విషయంలో స్పష్టమవుతుందా అంటే అవుననే అంటున్నారు హస్తం నేతలు. రాష్ట్రవిభజన నిర్ణయంతో 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏపీలో అడ్రస్‌లేకుండా పోయింది. నాటి నుంచి నేటి వరకు ఆ పార్టీ నాయకత్వం ఏపీలో పూర్వ వైభవం కోసం ఎదురుచూస్తున్నా ఆ ఆశలు నెరవేర్చే పరిస్థితులు ఇంతవరకు ఉత్పన్నంకాలేదన్న నిరాశ కాంగ్రెస్ నేతల్లో ఉండేది. కానీ జగన్ ఢిల్లీ పర్యటన మాత్రం ఏపీ కాంగ్రెస్ పార్టీ నేతల్లో కొంత ఉత్సాహం నింపింది. జగన్ ఢిల్లీ పర్యటనతో బీజేపీతో వైసీపీ పొత్తు కట్టే అవకాశాలున్నాయని అన్ని మీడియాల్లో ప్రత్యేక కథనాలు వచ్చాయి. ఆ దిశగా సంకేతాలిస్తూ జగన్ సైతం వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై టీడీపీ నేతలు కొందరు రాజకీయ విమర్శలు చేసినా ఏపీ కాంగ్రెస్ నేతలు మాత్రం కొత్త సమాలోచనలు చేపట్టారు. గత సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి మెజార్టీ సీట్లు రాయలసీమలోని నాలుగు జిల్లాలతోపాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాలు గుంటూరులో కాస్త చెప్పుకోదగ్గ సీట్లు వచ్చాయి. ఇక్కడున్న ముస్లిం మైనార్టీలు, క్రైస్తవులు నాడు వైసీపీకి ఏకపక్షంగా ఓట్లు వేశారు. ముస్లింలకు నాలుగుశాతం రిజర్వేషన్లు వై.ఎస్. కల్పించారు అన్న సానుభూతి నాడు వైసీపీకి ముస్లిం ఓట్లు అండగా నిలిచాయి. కానీ మారుతున్న రాజకీయ సమీకరణల నేపథ్యంలో జగన్ బీజేపీకి జైకొట్టే దిశగా పూర్తి సంకేతాలిచ్చారు. దీంతో వైసీపీకి ముస్లిం మైనార్టీలు, క్రైస్తవ ఓటర్లు దూరమయ్యే అవకాశాలున్నాయని ఆ పార్టీకి చెందిన వర్గాలే పేర్కొంటున్నాయి. ఏపీలో ముస్లిం జనాభా ఏడు శాతంగా ఉంది. అందులోనూ ఈ ముస్లింలు మెజార్టీగా రాయలసీమలోని నాలుగుజిల్లాలతోపాటు నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాలలో అధికంగా ఉన్నారు. రాష్ట్రంలోని ముస్లిం, క్రైస్తవ జనాభా మొత్తంగా ఏకపక్షంగా వైసీపీకి నాడు ఓట్లు వేశారన్నది రాజకీయ వర్గాలు వాదన. ప్రస్తుతం బీజేపీకి వైసీపీ దగ్గరైతే ఆ ఓటు బ్యాంకు ఆ పార్టీకి దూరమయ్యే అవకాశాలున్నాయి. ఒకప్పుడు తమ ఓటు బ్యాంకుగా ఉన్న ఈ ఓటు బ్యాంకును తిరిగి తన ఖాతాలో వేసుకోవాలని ఏపీ కాంగ్రెస్ సమాలోచనలు చేస్తోంది. ఈ ఓటర్లు టీడీపీని ఇప్పుడిప్పుడే నమ్మే అవకాశాలు లేవు. టీడీపీ సైతం ఇప్పటికీ బీజేపీతో కలసి ఉండటం, గతంలోనూ కమలంతో కలసి పయనం చేయడం నేపథ్యంలో ముస్లిం మైనార్టీలు, క్రైస్తవులు తిరిగి తమ వైపు తిప్పుకోవాలని ఏపీ కాంగ్రెస్ భావిస్తోంది. జాతీయ స్థాయిలో బీజేపీకి ఏకైక ప్రత్యామ్నాం కాంగ్రెస్ పార్టీయేనని హస్తం నేతల వాదన. ఈ తరుణంలో దేశంలోని ముస్లిం, క్రైస్తవ జనాభా కాంగ్రెస్ పార్టీ పక్షాన చేరుతారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఏపీలో సైతం ఈ వర్గాలకు అండగా ఉంటామన్న భరోసా తమవైపు నుంచి కల్పిస్తే మాత్రం తమకు తిరిగి ఏపీలో పూర్వ వైభవం వస్తుందని ఏపీ కాంగ్రెస్ నేతలు ధీమాను వ్యక్తంచేస్తున్నారు.

వృత్తి నేపథ్యంగా వచ్చిన కథలను సంకలనం చేయడం అభినందనీయం : కేటీఆర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః చేనేత వృత్తి నేపథ్యంగా వచ్చిన తెలుగు కథలని సంకలనం చేయడం అభినందనీయమని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. చేనేత బతుకుల నేపథ్యంగా 1924 నుంచి 2016 వరకు వచ్చిన కథల్లోంచి ఎంపిక చేసిన 58 కథలతో (568 పేజీలు) సంగిశెట్టి శ్రీనివాస్, డా మేడికుర్తి ఓబులేసు, వెల్దండి శ్రీధర్ ల సంయుక్త సంపాదకత్వంలో వచ్చిన పడుగు పేకలు (చేనేత కథలు) కథా సంకలనాన్ని మంత్రి కేటీఆర్ తన కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేనేత వృత్తి నేపథ్యంగా వచ్చిన తెలుగు కథలని ఇలా సంకలనం చేయటం అభినందనీయమని, నేత వృత్తి బ్రతుకుల నేపథ్యం తెలుసుకునేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని సంపాదకులు అభినందనీయులని అన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పుస్తక సంపాదకుల్లో ఒకరైన సంగిశెట్టి శ్రీనివాస్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు డా కె.వి. రమణాచారి, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేఖాధికారి దేశపతి శ్రీనివాస్, హైదరాబాద్ నగర మేయర్ బొంతు రామ్మోహన్. మునుగోడు ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా తెలుగు సంపాదకులు డా పత్తిపాక మోహన్, కేంద్ర సెన్సార్ బోర్డ్ సభ్యులు వారాల ఆనంద్, శాఖా మంత్రి కార్యాలయ ప్రత్యేకాధికారి కొణతం దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ శక్తిగా ఎదగాలి : శరద్ యాదవ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో బీసీలు రాజకీయ శక్తిగా ఎదగాలని, అందుకోసం ప్రత్యేక రాజకీయ పార్టీని ఏర్పాటు చేసే దిశగా ముందుకు సాగాలని జనతాదళ్ జాతీయ అధ్యక్షుడు శరద్‌యాదవ్ అన్నారు. బుధవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు బీసీ నేతలు గుజ్జ కృష్ణ, శంకర్‌రావు, సత్యనారాయణ, గొరిగె మల్లేష్ యాదవ్, నీల వెంకటేశ్, భిక్షపతి, అభిలాష్ యాదవ్, గుజ్జ రమేశ్ తదితరులు శరద్‌యాదవ్‌ను కలిశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని శరద్‌యాదవ్‌కు సూచించారు. చట్ట సభలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు పెట్టాలని కోరుతూ ఆయనతో చర్చలు జరిపారు. తెలుగు రాష్ట్రాలలో బీసీల చైతన్యం భాగుందని, దీనిని రాజకీయ శక్తిగా మార్చాలని శరద్‌యాదవ్ సూచించారు. బీసీలలో కృష్ణయ్యకు మంచి చరిష్మాయుందని, ఆధరణ ఉందని, దీనిని రాజకీయ శక్తిగా మార్చకపోతే చరిత్ర క్షమించదని కృష్ణయ్యనుద్దేశించి అన్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో జరిగిన సామాజిక సమీకరణలు తెలంగాణ-ఆంధ్రప్రదేశ్‌లో జరుగాలని శరద్‌యాదవ్ అన్నారు. బీసీలు రాజకీయ శక్తిగా ఎదకపోతే రాజకీయ పార్టీలు గుర్తించవని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు సంఘాలకు భయపడవని, ఓట్లకు మాత్రమే భయపడతాయని ఆయన తెలిపారు.

పర్యాటకం పరుగులు

- అమరావతిలో ఆహ్లాద సంగమం
- పర్యాటకంగా అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు
- లగ్జరీ బోటింగ్, ఆక్వేరియాల ఏర్పాటు
- నదిలో బైక్ రైడింగ్ చేసే అవకాశం
- భారీ సీటింగ్‌తో భారీ కన్వెన్షన్ సెంటర్, మల్టీప్లెక్స్, దుకాణాలు
- వెంకటపాలెం వద్ద 42 ఎకరాల్లో, రూ.1220 కోట్లతో నిర్మాణం
- స్మార్ట్, కాలుష్యరహితంగా నిర్మాణానికి ఏపీ సీఆర్‌డిఏ చర్యలు



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆధ్యాత్మికంగా పేరుగాంచిన పవిత్ర సంగమం ఆహ్లాదానికి వేదిక కానుంది. చలన చిత్రాల్లో చూసి ఆనందించే ఆహ్లాదమైన వాతావరణం పర్యాటకుల చెంతకు చేరనుంది. నది మధ్యలోనే ఉండి నీటిపై తేలియాడుతూ కలిగే అనుభూతులు త్వరలో రాజధాని ప్రాంత ప్రజల సొంతం కానున్నాయి. లగ్జరీ బోటింగ్, బైక్ రైడింగ్, కియాస్క్ బోట్స్, బంపర్ బోట్స్, ఫ్లోటింగ్ రెస్టారెంట్లు, క్యాండిల్ డిన్నర్, ఆక్వేరియం, తదితరాలు సందర్శకులను ఆకర్షించనున్నాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఓ ప్రైవేటు సంస్థ ఇక్కడ ఆయా ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే సామగ్రి, పరికరాలు, బోట్లు తదితరాలు సంగమం వద్దకు చేర్చారు. త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గోదావరి, కృష్ణమ్మ కలిసే సంగమ ప్రాంతానికి రాష్ట్ర వ్యాప్త గుర్తింపు ఉంది. ఇక్కడే కృష్ణమ్మకు హారతి కూడా ఇస్తున్నారు. ఆ కార్యక్రమం తిలకించడంతో పాటు నదీ తీరాన చల్లని గాలుల మధ్య ఆహ్లాదంగా గడిపేం దుకు ఇప్పటివరకు సందర్శకులు వచ్చేవారు. ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న బోటింగ్ అదనపు ఆకర్షణగా మారుతుంది. రాత్రి సమయంలో నది మధ్యలో విద్యుత్తు దీపాలతో కూడిన బోటింగ్ కనుల విందు చేయనుంది. భవానీ ఐలాం డ్ అభివృద్ధి కార్పొరేషన్‌తో బోటింగ్ నిర్వహణ సంస్థ ఒప్పందం కుదుర్చుకుని తగిన ఏర్పాట్లు చేస్తోంది. విలాసవంతమైన నదీ విహారానికి కావాల్సిన ఏర్పాట్లను నిర్వాహకులు చేస్తారు. లగ్జరీ బోటింగ్ పేరుతో అందించనున్నారు. ఆకట్టుకునే వాతావరణంతో బోట్‌లో అన్ని ఏర్పాట్లు చేస్తారు. నదీపై నుంచి వచ్చే శీతల గాలులు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి. నిర్దేశిత రుసుము చెల్లిం చి ఉదయం నుంచి సాయంత్రం వరకు కుటుంబ సభ్యులు నదీ విహారం చేయ పచ్చు. నిర్వాహకులు బోటింగ్ చేసేవారికి రుచికరమైన ఆహార పదార్థాలను అందిస్తారు. అలాగే సముద్రంలో కనిపించే అందమైన జల చరాలను చూసి ఆనందించేందుకు ఆక్వేరియం కూడా ఏర్పాటు చేస్తున్నారు. ప్రసుత్తం వివాహాల సీజన్ ప్రారంభం కావడంతో నూతన వధూవరులు, బంధువులు సరదాగా విందు చేయడానికి అనువుగా క్యాండిల్ డిన్నర్స్ చేసుకోడానికి ఏర్పాట్లు చేస్తు న్నారు. ఉదయం నుంచి తిరిగి మరుసటి రోజు ఉదయం వరకు నదీ విహార అనుభూతిని పొందవచ్చు. నదిలో బైక్ రైడింగ్ చేసే అవకాశం కల్పిస్తున్నారు. యువతను మరింత ఆకర్షించేందుకు కొన్ని రకాల బైక్‌లు ఇక్కడికి తీసుకువచ్చారు. ఇటువంటివి ఇప్పటికే పున్నమి, భవానీ ద్వీపంలో ఉన్నాయి. వాటిని ఇక్కడ కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నారు.

పార్టీల నిర్వహణకు వీలుగా

ముగ్గురు, నలుగురు వ్యక్తులు కలసి సమావేశం నిర్వహించుకోడానికి, పుట్టిన రోజు వేడుకలు చేసుకునేందుకు ఫంట్ ఏర్పాటు చేసి ఇవ్వనున్నారు. నది మధ్యలో కిట్టీ పార్టీల నిర్వహణకు అనువుగా వాటిని రూపొందిస్తున్నారు. నదీ తీరంలో ఏర్పాటయ్యే బోటింగ్‌కు వచ్చే సందర్శకులను ఆకర్షించడానికి అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా మొక్కలు నాటి సంరక్షించనున్నారు. గతంలో ఇక్కడ ఉన్న పార్క్ డిజైనింగ్‌లో గ్రీనరీని ఇప్పటికే మార్పు చేశారు.

ఎంతో మనసు దోచే మైస్

ఆర్థిక, సాంస్కృతిక, వాణిజ్యరంగాల త్రివేణిసంగమంగా రాజధానిని మార్చి, ప్రపంచంలోని అత్యుత్తమ నగరాల్లో దానిని ఒకటిగా తీర్చిదిద్దే లక్ష్యంతో అమరావతిలో ప్రతిపాదించిన మైస్ హబ్ పలు ప్రత్యేకతల సమాహారంగా రూపుదిద్దుకోనుంది. మరొక మాటలో చెప్పాలంటే దేశ, విదేశాలకు చెందిన వారిని సూదంటురాయిలా ఆకర్షించే ప్రముఖ సందర్శనీయస్థలంగా, నిరంతరం జీవచైతన్యంతో తొణికిసలాడే ప్రదేశంగా వెలుగొందనుంది. తద్వారా అటు అమరావతిని నిజమైన ప్రజా రాజధాని నగరంగా చేస్తూనే ఇటు దాని అభివృద్ధికి ఎంతో అవసరమైన ఆర్థిక కార్యకలాపాలు పెద్దఎత్తున సాగేందుకు తోడ్పడి, భారీ ఆదాయవనరుగా నిలవబోతోంది. న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన, గుజరాతలోని మహాత్మా మందిర్, హైదరాబాద్‌లోని హైటెక్స్ వంటి ఇలాంటి నిర్మాణాలు పెక్కింటిని పరిశీలించిన అనంతరం ఏపీసీఆర్డీయే అమరావతికి ఉన్న ప్రత్యేకతలను జతకలిపి, మన మైస్‌ను మరింత ఆకర్షణీయంగా మలిచేందుకు చర్యలు తీసుకుంటోంది. రాజధాని ప్రాంతంలోని వెంకటపాలెం వద్ద కృష్ణానది కరకట్టకు, సీడ్‌యాక్సెస్ రోడ్డుకు మధ్యన 42 ఎకరాల్లో ఈ మైస్ (మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్సెస్, ఎగ్జిబిషన్స అనే ఆంగ్లపదాల్లోని తొలి అక్షరాల కూడిక) ఏర్పాటు కానుంది. దీని నిర్మాణానికి రూ. 1220 కోట్లు అవసరమని ఏపీసీఆర్డీయే అంచనా వేసింది. 2 దశలుగా రూపొందనున్న మైస్‌లో ముందుగా ఫేజ్-1 (రూ. 535 కోట్లు), అది పూర్తయిన తర్వాత ఫేజ్-2 (రూ. 685 కోట్లు)కు సంబంధించిన పనులను పీపీపీ (పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్) విధానంలో చేపట్టనున్నారు. కొన్ని నెలల్లోనే ఫేజ్-1 పనులను ప్రారంభించాలనుకుంటున్న సీఆర్‌డిఏ ఈ రంగంలో అనుభవం, నైపుణ్యమున్న ప్రఖ్యాత సంస్థలను గుర్తించేందుకు ఇప్పటికే ఆర్.ఎఫ్.క్యు. (రిక్వెస్ట్ ఫర్ క్వాలిఫికేషన)లను కూడా ఆహ్వానించింది. డిజైన రూపకల్పన, నిధుల సమీకరణ, నిర్మాణం, నిర్వహణ, అనంతరం బదిలీ (డి.ఎఫ్.బి.ఒ.టి.) ప్రాతిపదికన ఆ రంగంలో పేరొందిన సంస్థలు లేదా కన్సార్షియానికి అప్పగించేందుకు ప్రి- క్వాలిఫికేషన్ బిడ్లను పిలిచింది.

ఐకానిక్ డిజైన్లు.. అన్నింటా స్మార్ట్

మైస్‌లో భాగంగా రూపొందబోయే కన్వెన్షన సెంటర్, ఎగ్జిబిషన హాల్ భవనాల డిజైన్లు అత్యంత ఆకర్షణీయంగా ఉండాలని సీఆర్డీయే భావిస్తోంది. పైగా ఈ ప్రాంగణం మొత్తాన్ని పూర్తిగా స్మార్ట్‌గా (పూర్తిగా వ్యర్థరహితం, స్మార్ట్ భవనాలు, విద్యుత్తుకాంతులు తదితర) రూపొందించడం ద్వారా దీనిని ప్రపంచంలోనే అతి మేలైన స్మార్ట్ ప్రదేశంగా తీర్చిదిద్దాలనుకుంటోంది. నో ట్రాఫిక్ జోనగా ఉండబోయే ఇందులో మోటారు వాహనాలను అనుమతించకుండా బ్యాటరీ కార్లను వినియోగిస్తారు. మెగా ఇంటర్నేషనల్ కన్వెన్షన సెంటర్ (ఎం.ఐ.సి.సి.), ఎగ్జిబిషన హాల్స్, భారీ సమావేశాలు, సమ్మేళనాలు, ఇతర కార్యక్రమాలను జరువుకునేందుకు వీలుగా ఇందులో 6,000 సీటింగ్ సామర్థ్యంతో ఒక ప్రధాన ప్లీనరీ కన్వెన్షన హాలును నిర్మిస్తారు. అవసరమైతే దీనిని చిన్న చిన్న హాళ్లుగా విడగొట్టుకునే వీలు కల్పిస్తారు. ఈ హాలును పక్కనే రాబోయే ఏసీ ఎగ్జిబిషన్ హాల్స్‌కు అనుసంధానించడం ద్వారా ఒకే చోట 10,000 మంది ఆసీనులయ్యేలా చూస్తారు. కళలు, వ్యాపారాలకు సంబంధించిన ప్రదర్శనలకు నెలవుగా ఉండే ఎగ్జిబిషన హాల్స్ (2) తొలిదశలో ఒక్కొక్కటి 4,500 చదరవు మీటర్లలో వస్తాయి. అవసరమైతే మరో 4,500 చ.మీ.ల చొప్పున వీటిని విస్తరించుకునే వీలుంటుంది. తాత్కాలిక, ఓపెన ఎయిర్ ఎగ్జిబిషన్లు నిర్వహించుకునేందుకు వీలుగా వీటికి చేరువలోనే అదనపు స్థలాలనూ కేటాయిస్తారు. అత్యాధునిక సౌకర్యాలతో మీటింగ్ హాల్స్ ఉంటాయి. కావాలనుకుంటే వాటిని విడగొట్టుకుని, చిన్నపాటి సమావేశగదులుగా మార్చుకునే వీలు కల్పిస్తారు. వీటికి అనుసంధానించి బిజినెస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తారు. సువిశాల వీఐపీ, వీవీఐపీ లాంజ్‌లను నిర్మిస్తారు. వీవీఐపీలకు ప్రత్యేక ప్రవేశమార్గాలను కల్పిస్తారు.

ఫ సుమారు 5,000 చ.అ.లలో భారీ ఫుడ్ కోర్టును ఏర్పాటు చేస్తారు.

5 లక్షల చదరపుటడుగుల్లో వినోదకేంద్రం

మనోల్లాసానికి ఉద్దేశించిన మల్టీ ఎంటర్‌టైనమెంట్ కాంప్లెక్స్‌ను 5 లక్షల చదరపుటడుగుల్లో నిర్మిస్తారు. ఇందులో మల్టీప్లెక్స్, వివిధ వాణిజ్య దుకాణాలు, ఫుడ్ కోర్టులు ఉంటాయి. అంటే ఇక్కడికి వచ్చిన వారు ఒకే ప్రాంగణంలో అటు వినోదాన్ని, ఇటు చవులూరించే పలు ప్రదేశాల ఆహారాన్ని పొందే వీలుంటుంది.

పర్యాటకాభివృద్ధికి నదీతీర ఆకర్షణలు

అమరావతికి అభిముఖంగా ఉన్న కృష్ణానదీ తీరాన్ని ప్రఖ్యాత రివర్‌ఫ్రంట్ టూరిస్ట్ స్పాట్‌గా అభివృద్ధి పరచడంలోనూ ఈ మైస్ కీలక పాత్ర పోషించనుంది. ఇందులో భాగంగా దీనిలో కళా, సాంస్కృతికరంగాలకు అద్దం పట్టే కల్చరల్ ఎరీనాను నిర్మించి, ఎక్కడెక్కడి కళాభిమానులనూ ఆకర్షిస్తారు. రేయింబవళ్లూ కళకళలాడే హై-స్ట్రీట్‌ను నదీవిహారానికి, సాహస జలక్రీడలకు అవకాశం కల్పించే జెట్టీని నిర్మిస్తారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి, అమరావతిలో కొన్ని రోజులు ఉండాలనుకునే సందర్శకుల కోసం స్టార్ హోటళ్లను నిర్మిస్తారు. 250 గదుల 5 స్టార్, 300 గదులతో 3 స్టార్ హోటళ్లను నిర్మించాలని భావిస్తున్నారు. ఇవి కాకుండా నేత్రపర్వం గొలిపే జలవనరులు, పచ్చదనం అడుగడుగునా సాక్షాత్కరించేలా చూడడం ద్వారా అమరావతిని నిర్మించనున్న బ్లూ- గ్రీన కాన్సెప్ట్‌కు ఇందులో పెద్దపీట వేస్తారు. ప్రతి భవనానికి అనుబంధంగా మల్టీలెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్‌లను నిర్మించి, పార్కింగ్ ఇక్కట్లకు ఏమాత్రం ఆస్కారం లేకుండా చూడనున్నారు.

నంద్యాలలో టీడీపీ విజయం తథ్యం



నంద్యాల, సూర్య ప్రధాన ప్రతినిధి : నంద్యాల ఉపఎన్నికల్లో తెలుగుదేశం పారీ విజయం తథ్యమని ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతుగా బుధవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నంద్యాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఆ అభివృద్ధే తమను గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జగన్ రాష్ట్రంలో ఎక్కడ పర్యటించినా తమకు అభ్యంతరం లేదని, కానీ మాట్లాడేటప్పుడు మాత్రం నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు.

ఢిల్లీ పర్యటనకు ఐటి మంత్రి లోకేశ్



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ గురువారం ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్‌ను కలిసి ఉపాధిహామీ కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులను విడుదల చేయాలని కోరనున్నారు. రాష్ట్రంలో 2,207 నివాస ప్రాంతాలకు రహదారుల నిర్మాణానికి సాయం చేయాలని లోకేశ్ కోరనున్నారు.

దొరల మెడలు వంచిన చరిత్ర కమ్యూనిస్టులది : చాడా వెంకటరెడ్డి



హైదరాబాద్ , మేజర్‌న్యూస్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకోసం జరిగిన ఉద్యమంలో ఎర్రజెండా లేని తెలంగాణను ఊహించలేమని కేసీఆర్ అన్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం చేపట్టిన సీఎం కేసీఆర్ ఇప్పుడు కమ్యూనిస్టుల పట్ల అనుచితంగా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. దొరల మెడలు వంచిన చరిత్ర కమ్యూనిస్టులదని ఆయన స్పష్టం చే శారు. ప్రతిపక్షాలకు అపాయింట్‌మెంట్ ఇవ్వని ఏకైక సీఎం కేసీఆరే అని చెప్పారు. మియాపూర్ భూ కుంభకోణాన్ని కప్పిపుచ్చడానికే.. సీఎం కేసీఆర్ డ్రగ్స్ డ్రామాను తెర పైకి తెచ్చారని ఆయన ఆరోపించారు. నేరెళ్లలో ఇసుక అక్రమ రవాణా జరగడం లేదా? అని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ నియోజకవర్గంలో దళితులపై దాడులు జరిగితే ప్రతిపక్షాలు ప్రశ్నించడం తప్పా? అని అడిగారు. ధర్నాచౌక్ తరలింపుపై 21న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఢిల్లీలో నిరసన తెలిపేందుకు అనుమతి ఉంది కానీ హైదరాబాద్‌లో ధర్నా చేయడానికి అనుమతి లేదని అన్నారు.

వెంకయ్య ఉప రాష్ట్రపతి పదవికే వన్నె తెస్తారు : టీటీడీపీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి అంచలంచెలుగా ఎదిగిన వెంకయ్యనాయుడికి ఉపరాష్ట్రపతి పదవి దక్కడం తెలుగువారందరికీ గర్వకారణమని తెలంగాణ తెలుగుదేశం నేతలు కొనియాడారు. బుధవారం బంజారాహిల్స్‌లోని వెంకయ్యనాయుడు నివాసానికి వెళ్లిన టీటీడీపీ అధ్యక్షుడు ఎల్.రమణ, సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు, నామా నాగేశ్వరరావు, రావుల చంద్రశేఖర్‌రావు తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి వెంకయ్య నాయుడు వన్నె తెస్తారని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు ఇష్టాగోష్ఠిలో మాట్లాడుతూ.. మోత్కుపల్లికి త్వరలో గవర్నర్ హోదా దక్కబోతోందని వ్యాఖ్యానించినట్లు సమాచారం.

లాలూ మతశక్తులతో ఒంటరిగా పోరాడలేరు : అసదుద్దీన్ ఓవైసీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: మతశక్తులను దెబ్బతీయాలంటే ఉమ్మడి పోరాటాలు అవసరమని ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. బీజేపీ అంతుచూసేదాకా నిద్రపోనన్న లాలూ ప్రసాద్ యాదవ్ ఒంటరిగా ఆ పని చేయలేరని, సీమాంచల్ రాష్ట్రాన్ని ఏర్పాటుచేస్తే ఎంఐఎం కూడా లాలూతో కలిసి పోరాడుతుందని చెప్పారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ లాలూజీ, మతశక్తులతో మీరు ఒంటరిగా పోరాడలేరు. నిజంగా వాళ్లను అడ్డుకోవాలనుకుంటే ఆ పనిని మరింత బలంగా చేయాలిఅని అసద్.. లాలూకు సూచించారు. సీమాంచల్ రాష్ట్ర ఏర్పాటుకు గనుక లాలూ యాదవ్ సహకరిస్తే.. ఆర్జేడీతో కలిసి పనిచేసేందుకు ఐంఐఎం సిద్ధంగా ఉంటుందని అసద్ అన్నారు. బిహార్ నుంచి సీమాంచల్‌ను వేరుచేస్తే అక్కడి ముస్లింల జీవితాల్లో మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2015 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో.. సీమాంచల్ ప్రాంతం నుంచి ఎంఐఎం పెద్ద సంఖ్యలో అభ్యర్థులను పోటీకి దింపింది. నాటి ఎన్నికల్లో విజయం సాధించిన మహాఘట్‌బంధన్ (ఆర్జేడీ-జేడీయూ- కాంగ్రెస్ కూటమి) ఇటీవలే కూలిపోయిన దరిమిలా.. అందుకు కారణమైన బీజేపీపై పోరాటాన్ని ఉధృతం చేస్తానని లాలూ యాదవ్ శపథం చేసిన సంగతి తెలిసిందే.

కెఎల్ విశ్వవిద్యాలయంలో చిత్రబృందం సందడి



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : గుంటూరు జిల్లా తాడేపల్లిలో బుధవారం నేనే రాజు-నేనే మంత్రి చిత్ర బృందం సందడి చేసింది. చిత్రం ప్రచార కార్యక్రమంలో భాగంగా కథానాయకుడు దగ్గుబాటి రాణా, హీరోయిన్ కాజల్ కేఎల్ విశ్వవిద్యాలయంలో పర్యటించారు. తమ అభిమాన నటులను చూసేందుకు విద్యార్థులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కాజల్, రాణా విద్యార్థులకు అభివాదం చేస్తూ వారిని ఉత్సాహపరిచారు. విద్యార్థుల సమూహంతో రాణా, కాజల్ సెల్ఫీలు దిగారు. ఈ చిత్రం యువతరానికి నచ్చుతుందని రాణా అన్నారు. తన చిత్రాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ చిత్రానికి తేజ దర్శకత్వం వహించారు. సురేశ్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. అనూప్ రూబెన్స్ స్వరాలు సమకూర్చారు. కేథరిన్, నవదీప్, తణికెళ్ల భరణి కీలక పాత్రలు పోషించారు. ఆగస్టు 11న చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇందులో రాణా రాజకీయ నాయకుడిగా కనిపించబోతున్నారు.

సంపాదకీయం

editpage@suryaa.com

“ గుజరాత్ నుంచి రాజ్యసభలోని మూడు స్థానాలకు జరిగిన ఎన్నికలు హై డ్రామాను తలపించాయి. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాతే ఈ ప్రహసనానికి తెర పడింది. కాని రాష్ట్రంలోని అధికార భారతీయ జనతా పార్టీని ఈ ఎన్నికల ఫలితాలు దిమ్మ తిరిగేలా చేశాయి. బిజెపికి వోటు వేసిన ఇద్దరు కాంగ్రెస్ ఎంఎల్ఎల వోట్లను చెల్లనివిగా ఎన్నికల కమిషన్ ప్రకటించడమే కాకుండా పోలింగ్ కేంద్రంలో అనధికార వ్యక్తి ఒకరికి తమ వోట్లను చూపించడం ద్వారా నిబంధనలను ఉల్లంఘించారని తేల్చింది. ఇది బిజెపిని తీవ్ర ఇరకాటంలోకి నెట్టింది. ఎందుకంటే ఈ ఎన్నికలను బిజెపి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా పరిగణించింది. ఆ ఇద్దరు కాంగ్రెస్ ఎంఎల్ఎలు వోట్లు వేసిన తీరుకు కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించి వాటిని చెల్లనివిగా ప్రకటించాలని కోరింది. రిటర్నింగ్ అధికారి నివేదికను, వీడియోను పరిశీలించిన ఎన్నికల కమిషన్ ఆ వోట్లు చెల్లనివిగా ప్రకటించడం కాంగ్రెస్‌కు ఆనందం కలిగించగా బిజెపి షాక్ తిన్నది. అయితే, ఈ క్రమంలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ”

బిజెపికి దిమ్మ తిరిగిందా?

గుజరాత్ నుంచి రాజ్యసభలోని మూడు స్థానాలకు జరిగిన ఎన్నికలు హై డ్రామాను తలపించాయి. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాతే ఈ ప్రహసనానికి తెర పడింది. కాని రాష్ట్రంలోని అధికార భారతీయ జనతా పార్టీని ఈ ఎన్నికల ఫలితాలు దిమ్మ తిరిగేలా చేశాయి. బిజెపికి వోటు వేసిన ఇద్దరు కాంగ్రెస్ ఎంఎల్ఎల వోట్లను చెల్లనివిగా ఎన్నికల కమిషన్ ప్రకటించడమే కాకుండా పోలింగ్ కేంద్రంలో అనధికార వ్యక్తి ఒకరికి తమ వోట్లను చూపించడం ద్వారా నిబంధనలను ఉల్లంఘించారని తేల్చింది. ఇది బిజెపిని తీవ్ర ఇరకాటంలోకి నెట్టింది. ఎందుకంటే ఈ ఎన్నికలను బిజెపి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా పరిగణించింది. ఆ ఇద్దరు కాంగ్రెస్ ఎంఎల్ఎలు వోట్లు వేసిన తీరుకు కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించి వాటిని చెల్లనివిగా ప్రకటించాలని కోరింది. రిటర్నింగ్ అధికారి నివేదికను, వీడియోను పరిశీలించిన ఎన్నికల కమిషన్ ఆ వోట్లు చెల్లనివిగా ప్రకటించడం కాంగ్రెస్‌కు ఆనందం కలిగించగా బిజెపి షాక్ తిన్నది. అయితే, ఈ క్రమంలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. కాంగ్రెస్, బిజెపి నుంచి వేర్వేరుగా మూడు ప్రతినిధి బృందాలు ఎన్నికల కమిషన్ వద్దకు వెళ్లాయి. బిజెపి అయితే అర డజను మందికి పైగా కేంద్ర మంత్రులను ఎన్నికల కమిషన్ వద్దకు ఒకటికి మూడు సార్లు పంపడాన్ని బట్టి ఆ పార్టీ ఈ ఎన్నికలను ఎంత ప్రతిష్ఠాతకంగా తీసుకున్నదో స్పష్టమవుతోంది. గుజరాత్ రాజ్యసభ ఎన్నికల్లో మూడు సీట్లనూ గెలుచుకుంటామనే దృఢ విశ్వాసంతో ఉన్న బిజెపి మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత వెలువడిన ఎన్నికల కమిషన్ ప్రకటనతో మౌన ముద్ర దాల్చవలసి వచ్చింది. ఆ రెండు వోట్లు తిరస్కారానికి గురి కావడంతో బిజెపి మూడవ అభ్యర్థి బల్వంత్‌సిన్హ్ రాజ్‌పుత్ రాజ్యసభకు ఎన్నిక కావడం అసాధ్యం అయింది. కాంగ్రెస్ అభ్యర్థి, పార్టీ అధినేత్రి సోనియా గాంధి రాజకీయ సలహాదారు అహ్మద్ పటేల్ విజయానికి ఎన్నికల కమిషన్ ప్రకటన బాటలు వేసింది. అహ్మద్ పటేల్ ఎటువంటి పరిస్థితులలోను నెగ్గకుండా చూసేందుకు బిజెపి సర్వ శక్తులూ ఒడ్డింది కదా!

అయితే, రాజ్యసభ ఎన్నికలలో బిజెపి పరిధులు దాటడం ఇదే మొదటి సారి కాదు. ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో కావలసిన సంఖ్యా బలం తమకు లేకపోయినా అదనంగా ఒక అభ్యర్థిని బిజెపి నిలబెట్టింది.

కాని బిజెపికి అదృష్టం కలసిరాలేదు. క్రితం సంవత్సరం జూలైలో ఝార్ఖండ్‌లో మాత్రం అధికార పార్టీ బిజెపి కొందరు సభ్యుల క్రాస్ వోటింగ్ పుణ్యమా అని సమైక్య ప్రతిపక్షం అభ్యర్థిని ఓడించి రెండు రాజ్య సభ సీట్లను కైవసం చేసుకున్నది. వాస్తవానికి గుజరాత్‌లో నామినేషన్ల పర్వం నుంచే అధికార, ప్రతిపక్షాలు బిజెపి, కాంగ్రెస్ ఎత్తులకు పైయెత్తులు వేస్తూ వచ్చాయి. అధికార బిజెపి తమ సభ్యులను ప్రలోభానికి గురి చేసి తన వైపునకు తిప్పుకోకుండా చూసేందుకు కాంగ్రెస్ ఎంఎల్ఎలు 44 మందిని బెంగళూరుకు తరలించింది. బెంగళూరు సమీపంలోని ఒక రిసార్ట్‌లో జూలై 29 నుంచి రాజ్యసభ ఎన్నికల పోలింగ్‌కు ఒక రోజు ముందు వరకు అంటే సోమవారం (7) వరకు వారు మకాం వేశారు. అదే సమయంలో వరదల వల్ల దెబ్బ తిన్న గుజరాత్‌కు దూరంగా ఉన్నందుకు కాంగ్రెస్ పార్టీపై బిజెపి రాజకీయ దాడికి దిగింది. రిసార్ట్‌లో కాంగ్రెస్ ఎంఎల్ఎల మకాంను పర్యవేక్షిస్తున్న కర్నాటక సీనియర్ మంత్రి డికె శివకుమార్ ఆదాయపు పన్ను శాఖ నుంచి సోదాలను ఎదుర్కొనవలసి వచ్చింది. పాత కేసును ఉటంకిస్తూ ఐటి అధికారులు శివ కుమార్‌కు, ఆయన సన్నిహిత బంధువులకు వివిధ ప్రాంతాలలో ఉన్న నివాసాలు, ఇతర ప్రాంగణాలలో నాలుగు రోజుల పాటు సోదాలు సాగించారు. కాంగ్రెస్ పార్టీ సహజంగానే ఈ సోదాలను ‘రాజకీయ కక్ష సాధింపు’ చర్యగా ఆక్షేపించింది. గుజరాత్‌లో ఈ రాజకీయ పరిణామాలకు నేపథ్యం ఇది వరకే కాంగ్రెస్‌లో చోటు చేసుకున్న తిరుగుబాటు ధోరణులు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శంకర్‌సిన్హ్ వాఘేలా పార్టీ అధిష్ఠానంపై తిరుగుబాటు చేశారు. ఆ తరువాత ఆరుగురు కాంగ్రెస్ ఎంఎల్ఎలు పార్టీకి రాజీనామా చేశారు. దీనితో గుజరాత్ అసెంబ్లీలో కాంగ్రెస్ బలం 57 నుంచి 51కి పడిపోయింది. అంతే కాదు. వాఘేలాకు మరి ఏడుగురు ఎంఎల్ఎలు మద్దతుగా నిలిచారు. వాఘేలా, ఆయన ఎంఎల్ఎలు తమ అభ్యర్థికి వోట్లు వేసేలా బిజెపి చేసుకోగలిగింది. అహ్మద్ పటేల్ గెలిచే అవకాశాలు ఏమాత్రం లేనందున ఆయనకు వోట్లు వేయడం వ్యర్థమేనని వాఘేలా పోలింగ్ ముందు రోజు వ్యాఖ్యానించడం గమనార్హం. తమ అభ్యర్థికి వ్యతిరేకంగా వోట్లు వేసిన ఆ ఎనిమిది మంది ఎంఎల్ఎలను కాంగ్రెస్ పార్టీ బుధవారం పార్టీ నుంచి బహిష్కరించింది. ఇక పోలింగ్ రోజు మంగళవారం బిజెపి అధ్యక్షుడు, గుజరాత్ శాసనసభ్యుడు పార్టీ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఝార్ఖండ్‌లో బిజెపి అనూహ్య విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ గుజరాత్ ఇన్‌చార్జి ప్రధాన కార్యదర్శి భూపేంద్ర యాదవ్ కూడా పోలింగ్‌కు ముందు రోజుల పాట రాష్ట్రంలోనే మకాం వేశారు. ‘కాంగ్రెస్ విముక్త గుజరాత్ దిశగా మేము సాగుతున్నాం. బిజెపి అభ్యర్థులు ముగ్గురూ ఈ ఎన్నికలలో విజయం సాధిస్తారు’ అని భూపేంద్ర యాదవ్ సోమవారం ధీమాగా చెప్పారు. బిజెపి అభ్యర్థులు ముగ్గురిలో అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ గెలుపొందారు కానీ మూడవ అభ్యర్థి బల్వంత్‌సిన్హ్ రాజ్‌పుత్ మాత్రం పరాజయం పొందారు. ఎవరినైతే ఓడించాలని బిజెపి పంతం పట్టిందో ఆయన – అహ్మద్ పటేల్ రాజ్యసభకు మళ్లీ ఎన్నికయ్యారు. ఈ పరిణామాలను గమనించిన పార్టీ నేత ఒకరు చేసిన వ్యాఖ్య ప్రాముఖ్యాన్ని సంతరించుకుంటున్నది. ‘ఇది మామూలు ఎన్నిక అయి ఉండేది. కాని పార్టీ మరీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నది’ అని ఆయన వ్యాఖ్యానించారు. అమిత్ షా బిజెపి జాతీయ అధ్యక్షునిగా మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న రోజే ఆయనతో పాటు పార్టీ కూడా దిమ్మ తిరిగే ఈ ఫలితాన్ని చవి చూడడం విచిత్రం. అంతే కాదు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల జరగడానికి సరిగ్గా ఒక వారం ముందు, క్విట్ ఇండియా ఉద్యమం 75వ వార్షికోత్సవం జరగడానికి ఒక రోజు ముందు ఈ పరిణామాలు చోటు చేసుకోవడం శోచనీయం.

సామాజిక న్యాయ శిఖరం పుంజాల శివశంకర్

ఇటిక్యాల వెంకట కిషన్ : 99081 98484

- **ఆగస్టు 10 శివశంకర్ 88వ జయంతి**
- **ఏమి ఆశించకుండానే ఎదిగిన వ్యక్తి**
- **చదువు కోసం కూలీ పనిచేసి, చెప్పులు కుట్టిన నేత**
- **బడుగులు, దళితుల పక్షపాతి**
- **ఇందిరా గాంధీకి ప్రత్యేక న్యాయవాది**


కొందరు ఏమి ఆశించకుండా తమ పని తాము చేసుకుంటూ పోతారు. మరి కొందరు ఇతరుల చేసిన పనిని తమ ఖాతాలో వేసుకుంటారు . ఆ కృషి ఫలితాన్ని అనుభవిస్తారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధి పై వాఖ్యలో మొదటి తరగతికి చెందుతారు. మాజీ కేంద్ర మంత్రి ,మాజీ గవర్నర్ శ్రీ పుంజాల శివశంకర్ గారు. ఆగస్ట్ 10,1929 న హైదరాబాద్ జిల్లా మామిడిపల్లి లో ఒక పేద మున్నూరుకాపు కుటుంబములో 11 మందిసంతానములో రెండో వాడిగా జన్మించారు. శివశంకర్ మెట్రిక్యులేషన్ వరకు హైదరాబాద్ లో చదివి ఆ తర్వాత చదువుకు ఇంట్లో ఇబ్బందులు ఏర్పడడముతో తన సోదరునితో కలిసి ఇంట్లో నుండి పంజాబ్ కి పారిపోయి చెప్పులు కుడుతూ , బూట్లు పాలిష్ చేస్తూ , కూలి పనులు చేస్తూ చదువుకున్నారు. అమృత్‌సర్ హిందూ కాలేజీ నుండి బీ.ఏ.పూర్తి చేశాడు.ఆకలి బాధలకి గురై సోదరుడు అమృత్‌సర్‌లోనే లోనే చనిపోతే సోదరుని శవాన్ని ఇంటికి తీసుకవచ్చి కనీసం దహనం చేసే స్థోమత లేకపోవడముతో మున్సిపాలిటీ వాళ్లకే శవాన్ని విడిచిపెట్టాల్సిన విషాధ పరిస్థితుల మధ్య శివశంకర్ చదువు కొనసాగింది. అటువంటి కఠోరమైన పరిస్థితుల్ని పేదరికాన్ని ఎదుర్కొన్నారు శివశంకర్. తన జీవితాంతం ఇంట్లోని దేవుని పూజ గదిలో తన అన్న ఫోటో ని పెట్టి ఉంచేవాడు. ఆ తర్వాత హైదరాబాద్ చేరి చిన్న చిన్న పనులు చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఎల్.ఎల్.బీ.ని 1952 లో పూర్తి చేశారు.అప్పటి హైదరాబాద్ మేయర్ కి పర్సనల్ అసిస్టెంట్ గా పని చేసిండు.

న్యాయకోవిదుడుగా : న్యాయ శాస్త్రంలోను, ఇంగ్లీష్ భాషలోను మంచి పట్టు గల శివశంకర్ హైదరాబాద్ లో న్యాయవాదిగా ప్రాక్టీసుని ప్రారంభించి పేదల బడుగు బలహీన వర్గాల కేసులని ఉచితంగా వాదించేవాడు. 1956లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడిగా పని చేసిండు.. 1974 నాటికి చిన్న వయసులోనే ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ జడ్జిస్థాయికి ఎదిగినా తను ప్రభుత్వ న్యాయమూర్తి పదవితో పేదలకి బడుగు బలహీన వర్గాలకి ఎక్కువగా న్యాయము చేయలేకపోతున్నానని తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. హై కోర్ట్ జడ్జి గా రాజీనామా చేసి హై కోర్ట్ సుప్రీం కోర్టులల్లో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. దేశములోనే ప్రతిభావంతుడైన న్యాయవాదిగా ఎదిగిన శివశంకర్ ను మాజీ ప్రధాని ఇందిరాగాంది ఎమర్జెన్సీ సమయములో తన ప్రత్యేకన్యాయవాదిగా నియమించింది. ఎమర్జెన్సీ సమయములో అనేక కేసులని , కమీషనులను ఆయన సమర్ధవంతంగా డీల్‌చేశారు.1979 లో సికింద్రాబాద్ పార్లమెంట్ ఉప ఎన్నికల్లో శివశంకర్ కాంగ్రేస్ తరవున పోటీ చేసి గెలవడము అప్పట్లో రాజకీయ సంచలనం. తిరిగి 1980 లో అదే స్థానం నుండి గెలిచిన శివశంకర్ ఇందిరాగాంధీ ప్రభుత్వములో న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు. న్యాయవ్యవస్థలో విప్లవకరమైన మార్పులు తెచ్చారు.మార్చ్ 18, 1981 న న్యాయశాఖ మంత్రిగా భారత ప్రధాన న్యాయమూర్తి వై.వీ.చంద్రచూడ్ ని సంప్రధించకుండానే అన్ని రాష్ట్రాలగవర్నర్ లకి ముఖ్యమంత్రులకి న్యాయమూర్తులు ఇతర రాష్ట్రాలకు బదిలీ పై పోయే విషయములో మూడు ఆప్షన్స్ ఇవ్వాల్సిందిగా ఒక సర్క్యులర్ జారీ చేసిండు .న్యాయ వ్యవస్థ లో బ్రాహ్మణ మరియు కొన్ని అగ్రవర్ణాల కుల , మత , ప్రాంత గుత్తాధిపత్యాన్ని తొలగించడమే ఈ చర్య ఉద్దేశ్యం. న్యాయమూర్తులని అలా బదిలీ చేయడము వల్ల దేశ సమగ్రతకి తోడ్పతుందని బంధువులు కుల మత ప్రాంత సంకుచిత దోరణులకి అతీతంగా న్యాయవ్యవస్థ పనిచేస్తుందని ఆ సర్క్యులర్ లో పేర్కొన్నారు. ఆ సర్క్యులర్ న్యాయవ్యవస్థలో దుమారం లేపింది. న్యాయశాస్త్రం లో ఉన్న అపార ప్రజ్ఞ , సామాజిక న్యాయం



అమలు పట్ల ఆయనకుండేదృఢ సంకల్పమే మహామహుల కంటే అతనిని ముందడుగు వేయించింది. డిసెంబర్ 30,1981 న సుప్రీం కోర్ట్ ఎస్.పి.గుప్తా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ సర్క్యులర్ కి న్యాయపరమైన బలం లేనందున రాజ్యాంగబద్ధం కాదు అని కూడా అనలేమని వాఖ్యానించింది. ప్రముఖ రాజ్యాంగ నిపుణుడు , న్యాయ కోవిధుడు గ్రాన్విల్ ఆస్టిన్ (1999) గ్రంధములో ఈ సర్క్యులర్ విషయము లో ఇలా అంటాడు ఇంకా ఆస్టిన్ అంటాడు ఆంధ్రప్రదేశ్‌కి చెందిన అతి పెద్ద ఓబీసీ వ్యవసాయ కమ్యూనిటీ మున్నూరు కావు కులానికి చెందిన శివశంకర్ హైకోర్ట్ లో రెడ్డి కమ్యూనిటి వాళ్ళఆధిపత్యం మరియు ఇతనిని చీఫ్ జస్టిస్ గా అంగీకరించే పరిస్థితి లేనందు వల్లే తన జడ్జీ పదవికి రాజీనామా చేసి ఉంటాడు. తర్వాత సుప్రీం కోర్ట్ ఈ కేసు నుండి శివశంకర్ ని విముక్తుడిని చేసింది. ఎస్పీ గుప్తా కేసు తరువాత న్యాయమూర్తుల బదిలీ ప్రక్రియ పద్దతిని కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. దాని ప్రకారం ప్రతి హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి వేరే రాష్ట్రానికి చెందిన వ్యక్తి అయి ఉండాలి. అలాగే 1/3 మంది న్యాయమూర్తులు వేరే రాష్ట్రాల హైకోర్ట్ లకు చెందిన వారై ఉండాలి. కానీ ఆ తర్వాత పూర్తిగా అమలు కావడం లేదు. 1982 లో ఇంధన శాఖనీ కూడా సమర్థవంతంగా నిర్వహించారు. ఇంధన శాఖను నిర్వహించిన సమయంలో, రాజకీయ జోక్యం లేకుండా, పెట్రోలు బంకులు, గ్యాస్ ఏజెన్సీల కేటాయింవులను క్రమబద్ధీకరించారు. మానవ వనరుల శాఖ మంత్రిగా కేంద్రీయ విద్యాలయాల విస్తరణకు కృషి చేశారు. ఇందిరాగాంధి మరణానంతరం రాజీవ్ గాంధీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడానికి ముఖ్య పాత్ర పోషించిన శివశంకర్ మెదక్ (గతములో ఇందిరాగాంధి గెలిచిన స్థానం) నుండి లోక్ సభ కి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోవడముతో 1985 నుండి 1993 వరకు గుజరాత్ నుండి రాజ్యసభకి ఎన్నికై కేంద్ర వాణిజ్య శాఖామంత్రిగా 1985 లో ,1986 లో విదేశీవ్యవహారాల మంత్రిత్వ శాఖని నిర్వహించిండు. పార్టీలో సీనియర్లు , ప్రధానికి దగ్గరి వాళ్ళు మాత్రమే చేపట్టే ఈ మంత్రిత్వ శాఖని కొద్ది కాలము చేసిన విదేశాంగ విధానములో కీలకమైన మార్పులు తీసుకవచ్చిండు. సైద్ధాంతిక విలువల ప్రాతిపదికన ఉన్న విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో దేశ ఆర్థికాభివృద్ధి కోణాన్ని చేర్చిన ఘనత శివశంకర్ కే దక్కుతుంది. గల్ఫ్ దేశాలతో పెట్రోలీయం దిగుమతి మినహా ఇతర ఆర్థికాంశాల గురించి భారతదేశం దృష్టి సారించలేకపోవడాన్ని గమనించిన శివశంకర్ లక్షలాది మంది భారతీయులు ఉన్న గల్ఫ్ ఎడారులలో మన వాళ్ళకు మన బీడీలు అమ్మరాదా అంటూ దౌత్యవేత్తలను ప్రశ్నించారు. 1986 లో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో పాటుగా అదనంగా వాణిజ్య మంత్రిత్వ శాఖ కూడా ఆయన వద్ద ఉండడముతో విదేశాలలో భారతీయ ఉత్పత్తులకు ఒక సువర్ణావకాశం లభించింది. ఉపాధి మోసాలను అరికట్టడానికి గాను న్యాయశాస్త్రములో తనకు ఉన్న పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఇమ్మిగ్రేషన్ చట్టములో అనేక సవరణాలను ఆయన చేయించడము జరిగింది.సౌదీ అరేబియా ఇతర గల్ఫ్ దేశాలు కాశ్మీర్ విషయములో పాకిస్తాన్ పట్ల సానుభూతిగా ఉండడాన్ని గమనించిన శివశంకర్ కాశ్మీరీ నేత ఫరూఖ్ అబ్దుల్లాని భారతీయ అధికారిక హజ్ బృంద నాయకుడిగా సౌదీ అరేబియాకి పంపించడం అప్పట్లో సంచలనం సృష్టించింది.దూరదృష్టి కలిగిన శివశంకర్ ప్రధాని దూతగా పాకిస్తాన్ పర్యటనకి వెళ్ళి అక్కడ ఒక సమావేశములో ఉర్దూలో మాట్లాడారు. ఆ ప్రసంగాన్ని విన్న పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ జియా ఉల్ హక్ తాను శివశంకర్ తరహా అనర్ఘళమైన ఉర్దూలో మాట్లాడలేనంటూ చెప్పారు. భారత దేశానికి చెందిన ఒక అతి పెద్ద వ్యాపార సంస్థకు గల్ఫ్ లో ఒక ప్రత్యేక గెస్ట్ హౌస్ ఉంది. అందులో ముఖ్యమంత్రులు , కేంద్రమంత్రులకు కూడా ఆతిథ్యమివ్వరు. అయితే ఒకప్పుడు రైల్వే ప్లాటుఫారంపై పడుకున్న శివశంకర్ ని ఆ సంస్థ వారు ప్రత్యేక అతిథిగా ఆదరించారంటే అందుకు ఆయన వ్యక్తిత్వం, గొప్పదనమే కారణం. 1987-88 లో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా పని చేసిండు. 1989 లో రాజ్యసభ నాయకుడిగా 19991 లో ప్రతిపక్ష నాయకుడిగా పనిచేసిండు మనం శక్తివంతులమైతే , మనం సమర్థులమే ఐతే , మన అవసరమే ఉంటే మన యజమాని ఐనా , శత్రువైన సరే మన న్యాయమైన , విలువైన అభిప్రాయాలకి అనివార్యంగా విలువిస్తాడనేది , తలొగ్గుతాడనేది శివశంకర్ జీవితాన్ని చూస్తే అర్థమవుతది.శివశంకర్ జీవితాంతం అంబేద్కర్ , పూలే కాన్సెప్ట్ మీద పని చేసిండు. జ్యుడీషియల్ తో సహ అన్నీ రంగాల్లో దళితులకి ప్రాతినిధ్యం ఉండాలని శివశంకర్ కోరుకునేవాడు. దళితుడైన జస్టిస్ రామస్వామిని సుప్రీం కోర్ట్ జడ్జ్ గా చేయాలనే విషయాన్ని శివశంకర్ అధికారికంగా టేకప్ చేసిండు. ఎస్సీ ఎస్టీలకి ఉద్యోగాలల్లో ప్రమోషన్స్ ఉండాలనే ప్రతిపాదనకి బలమైన మద్దతుదారునిగా నిలిచిండు.

సర్కారుకు ‘కాపు’ కాస్తారా !



– ఇస్కా రాజేష్‌బాబు : 9652039780

- **కాపు రిజర్వేషన్ల వ్యవహారం కొంప ముంచనుందా ?**
- **సర్కారుకు ముద్రగడ ఆందోళనతో తలనొప్పి**
- **ఇంకా తయారు కాని మంజునాథ కమిషన్ నివేదిక**
- **తొమ్మిది నెలలు దాటినా ఇంకా రాని తుదిరూపు**
- **కాపులను బీసీ జాబితాలో చేరుస్తామని ప్రకటించిన టీడీపీ**

నవ్యాంధ్రలో కాపుల రిజర్వేషన్ వ్యవహారం చంద్రబాబు సర్కారుకు తలనొప్పిగా పరిణమిస్తోంది. బీసీ జాబితాలో కాపులను చేర్చాలంటూ గత కొంత కాలంగా జరుగుతున్న ఆందోళనలు సర్కారును ఇరకాటంలోకి నెడుతున్నాయి. ఈ పరిణామాలతో వచ్చే ఎన్నికలనాటికి కాపు కులస్థులు సర్కారుకు అండగా ఉంటారా ? వ్యతిరేకంగా మారుతారా ? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. మరోవైపు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ సైతం బీసీ జాబితాలో కాపులను చేర్చే అంశంపై ప్రభుత్వం నియమించిన మంజునాథ కమిషన్ నివేదిక వచ్చే వరకు ఆగాలన్న వ్యాఖ్యలపై ముద్రగడ బహిరంగంగా విమర్శించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం గత కొద్ది రోజులుగా కాపులను తక్షణమే బీసీల్లో చేర్చాలంటూ చేపట్టదలచిన పాదయాత్రను జరగనివ్వకుండా సర్కారు ప్రయత్నిస్తుందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తూర్పు గోదావరి జిల్లా తునిలో చేపట్టిన కాపు ఐక్యగర్జన హింసాత్మకంగా మారిన విషయం తెలిసిందే. బ్రిటిష్ హయాంలో కాపులు వెనుకబడిన తరగతుల్లోనే ఉండావారు తరువాతి కాలంలో బీసీల నుంచి తప్పించారు. మళ్లీ చేర్చారు. కాపులు అనేది కొన్ని తెగల కలయిక. ఉత్తరాంధ్రలో, తెలంగాణలో బీసీలుగా ఉన్నారు. కాపులకు రిజర్వేషన్ కల్పిస్తామని అందరూ చెప్పారు. కుప్పుస్వామి కమిషన్ వేశారు. కానీ నివేదిక ఏదీ రాలేదు. దీంతో కాపుల్లో అసంతృప్తి నెలకొంది. తెలుగుదేశం పార్టీ కూడా ఈ అంశాన్ని ఎన్నికల ప్రణాళికలో చేర్చిన విషయం తెలిసిందే. ఇందుకోసం జస్టిస్ మంజునాథ కమిషన్‌ను కూడా ప్రభుత్వం నియమించింది. జనాభాలో 52 శాతం ఉన్న బీసీలలో అభివృద్ధి చెందిన కాపులను చేర్చడం అన్యాయమని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు అంటున్నారు. స్వాతంత్ర్య భారతదేశంలో 70 సంవత్సరాలుగా బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని, బీసీ జాబితాలో కాపులను చేర్చే ప్రయత్నాలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని చెబుతున్నారు. కాపు ఉద్యమ నాయకులు ముద్రగడ పద్మనాభం ఏ కార్యక్రమానికి పిలుపు ఇచ్చినా అది శాంతి యుత కార్యక్రమమేనని అంటున్నారు.

1956 వరకు బీసీల్లోనే కాపులు : 1910 నుంచి 1956వ సంవత్సరం వరకు కాపులు బీసీల్లోనే ఉన్నారు. నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఓసీలుగా మార్చారు. దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రి అయ్యాక 1961లో తిరిగి కాపులను బీసీలుగా గుర్తించారు. 1966లో కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి కాగానే మళ్లీ ఓసీల్లో చేర్చడంతో తీవ్రంగా అన్యాయానికి గురయ్యామని కాపులు వాపోతున్నారు. కాపులను బీసీల్లో చేర్చాలంటూ 1993లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డిని కలిసేందుకు ప్రదర్శన చేసిన సమయంలో లాఠీఛార్జీలు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇందుకు నిరసనగా ఆమరణ దీక్ష చేయడంతో ప్రభుత్వం జీఓ



నెంబర్ 30ని జారీ చేసింది. ఆ ఎన్నికల్లో కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఓడిపోవడంతో తరువాత వచ్చిన ప్రభుత్వం దీనిని అమలు చేయలేదు. ఎన్‌టిఆర్ బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు ఓ పెద్ద వ్యక్తితో కోర్టులో పిటిషన్ వేయించారు. న్యాయస్థానం కాపులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా ఫలితం లేకపోయింది.

జనసేనాని స్పందన ఇదీ : రాష్ట్రంలో కాపు రిజర్వేషన్లు దశాబ్ద కాలంగా ఉన్న డిమాండ్ అని, కులాన్ని ఆధారంగా చేసుకునే కుల రాజకీయాలకు తాను వ్యతిరేకమని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ అంటున్నారు. కాపులను బీసీల్లో చేర్చే సమయంలో బీసీ కులాల ప్రయోజనాలకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నపుడు సున్నితంగా పరిష్కరించాలని సీఎం చంద్రబాబును కోరినట్లు పవన్ స్వయంగా ప్రకటించారు. అలాగే ప్రస్తుతం మంజునాథ కమిషన్ నివేదిక వచ్చు వరకు సహకరించాలని చెబుతున్నారు. మరోవైపు పాదయాత్ర చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని, కానీ అది సాధ్యం కాదని పవన్‌కళ్యాణ్ ప్రకటించడం కొసమెరుపు.

గడువు దాటుతున్నా..నివేదిక ఏదీ : మంజునాథ కమిషన్ 9 నెలల్లో చట్టబద్ధమైన ప్రక్రియ పూర్తి చేసి నివేదిక ఇస్తుందని, దాని ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని, ఇదే సమయంలో బీసీలతో ఎప్పటికపుడు మాట్లాడతామని ప్రభుత్వం స్పష్టం చేసింది. 1994లో విడుదల చేసిన జీఓలో కాపులతో పాటు 14 కులాలను బీసీల్లో చేర్చాలన్న ఉద్దేశ్యం తప్ప ఇంకేమీ లేదని, ఆ రోజు ఇచ్చిన జీఓలో ఏమీ లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అంటున్నారు. ఏ కులానికి ఎంత శాతం రిజర్వేషన్ ఉండాలి, ఎలాంటి ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలి, 50 శాతం దాటితే ఏం చేయాలన్న విధివిధానాలేవీ ఆ జీవోలో లేవని చెబుతున్నారు. ఆ జీవో తరువాత ఏర్పాటు చేసే బీసీ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని అందులో చెప్పారు. ఈ జీవో ప్రకారం ఏర్పాటు చేసిన జస్టిస్ దాళ్వాయి సుబ్రమణ్యం కమిటీ 2004 నవంబర్ 22 నుంచి 2011 సెప్టెంబర్ 24 వరకు మనుగడలో ఉంది. ఆ కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం పత్రా, పందర, కశ్యకపూడి, తూర్పుకాపు, గాజుల కాపు, ఐయ్యాకర, నగరాలను బీసీల్లో చేరుస్తూ వేర్వేరు సందర్భాల్లో జీవోలు ఇచ్చారు. ఆ తరువాత ముస్లింలపై కూడా ప్రత్యేక నివేదిక ఇస్తే దాని ఆధారంగా వారిని బీసీలలో చేరుస్తూ 2007 జులై 7లో జీవో ఇచ్చారు. జీఓ 30లో చెప్పిన 14 కులాల్లో దాల్వా సుబ్రమణ్యం కమిషన్ నివేదిక ఆధారంగా 8 కులాలకు బీసీ రిజర్వేషన్లు కల్పించారు. ఆ కమిషన్ కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు సంబంధించి నివేదిక ఇవ్వలేదు. దాంతో అవి పెండింగ్‌లో ఉన్నాయి. జీఓ 30పై హైకోర్టు కూడా ఒక తీర్పు వెలువరించింది. ఆ జీవోను బీసీ కమిషన్‌కు రెఫర్ చేయమని ప్రకటించింది. అందుకే దానికి కొట్టివేయలేదు కాబట్టే ఇప్పటికీ ఆ జీవో మనుగడలో ఉందని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. 1994లో ఆ జీవో రాగా 2014 ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ మేనిఫెస్టోలో పెట్టింది. నేషనల్ బీసీ కమిషన్ నివేదిక లేకుండా యుపిఏ ప్రభుత్వం ఏడు రాష్ట్రాలలో జాట్లను బీసీల్లో చేర్చింది. కానీ కమిషన్ నివేదిక లేకుండా చేసిన ఆ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఇప్పటివరకు ఏ వర్గానికి రిజర్వేషన్లు కల్పించినా కమిషన్ల నివేదికల ఆధారంగానే చేశారని, ఇక్కడా అదే చేయబోతున్నామని ప్రభుత్వం అంటోంది. రిజర్వేషన్ల అమలుపై మనముందు వివిధ రాష్ట్రాల అనుభవాలు ఉన్నాయని, వాటన్నింటిపైనా కసరత్తు జరుగుతోందని చెబుతున్నారు. వెనుక బడిన వర్గాలకు అన్యాయం జరగకుండా ముందుకు సాగుతున్నామని, ఇద్దరి మధ్య వైషమ్యాలు లేకుండా అందరినీ ఒప్పించే దిశగా ముందుకు వెళుతున్నామని ప్రభుత్వం అంటోంది. ఈ నేపథ్యంలో కాపులను బీసీ జాబితాలో చేర్చే అంశం ఏ పరిణామాలకు దారి తీస్తోందన్నది వేచి చూడాల్సిందే.

చరిత్రలో ఈరోజు

ఆగస్టు 10

జననాలు

1782: ఛార్లెస్ జేమ్స్ నేపియర్, బ్రిటిష్ సైనిక దళాధిపతి
1874: హెర్బర్ట్ హూవర్ అమెరికా 31వ అధ్యక్షుడు
1894: వి.వి.గిరి, భారతదేశ నాలుగవ రాష్ట్రపతి.
1914: శంకరంబాడి సుందరాచారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతమైన మా తెలుగు తల్లికి మల్లె పూదండ రచయిత
1933: తుర్లపాటి కుటుంబరావు, ప్రముఖ పాత్రికేయుడు, రచయిత
1946: కొండవలస లక్ష్మణరావు, తెలుగు నాటక మరియు చలన చిత్ర నటుడు.

కొండవలస లక్ష్మణరావు


కొండవలస లక్ష్మణరావు (ఆగష్టు 10, 1946–నవంబర్ 2, 2015)) గారు సుప్రసిద్ధ తెలుగు నాటక మరియు చలనచిత్ర నటులు. వీరు మొదట నాటకరంగంలో లబ్ధ ప్రతిష్ఠులు. పిమ్మట ప్రసిద్ధ దర్శకులు వంశీ, తన ఔను..వాళ్ళిద్దరూ ఇష్టపడ్డారు చిత్రంతో వీరిని తెలుగు చలన చిత్ర రంగానికి పరిచయం చేసారు. ఇప్పటి వరకూ సుమారు 200 సినిమాల్లో నటించాడు. సినిమా రంగంలో దర్శకుడు వంశీ ఆయనకు మొదటగా ఔను వాళ్ళిద్దరూ ఇష్టపడ్డారు సినిమాలో అవకాశం ఇచ్చాడు. నాటకరంగంలో ఆయనకు 378 అవార్డులు వచ్చాయి. అందులో రెండు నంది అవార్డులు కూడా ఉన్నాయి. నవరాగం అనే నాటకానికి ఉత్తమ నటుడు, కేళీ విలాసం అనే నాటకంలో ఉత్తమ ప్రతినాయకుడిగా నంది అవార్డులు లభించాయి.

తుర్లపాటి కుటుంబరావు



తుర్లపాటి కుటుంబరావు ప్రముఖ పాత్రికేయుడు, రచయిత మరియు వక్త. చిన్నప్పుడే నార్ల వేంకటేశ్వరరావు గారి సంపాదకీయాలకు ప్రభావి తుడై పత్రికారచన ప్రారంభించాడు. 2002లో భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో పాటు మరెన్నో పురస్కారాలు పొందాడు. తన 60ఏళ్ల పైబడిన పాత్రికేయవృత్తిలో 30, 40, 50, 60 వార్షికోత్స వాలను ప్రముఖుల చేతులమీదుగా జరుపుకొన్న వ్యక్తి. 1993 నాటికి పదివేలకు పైబడి బహిరంగసభలకు అధ్యక్షోపన్యాసాలు చేసి మంచి వక్తగా పేరుతెచ్చుకున్నాడు. అర్ధశతాబ్ది కాలంలో ఏ పదవి లేకుండా కేవలం ఉపన్యాసకుడుగా సభలకు అధ్యక్షునిగా వ్యవహరిం చిన వ్యక్తి తుర్లపాటి కుటుంబరావే నని గిన్నిస్ బుక్ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అధ్యక్షుడు పేర్కొన్నాడు. జూన్ 21, 2010న ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టాడు.

శంకరంబాడి సుందరాచారి



తెలుగు రచయిత లలో శంకరంబాడి సుందరాచారి (ఆగష్టు 10, 1914 – ఏప్రిల్ 8, 1977) కి ఒక ప్రత్యేక స్థానం ఉంది. తెలుగు ప్రజలకు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి రాష్ట్ర గీతమైన మా తెలుగు తల్లికి మల్లె పూదండ అందించాడు. సుందరాచారి, 1914 ఆగష్టు 10న తిరుపతిలో జన్మించాడు. శంకరంబాడి సుందరాచారి గొప్ప కవి. పద్య కవిత్వం ఆయనకు ప్రీతిపాత్రమైన కవితా ప్రక్రియ. పద్యాలలోనూ తేటగీతి ఆయన ఎంతో ఇష్టపడ్డ ఛందస్సు. తేటగీతిలో ఎన్నో పద్యాలు వ్రాసాడు. నా పేరు కూడా (శంకరంబాడి సుందరాచారి) తేటగీతిలో ఇమిడింది, అందుకనే నాకది బాగా ఇష్టం అనేవాడు ఆయన. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గీతమైన మా తెలుగు తల్లికి.. కూడా తేటగీతిలో రాసిందే. ఈ పద్యం ఆయన రచనలలో మణిపూస వంటిది. రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని రమ్యంగా వర్ణించిన నాలుగు పద్యాలు అవి. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆ గీతాన్ని రాష్ట్ర గీతంగా గుర్తించి గౌరవించింది. మహాత్మా గాంధీ హత్య జరిగినవుడు ఆవేదన చెంది, బలిదానం అనే కావ్యం వ్రాసాడు. ఆ పద్యాలను పాఠశాలలో పిల్లలకు ఆయనే చదివి వినిపించాడట.



అంబీ వ్యాలీ వేలాన్ని ఆపేయండి: సుప్రీంకోర్టును కోరిన సహారా

న్యూఢిల్లీ: సహారా గ్రూవునకు చెందిన అత్యంత ఖరీదైన అంబీ వ్యాలీ వేలం కార్యక్రమాన్ని నిలిపివేయాల్సిందిగా కోరుతూ సహారా గ్రూవు బుధవారం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి చెల్లించాల్సిన మొత్తాన్ని ఒకేసారి కట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని.. అంబీ వ్యాలీ వేలాన్ని నిలిపివేయాలని సహారా గ్రూవు అభ్యర్థించింది. సహారా గ్రూవు వేసిన పిటీషన్‌ను త్వరలోనే న్యాయస్థానం విచారణ చేపట్టనుంది.

గత నెలలో అంబీ వ్యాలీని వేలం వేయాల్సిందిగా సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. సెప్టెంబరు 7వ తేదీలోగా సహారా సెబీకి రూ. 1500కోట్లు డిపాజిట్ చేయాల్సిందిగా ఆదేశించింది. దాదావు 8,900 ఎకరాల విస్తీర్ణంలో ఈ అంబీ వ్యాలీ ఉంది. పూణెకు సమీపంలోని ఖరీదైన ఈ వ్యాలీ విలువ సుమారు రూ. 39వేల కోట్లు ఉంటుంది. జులై 25న ఈ కేసు విచారణ సమయంలోను సహారా తరవు న్యాయవాది అంబీ వ్యాలీ వేలం ప్రక్రియను వ్యతిరేకించారు. సెబీకి కట్టాల్సిన రూ. 9 వేల కోట్లు చెల్లించేందుకు 18నెలల సమయం ఇవ్వాల్సిందిగా ఆయన కోరారు.




9-8-2017 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	32,187.25
గరిష్ఠం	32,494.61
కనిష్ఠం	32,121.63
ముగింపు	**31,797.84**
మార్పు (పా)	−216.35
మార్పు (శా)	−0.73

నిఫ్టీ	
ఆరంభం	9,961.15
గరిష్ఠం	9,969.80
కనిష్ఠం	9,893.05
ముగింపు	**9,908.05**
మార్పు (పా)	−70.50
మార్పు (శా)	−0.71

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,282.51	-77.50	-0.75
S&P BSE SENSEX Next 50	33,520.42	-496.27	-1.46
S&P BSE 100	10,280.33	-89.48	-0.86
S&P BSE MidCap	15,156.67	-256.48	-1.66

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
EDELWEISS	250.15	+12.45	+5.24
BANKINDIA	158.45	+5.75	+3.77
CORPBANK	50.15	+1.50	+3.08
FSL	35.45	+1.00	+2.90
PAGEIND	16678.60	+452.10	+2.79

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
NATCOPHARM	830.60	-94.65	-10.23
ADANIENT	124.60	-12.40	-9.05
CADILAHC	483.60	-46.55	-8.78
GRANULES	116.90	-10.00	-7.88
KSCL	607.80	-51.20	-7.77

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
RELCAPITAL	799.60	168.03	2112785
HDIL	57.40	145.09	25973175
CENTRUM	58.80	97.55	16828524
WHIRLPOOL	1172.60	87.52	746480
YESBANK	1741.35	82.31	470445

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	**63.7382**	యూరో	**75.2876**
యన్	**57.6300**	పౌండ్	**83.1465**

ఖాతాదారులకు షాకిస్తున్న బ్యాంకులు



ఎస్‌బీఐ బాటలో ప్రైవేటు బ్యాంకులు

- ఇప్పటికే పొదుపు ఖాతాపై వడ్డీ రేట్లను తగ్గించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
- అర శాతం కోత విధించిన ఎస్‌బీఐ
- బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా అదే దారిలో
- వడ్డీ రేటును 3.5 శాతానికి తగ్గించిన బీఓబీ
- మిగతా బ్యాంకులు నేడో రేపో

న్యూఢిల్లీ: ఖాతాదారులకు బ్యాంకులు షాకిస్తున్నాయి. పొదువు ఖాతాలపై వడ్డీరేట్లను తగ్గించుకుంటూ పోతున్నాయి. గత నెల 31న ప్రభుత్వ రంగ సంస్థ భారతీయ స్టేట్ బ్యాంకు తొలుత పొదువు ఖాతా వడ్డీ రేట్లను తగ్గించగా తాజాగా ప్రైవేటు రంగ బ్యాంకులు కూడా అదే బాటలో నడుస్తున్నాయి. రూ. 50 లక్షల లోవు డిపాజిట్లపై 50 బేస్ పాయింట్ల కోత విధిస్తూ 3.50 శాతం వార్షిక వడ్డీని అందించనున్నట్టు యాక్సిస్ బ్యాంకు తెలిపింది. రూ. 50 లక్షలు, ఆ పైన మొత్తాలు కలిగిన డిపాజిట్లకు మాత్రం 4 శాతం వడ్డీ కొనసాగుతుందని వివరించింది. కాగా, రూ. కోటి కంటే తక్కువ డిపాజిట్ కలిగిన ఖాతాలకు 3.5 శాతం, ఆ పైన డిపాజిట్లకు 4 శాతం వార్షిక వడ్డీ అందించనున్నట్టు ఎస్‌బీఐ ప్రకటించింది. ఎస్‌బీఐ ప్రకటన 90 శాతం మంది ఖాతాదారులపై ప్రభావం చూపనుంది. బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా ఎస్‌బీఐని అనుసరిస్తూ రూ. 50 లక్షల లోవు డిపాజిట్లపై వడ్డీ రేటును 3.5 శాతానికి తగ్గించింది.

ఇన్‌స్టంట్ క్రెడిట్ కార్డు సౌకర్యం ప్రారంభించిన ఐసీఐసీఐ: సేవింగ్స్ అకౌంట్ వినియోగదారులకు ఎటువంటి పేపర్ వర్క్ అవసరం లేకుండా తక్షణమే క్రెడిట్ కార్డు జారీ చేసే సదుపాయాన్ని ప్రారంభించినట్టు ఐసీఐసీఐ బ్యాంక్ వెల్లడించింది. బ్యాంకింగ్ రంగంలో ఇలాంటి సౌకర్యం కల్పించిన మొదటి బ్యాంక్ తమదేనని ఐసీఐసీఐ పత్రికాప్రకటన ద్వారా తెలియజేసింది. అర్హులైన వినియోగదారులు ఆన్‌లైన్ ద్వారా తమ క్రెడిట్ కార్డు నెంబర్, ఇతర వివరాలు తెలుసుకున్న వెంటనే, వాటిని ఉపయోగించి షాపింగ్ చేసే అవకాశం ఉంటుందని బ్యాంక్ వివరించింది. ఈ లావాదేవీలకు భౌతికంగా ఎలాంటి కార్డు అవసరం లేదని స్పష్టం చేసింది. అందుబాటులో ఉన్న వివిధ క్రెడిట్ కార్డు ఆప్షన్ల నుంచి నచ్చిన దాన్ని ఎంపిక చేసుకుని తక్షణమే తమ క్రెడిట్ కార్డును పొందవచ్చని ఐసీఐసీఐ తెలిపింది. ఈ సదుపాయం ద్వారా రూ. 4 లక్షల వరకు పరిమితి ఉన్న క్రెడిట్ కార్డులు కూడా తీసుకునే అవకాశం ఉందని చెప్పింది. ప్రస్తుతం ఈ సదుపాయం ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉందని, త్వరలోనే మొబైల్ ద్వారా కూడా ఇన్‌స్టంట్ క్రెడిట్ కార్డు తీసుకునే సదుపాయం కల్పిస్తామని ఐసీఐసీఐ పేర్కొంది.

ఆసియాలో వేగంగా అభివృద్ధి చెందుతున్న 30 నగరాలు

టాప్ 5లో నాలుగు ఇండియావే

- శరవేగంగా విస్తరిస్తున్న ఢిల్లీ
- 2021తో పోలిస్తే 50 శాతం వరకూ మెరుగైన ఆర్థిక పరిస్థితి
- ఆర్థికంగా, వ్యాపారపరంగా మారుతున్న భారత్



న్యూఢిల్లీ: ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ వారు చేపట్టిన ఆసియాలో వేగంగా అభివృద్ధి చెందుతున్న 30 నగరాల అధ్యయనంలో భారత్‌కు చెందిన నాలుగు నగరాలు టాప్ 5లో చోటు సంపాదించుకున్నాయి. వీటిలో ఢిల్లీ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని, 2021 నాటికి ఢిల్లీ ఆర్థిక పరిస్థితి ఇప్పటితో పోల్చితే 50 శాతం వరకు మెరుగ్గా ఉంటుందని అధ్యయనం వెల్లడించింది. ఆర్థికంగా, వ్యాపార పరంగా కొనసాగుతున్న ఎదుగుదలే భారతదేశ నగరాల అభివృద్ధికి ప్రధాన కారణమని అధ్యయనం పేర్కొంది. అలాగే ప్రపంచవ్యాప్తంగా పేరు సంపాదించుకున్న స్టార్ బక్స్, మెక్డొనాల్డ్స్ వంటి పెద్ద కంపెనీలు భారత్, చైనా వంటి అధిక జనాభా గల దేశాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం కూడా ఆయా నగరాల అభివృద్ధికి పరోక్షంగా కారణమవుతుందని ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ తెలియజేసింది. ఈ జాబితాలో మొదటి స్థానంలో ఢిల్లీ ఉండగా, చైనా నగరం హో చి మిన్ రెండవ స్థానంలో, చెన్నై, ముంబై, హైదరాబాద్, కోల్‌కతా, బెంగళూరు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. జపాన్లోని ఒసాకా నగరం చివరి స్థానంలో నిలిచింది.

ఇకపై ఖతర్ వెళ్లాలంటే వీసా అవసరం లేదు



దోహా : సౌదీ నేతృత్వంలోని అరబ్ దేశాల నిషేధంతో తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిన ఖతర్, విదేశీయులకు గుడ్ న్యూస్ అందించింది. 80 దేశాలకు చెందిన వారు ఖతర్‌లో పర్యటించాలంటే వీసా కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఖతర్ ఉన్నతాధికారులు తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. 80 దేశాల్లో భారత్‌తో పాటూ యూకే, అమెరికా, కెనడా, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లు కూడా ఉన్నాయి. ఖతర్‌లో ప్రవేశించే సమయంలో ఎలాంటి రుసుము తీసుకోకుండానే మల్టీ ఎంట్రీ వేవియర్ ఇవ్వనున్నట్టు అధికారులు పేర్కొన్నారు. దీనికి గానూ ఆరునెలలకు తక్కువగా లేకుండా వ్యాలిడిటీ ఉన్న పాస్‌పోర్టుతో పాటూ ప్రయాణానికి సంబంధించి టికెట్‌ను చూపించాల్సి ఉంటుంది. 80 దేశాలకు చెందిన పౌరులు ఫ్రీ వీసా వేవియర్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవచ్చని ఖతార్ టూరిజం అథారిటీ చైర్మన్ హసన్ అల్ ఇబ్రహిం తెలిపారు.

ఉత్తర కొరియాను ఏమీ అనవద్దు

ట్రంప్‌ను వేడుకుంటున్న స్టాక్ మార్కెట్లు



న్యూఢిల్లీ: ఉత్తర కొరియా వరుసగా అణు పరీక్షలు నిర్వహిస్తూ ఉండటం, వాటిని అడ్డుకునేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలు, ఐరాస ఆంక్షల నేపథ్యంలో, పసిఫిక్ మహా సముద్రంలోని గువాం ద్వీపంపై అణుదాడి జరువుతామని చేసిన ఉత్తర కొరియా ప్రకటన ప్రపంచ స్టాక్ మార్కెట్లను కుదేలు చేసింది. పలు దేశాల స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయాయి. ఎన్నో కంపెనీలు పాతాళానికి దిగజారాయి. ఈ నేపథ్యంలో ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ దుందుడుకుతనంపై ఎలాంటి వ్యాఖ్యలూ చేయవద్దని స్టాక్ మార్కెట్లు అమెరికాను అభ్యర్థించాయి. కాగా, ఈ ఉద్రిక్త పరిస్థితులు యూఎస్ మార్కెట్ ను 0.2శాతం పడగొట్టాయి. బుధవారం నాటి ఆసియా మార్కెట్లలో నిక్కీ 1.34 శాతం, స్ట్రెయిట్స్ టైమ్స్ 0.1 శాతం, హాంగ్ సెంగ్ 0.8 శాతం, తైవాన్ వెయిటెండ్ 0.80 శాతం, కోస్పీ 0.82 శాతం, షాంగై కాంపోజిట్ 0.21 శాతం నష్టపోయాయి. నిఫ్టీ – 50 సూచిక కీలకమైన 9,950 పాయింట్ల స్థాయి వద్ద మద్దతు పొందడంలో విఫలం కాగా, సెన్సెక్స్ మరోమారు 32 వేల పరుగుల కిందకు దిగజారింది. ఉత్తర కొరియాకు ఔషధాలు ఎగుమతి చేస్తున్న ఫార్మా కంపెనీలు నేడు భారీ నష్టాల్లో నడుస్తున్నాయి.

హెచ్‌టీసీ వైవ్ స్పెషల్ ఆఫర్లు



న్యూఢిల్లీ: ఈ నెల 12వ తేదీ వరకూ అమేజాన్ డాట్‌కాం ద్వారా జరిపే హెచ్‌టీసీ వైవ్ కొనుగోళ్లపై ప్రత్యేక ఇండిపెండెన్స్ డే ఆఫర్లను అందించనున్నట్టు సంస్థ ప్రకటించింది. ఇందులో భాగంగా రూ. 5 వేల డిస్కౌంట్‌తో పాటు రూ. 3 వేల విలువైన స్టీమ్ గిఫ్ట్ కార్డు, ఒక నెల ఉచిత వైవ్ పోర్ట్ సబ్‌స్క్రిప్షన్ లభిస్తాయని తెలిపింది. రూ. 92,990 విలువైన వైవ్‌ను రూ. 87,990కి పొందవచ్చని తెలిపింది.


అణు ఇంధనంపై అవగాహన కోసం ప్రదర్శన

హైదరాబాద్: కేంద్ర న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అణు ఇంధనంపై ప్రజలకు అవగాహన కల్పి,చేందుకు ప్రత్యేక ప్రదర్శనను ఏర్పాటు చేసింది. 'ఎగ్జిబిషన్ ఆన్ వీల్స్' పేరిట అణు ఇంధనంతో కలిగే లాభాలను, సురక్షా విధానాలను గ్రామీణ ప్రాంత ప్రజలకు తెలియజెప్పడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు ఎన్‌పీసీఐఎల్ పేర్కొంది. శ్రీకాకుళం జిల్లా పొలాకీ, ఎట్చర్ల ప్రాంతాల్లోని 156 గ్రామాల్లోని స్కూళ్లు, కాలేజీలు, పంజాయితీ కార్యాలయాల్లో ప్రదర్శన నిర్వహించగా, 36 వేల మంది తిలకించారని పేర్కొంది.

వీసీఎస్ సేవలు ప్రారంభించిన అమెజాన్


బెంగళూరు: వర్చ్యువల్ కస్టమర్ సర్వీస్ (వీసీఎస్) సేవలను అందించాలని నిర్ణయించినట్టు అమెజాన్ ప్రకటించింది. ఇంటి నుంచి పని చేయాలని భావించే వారికి సాయపడే ఉద్దేశంతో పాటు ఉద్యోగ సృష్టికి వీసీఎస్ ఉపకరిస్తుందని భావిస్తున్నట్టు అమెజాన్ డైరెక్టర్ ఆర్ ప్రీతి వెల్లడించారు. తమ సంస్థ ఉద్యోగులకు స్నేహపూర్వకంగా ఉంటుందని, నిత్యమూ ఆఫీసుకు రాలేని వారికి వీసీఎస్ విధానం సహకరిస్తుందని అన్నారు. సంస్థలోని ఎందరో ఉద్యోగులు తమ కెరీర్‌లో ఎదుగుదలకు, ఇంటి నుంచి ఆఫీసు పనులు చక్కబెట్టేందుకు వీసీఎస్‌ను వాడుకోవచ్చని అన్నారు.

లెనోవో ఫ్యూచర్ రెడీ ల్యాప్‌టాప్‌లు



హైదరాబాద్: 24 గంటలూ సాంకేతిక సహకారంతో పాటుగా విస్తరించిన ఫీల్డ్ సర్వీస్‌తో ప్రీమియం నోట్‌బుక్స్‌కు సపోర్ట్‌ను అందించేలా ఫ్యూచర్ రెడీ ల్యాప్ టాప్‌లను మార్కెట్లోకి విడుదల చేస్తున్నట్టు లెనోవో ప్రకటించింది. ఈ నూతన శ్రేణిలో ఆకర్షణీయమైన శైలి, పనితీరు కలిగిన ప్రీమియం కన్వర్టబుల్స్ యోగా 720 మరియు యోగా 520, అల్ట్రా థిన్, లైట్ పవర్ హౌసెస్ ఐడియా పాడ్ 520ఎస్ మరియు 320 ఎస్, పూర్తి మల్టీమీడియా ఎంటర్‌టెయిన్‌మెంట్ డివైజస్‌గా ఐడియా పాడ్ 520 మరియు320 మరియు అంతర్జాతీయ గేమింగ్ బ్రాండ్ తదితర ఉత్పత్తులను విడుదల చేసినట్టు తెలిపింది. వీటి ధరలు రూ. 74,500 నుంచి రూ. 1,49,990 వరకూ ఉంటాయని పేర్కొంది.

11 శాతం పెరిగిన పురవంకరా ఆదాయం



హైదరాబాద్: గత సంవత్సరంతో పోలిస్తే తమ సంస్థ ఆదాయం జూన్ త్రైమాసికంలో 11 శాతం పెరిగి రూ. 347 కోట్లకు చేరిందని పురవంకరా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆశిష్ ఆర్ పురవంకరా వెల్లడించారు. ఎబీటా మార్జిన్లు 25 శాతం మేరకు పెరిగాని, పన్ను చెల్లింపుల అనంతరం నికర లాభం 116 శాతం పెరిగి రూ. 17 కోట్లకు చేరిందని అన్నారు, జీఎస్‌టీ అమలలోకి వచ్చిన త్రైమాసికంలోనూ తాము గణనీయమైన వృద్ధిని సాధించామని తెలిపారు. ఈ మూడు నెలల్లో 5.75 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణాన్ని విక్రయించామని, నికర రుణాలు రూ. 2,187 కోట్ల నుంచి రూ. 1,997 కోట్లకు తగ్గాయని తెలిపారు. నిర్వహణా నగదు నిల్వలు రూ. 100 కోట్లకు పైగానే కొనసాగిస్తున్నామని ఆయన వెల్లడించారు.

సీఐఐ ప్రెసిడెంట్ శోభన

కామినేనికి టీఎస్ఆర్ సన్మానం



న్యూఢిల్లీ: కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐకి) మొదటి మహిళా ప్రెసిడెంట్‌గా అపోలో హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ శోభన కామినేని ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీలోని ఓ హోటల్లో గెట్ టు గెదర్ ఏర్పాటు చేసి, ఈ కార్యక్రమంలో ఆమెను రాజ్యసభ సభ్యుడు టి సుబ్బరామిరెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పారిశ్రామిక రంగంలో ఉన్న ఎన్నో సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కుంటూ శోభన కామినేని చేసిన కృషిని అభినందించారు. 122 ఏళ్ల సీఐఐ చరిత్రలో మొదటిసారి ఓ మహిళ ఈ పదవికి ఎన్నిక అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఆస్ట్రేలియా, జర్మనీ, జపాన్, చైనా, బెల్జియం, బ్రెజిల్తో పాటు పలు దేశాల ప్రతినిధులు హాజరయ్యారు.

వృద్ధులకు భారత్ శ్రేయస్కరం కాదు: ఫ్రెంచ్ నివేదిక


న్యూఢిల్లీ: పదవీ విరమణ అయిన తర్వాత అందే సౌకర్యాల విషయంలో వృద్ధుల జీవనానికి భారత్ శ్రేయస్కరం కాదని ఫ్రాన్స్కు చెందిన అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ నాటిక్సిస్ గ్లోబల్ సంస్థ ప్రచురించిన నివేదిక వెల్లడించింది. ఈ విషయంలో బ్రిక్స్ ఐదు దేశాల్లో భారత్ చివరి స్థానంలో నిల్చినట్లు నివేదిక పేర్కొంది. అలాగే మొత్తం 43 దేశాల్లో అధ్యయనం చేసి తయారు చేసిన ఈ నివేదికలో భారత్ అట్టడుగు స్థానంలో ఉంది. రిటైర్మెంట్ తర్వాత కల్పించే సౌకర్యాలు, ఆర్థిక స్వేచ్ఛ, ఆరోగ్య సదుపాయాలు, జీవన భద్రత వంటి నాలుగు అంశాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. ఈ జాబితాలో స్విట్జర్లాండ్, నార్వే, ఐస్లాండ్ దేశాలు మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. ఈ నివేదికలో గతేడాది కూడా భారత్ చివరి స్థానంలో నిలిచింది.

10 శాతం పెరిగిన కుమిన్స్ అమ్మకాలు



హైదరాబాద్: జూన్ 30తో ముగిసిన త్రైమాసికంలో కుమిన్స్ ఇండియా అమ్మకాలు 10 శాతం పెరిగాయి. నేడు జరిగిన బోర్డు డైరెక్టర్ల సమావేశంలో సంస్థ ఆర్థిక ఫలితాలను ఆమోదపించగా, గత సంవత్సరంతో పోలిస్తే ఎగుమతులు 5 శాతం మేరకు తగ్గినప్పటికీ, ఆ ప్రభావం పూర్తి ఫలితాలపై పడలేదని సంస్థ సీఎండీ అనంత్ జే తలౌలికర్ వ్యాఖ్యానించారు. నికర లాభం రూ. 229 కోట్లకు చేరిందని, గత సంవత్సరంతో పోలిస్తే ఇది 2 శాతం అధికమని ఆయన అన్నారు. సమీప భవిష్యత్తులో సంస్థ ఆదాయం మరింతగా పెరుగుతుందన్న నమ్మకముందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు.

విస్తరణ ప్రణాళికల్లో బ్రిడ్జస్టోన్



వుణె: ప్రపంచవు అతిపెద్ద టైర్ మరియు రబ్బర్ కంపెనీగా పేరును బ్రిడ్జస్టోన్ కార్పొరేషన్ గ్రూప్ భారత అనుబంధ సంస్థ బ్రిడ్జస్టోన్ ఇండియా, పుణె, చక్కన్ ప్లాంట్ల నిమిత్తం 304.3 మిలియన్ అమెరికన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనుంది. వచ్చే ఐదేళ్లలో ఈ నిధులను ఇన్వెస్ట్ చేసి విస్తరణ ప్రణాళికలను అమలు చేయనున్నట్టు సంస్థ ఈడీ కజుతొషి ఒయామా వెల్లడించారు. అధికమైపోతున్న వాహనాల ఉత్పత్తికి అనుగుణంగా పెరిగిపోతున్న టైర్ డిమాండ్‌ను అందుకోవడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు. 2022 నాటికి ఈ రెండు ప్లాంట్ల రోజువారీ ఉత్పాదన 41,000లకు చేరుకోగలదని అంచనా వేస్తున్నట్టు తెలిపారు. శరవేగంతో విస్తరిస్తున్న మార్కెట్లలో ఒకటైన ఇండియా బ్రిడ్జస్టోన్‌కు అత్యంత కీలకమని అన్నారు.

మొబైల్‌తోనే పార్కింగ్ చెక్



బెంగళూరు: రోజురోజుకూ వాహనాల సంఖ్య పెరుగుతున్న వేళ, పనిపై బయటకు వెళ్లినప్పుడు దాన్ని ఎక్కడ పార్క్ చేయాలన్న విషయమై ఎన్నో సమస్యలు ఎదురవుతుంటాయన్న సంగతి తెలిసిందే. ఈ సమస్యను అధిగమించేందుకు బీబీఎంపీ (బృహత్ బెంగుళూరు మహానగర పాలిక) సరికొత్త స్మార్ట్ ఫోన్ యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుతం బెంగళూరులో హాట్ కేక్ గా ఉన్న ఈ యాప్ ద్వారా మీరు వెళ్లాలని భావిస్తున్న ప్రాంతంలో ఎక్కడ పార్కింగ్ సదుపాయం ఉందన్న విషయంతో పాటు, అక్కడ స్థలాన్ని ముందుగా బుక్ చేసుకునే వీలును కూడా కల్పిస్తుంది. పార్కింగ్ ను సరళీకృతం చేయాలని భావిస్తున్న బీబీఎంపీ, బెంగుళూరులోని సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ లో 85 పార్కింగ్ స్థలాలు గుర్తించి, వాటి నిర్వహణ కోసం టెండర్ల ప్రక్రియను చేపట్టింది. సెంట్రల్ పార్కింగ్ సర్వీసెస్, సివిక్ స్మార్ట్ అనే కంపెనీలు ముందుకు రాగా, త్వరలోనే ఓ కంపెనీకి కాంట్రాక్ట్ అప్పగిస్తామని అధికారులు తెలిపారు.

ఇక అత్యాధునిక ఎలక్ట్రానిక్ సెన్సార్ టెక్నాలజీ సాయంతో ఈ పార్కింగ్ లాట్ లు పని చేస్తాయి. ఏ వాహనం ఎప్పుడు వచ్చింది? ఎప్పుడు వెళ్లిపోయింది? ఎంత సేపు ఉంది? తదితర వివరాలు సర్వర్లలో ఎప్పటికప్పుడు నిక్షిప్తం అవుతుంటాయి. ఇక పార్కింగ్ చేసిన తరువాత వాహనం వివరాలను నమోదు చేసి, వెండింగ్ మెషీన్ నుంచి టికెట్ తీసుకోవాల్సి వుంటుంది. తిరిగి వెళ్లేటప్పుడు అదే టికెట్ ను మిషన్ కు చూపితే, ఎంత చెల్లించాలన్న విషయాన్ని వెల్లడిస్తుంది. మూడు కేటగిరీలుగా పార్కింగ్ స్థలాలను గుర్తించామని, గంటకు బైకులకు రూ. 5 నుంచి రూ. 15 వరకూ, కార్లకు రూ. 15 నుంచి రూ. 30 వరకూ ధరలను నిర్ణయించామని అధికారులు తెలిపారు. ఈ యాప్ పూర్తిగా అందుబాటులోకి వస్తే, ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు కొంతవరకైనా తీరుతాయని అంచనా.

కిలోకు రూ.20 పెరిగిన ఉల్లి

న్యూఢిల్లీ: ఉల్లి మళ్లీ కన్నీళ్లు తెప్పిస్తోంది. కిలోకు ఒక్కసారిగా రూ. 20 వరకు పెరిగింది. దీంతో నిన్నమొన్నటి వరకు రూ. 10–15 పలికిన ఉల్లిపాయలు నేడు రూ. 30–35 పలుకుతున్నాయి. తెలంగాణ, కర్ణాటక నుంచి ఉల్లి దిగుమతి కాకపోవడంతో హైదరాబాద్‌లోని మలక్‌పేట మహబూబ్‌మాన్షన్ మార్కెట్లోనే కిలో రూ. 30 పలుకుతోంది. బహిరంగ మార్కెట్లో రూ. 36 వరకు అమ్ముతున్నారు. ఉల్లి పండించే ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ నుంచి కూడా రోజుకు రెండుమూడు లారీలకు మించి లోడు రాకపోవడంతో డిమాండ్ ఒక్కసారిగా పెరిగింది. మరికొన్ని రోజులు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు.

నొవో నార్డిక్స్ ప్రచారకర్తగా అనిల్ కుంబ్లే



న్యూఢిల్లీ: నొవో నార్డిక్స్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ తరపున టైప్ 1 మధుమేహంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లేతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు నొవో నార్డిక్స్ పేర్కొంది. మధుమేహంపై 48 మంది ప్రముఖ ఎండో క్రినాలజిస్టులు, పీడియాట్రిక్ ఎండోక్రినాలజిస్టలు, డయాబెటాలజిస్టులు రచించిన పుస్తకాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంయుక్త కార్యదర్శి నవదీప్ నిర్వా ఆవిష్కరించగా, అనిల్ కుంబ్లే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమ,లో చేంజింగ్ డయామెట్స్ చైర్ పర్సన్ డాక్టర్ పీ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

20 ఎంపీ సెల్ఫీ కెమెరాతో జియోనీ స్మార్ట్ ఫోన్



హైదరాబాద్: సెల్ఫీ ప్రియుల కోసం ప్రముఖ స్మార్ట్ ఫోన్ తయారీ సంస్థ జియోనీ 20 మెగాపిక్సెల్ ముందు కెమెరాతో స్మార్ట్ ఫోన్‌ను విడుదల చేసింది. జియోనీ ఏ1 లైట్ పేరుతో మార్కెట్‌లో విడుదలైన ఈ స్మార్ట్‌ఫోన్ 4000 ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యంతో పని చేస్తుంది. రూ. 14,999కి లభ్యం కానున్న ఈ స్మార్ట్‌ఫోన్‌ను నేటి నుంచి అన్ని రిటెల్ స్టోర్లలో కొనుగోలు చేయవచ్చని సంస్థ డైరెక్టర్ అలోక్ శ్రీవాత్సవ ఓ ప్రకటనలో వెల్లడించారు. 5.3 అంగుళాల డిస్‌ప్లే, ఆండ్రాయిడ్ 7.0 నోగట్ ఆపరేటింగ్ సిస్టమ్, 1.3 గిగాహెడ్జ్ ప్రాసెసర్, 3 జీబీ ర్యామ్, 32 జీబీ ఇంటర్నల్ మెమొరీ, 13 మెగాపిక్సెల్ వెనుక కెమెరా, 20 మెగాపిక్సెల్ ముందు కెమెరా సదుపాయాలు ఉన్నాయని తెలిపారు.

కాపు మహిళకు మేయర్ పదవి

కాకినాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : కాకినాడ నగరపాలక సంస్థ మేయర్ పదవిని కాపు మహిళకు కేటాయిస్తామని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, జడ్పీచైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, పిల్లి అనంతలక్ష్మి తదితరులతో కలిసి రాజప్ప విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మేయర్ పదవిని ఓసీ జనరల్‌కు కేటాయించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని, అయితే అభ్యర్థిని పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందన్నారు. అలాగే కార్పొరేటర్లుగా పోటీచేసే అభ్యర్థుల ఎంపికకు సంబంధించి రూపొందించిన ప్రాథమిక జాబితాను అధిష్ఠానానికి పంపినట్లు రాజప్ప తెలిపారు. ప్రతి డివిజన్‌లోనూ బలమైన అభ్యర్థులను నిలిపేందుకు పూర్తి కసరత్తుచేసినట్లు, అలాగే నగరపాలక సంస్థ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీతో పొత్తు ఉంటుందని రాజప్ప వెల్లడించారు. ఇరుపార్టీల నాయకులు కూర్చుని సీట్ల సర్దుబాటు చేసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుంకర తిరుమలకుమార్, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు కటకంశెట్టి బాబి, బోళ్ల కృష్ణమోహన్, మందాల గంగసూర్యనారాయణ, జహీరుద్దీన్ జిలానీ తదితరులు పాల్గొన్నారు.



కాకినాడ కార్పొరేషన్‌పై కన్ను

- మేయర్ పదవిని కాపులకు కేటాయిస్తున్నట్లు పార్టీ నేతల ప్రకటన
- కాకినాడ నగరపాలక ఎన్నికల్లో ఊపందుకుంటున్న నామినేషన్లు
- కార్పొరేటర్ అభ్యర్థులపై కసరత్తు షురూ
- మంగళవారం 10 మంది నామినేషన్లు దాఖలు
- అభ్యర్థుల ఖరారులో అధికార పార్టీ నిమగ్నం
- వైకాపాలో ఆశావహుల అత్యుత్సాహంతో గందరగోళం

కాకినాడ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : అధికార, ప్రతిపక్ష పార్టీలు కాకినాడ కార్పొరేషన్‌పై కన్నేశాయి. వచ్చే ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ ఎన్నికలు ఇరు పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. పార్టీల అగ్రనేతలు కాకినాడలో మకాం వేసి ఎప్పటికప్పుడు వ్యూహాల్లో నిమగ్నమయ్యారు. అత్యధిక జనాభా ఉన్న కాపు కులస్థులకే మేయర్ సీటును కట్టబెట్టే యోచనలో ఇరుపార్టీలూ ఉన్నాయి. ప్రస్తుతం మేయర్‌గా ఉన్న మహిళ కూడా కాపు సామాజిక వర్గానికి చెందిన వారే కావడంతో అదే వర్గానికి చెందిన వారిని మేయర్ అభ్యర్థిగా నిలబెట్టాలని యోచిస్తున్నారు.

కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలకు నామినేషన్లు ఊపందుకున్నాయి. తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల ఎంపికలో నిమగ్నమై ఉండగా, వైకాపా తరఫున కొందరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మంగళవారం 10 నామినేషన్లు దాఖలయ్యాయి. వారిలో వైకాపా తరఫున ఏడుగురు, తెలుగుదేశం పార్టీ నుంచి ఒకరు, ఇద్దరు స్వతంత్రులు ఉన్నారు. తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేయనున్న అభ్యర్థుల జాబితా ఇంకా ఖరారు కాలేదు. దీంతో పార్టీ అభ్యర్థులందరితో ఈనెల 10వ తేదీన నామినేషన్లు వేయించేందుకు నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. భాజపా, కాంగ్రెస్ పార్టీల నుంచి ఆశావహులు నామినేషన్ల దాఖలుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మరోవైపు నగర మేయర్ పదవిని తెదేపా తరఫున కాపు సామాజిక వర్గానికి కేటాయించాలని పార్టీ నాయకత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని మంగళవారం కాకినాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలోనే ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ప్రకటించారు. మేయర్ అభ్యర్థి ఎవరన్నది పార్టీ అధిష్ఠానం ప్రకటిస్తుందని ఆయన తెలిపారు. పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న వారికే అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారు. మరోవైపు తెదేపా తరఫున కార్పొరేటర్ల పదవులకు పోటీ చేయనున్న అభ్యర్థుల ఎంపికపై నేతలు కసరత్తు చేస్తున్నారు. కాకినాడ అర్బన్ పరిధిలో 42 డివిజన్లకు 38 చోట్ల అభ్యర్థుల ఎంపిక పూర్తయిందని నగర ఎమ్మెల్యే కొండబాబు తెలిపారు. ఇంకా నాలుగు డివిజన్లకు సంబంధించి అభ్యర్థుల ఎంపికను పూర్తిచేసి మంగళవారం రాత్రికి జాబితాను ముఖ్యమంత్రికి పంపుతామని చెప్పారు. కాకినాడ గ్రామీణ నియోజకవర్గం పరిధిలోని డివిజన్లకు సంబంధించి అభ్యర్థుల ఎంపికపై కొన్ని డివిజన్లలో ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. 49వ డివిజన్ విషయంలో పార్టీలో రెండు వర్గాల నేతలు తమకు అవకాశం ఇవ్వాలని పట్టుబట్టడంతో దీనిపై నిర్ణయంలో మంత్రులు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామీణం పరిధిలోని 6 డివిజన్లకు మొత్తం 20 మంది ఆశావహులతో జాబితాను సిద్ధం చేశారు.

వైకాపాలో మొదలైన హడావుడి...

నగర పాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి వైకాపాలో కొంత గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. పలు డివిజన్లలో ఆశావహులు తమ అభ్యర్థిత్వాలు ఖరారు కాక ముందే నామినేషన్లు దాఖలు చేస్తుండడంతో పార్టీ నాయకుల్లో అయోమయ పరిస్థితి నెలకొంది. ముందస్తుగా నామినేషన్లు వేయడం ద్వారా తమ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసుకోవడం లక్ష్యంగా కొందరు అట్టహాసంగా నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. వీరిలో పార్టీ తరఫున బీఫారం ఎవరికి ఇవ్వాలన్నది నాయకులకు తలనొప్పిగా పరిణమించింది. పార్టీ తరఫున పోటీ చేయనున్న అభ్యర్థుల ఎంపిక విషయంలో నాయకత్వం వేచిచూసే ధోరణితో ఉంది.

పొత్తుపై ఖరారు చేయని బీజేపీ...

నగరపాలక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో కలిసి బీజేపీ పోటీ చేసి విజయం సాధిస్తుందని ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ సోము వీర్రాజు పేర్కొన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతో పొత్తు ద్వారా ఎన్ని స్థానాల్లో పోటీ చేస్తామనేది నిర్ణయిస్తామన్నారు. మరోవైపు వామపక్ష పార్టీలు కూడా ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి. ఈ ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థులను బరిలోకి దింపాలని సీపీఎం, సీపీఐ నాయకులు నిర్ణయించారు. ఇరు పార్టీలు రెండేసి డివిజన్లలో పోటీ చేస్తాయని సీపీఎం నగర కార్యదర్శి పలివెల వీరబాబు తెలిపారు. స్వతంత్ర అభ్యర్థుల్లో సమర్థులు ఉంటే వారికి వామపక్షాల తరపు న మద్దతు తెలుపుతామని చెప్పారు.

పాగాకు వైకాపా కసరత్తు...

కాకినాడ కార్పొరేషన్‌లో పాగా వేయాలని వైసీపీ నేతలు కసిగా పని చేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై నామినేషన్ల ప్రక్రియకు ముందే ఆ పార్టీ అధిష్ఠానం ఎన్నికలపై సీరియస్‌గా దృష్టిసారించింది. ఇందులో భాగంగా వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి, మరో ముఖ్య నేత బొత్స సత్యనారాయణ ఇటీవల కాకినాడలో ఎన్నికల వ్యూహాలపై అంతర్గత సమావేశం నిర్వహించారు. టీడీపీని ధీటుగా ఎదుర్కొనేందుకు వ్యూహరచన చేశారు. నామినేషన్ల ప్రక్రియకు ఒకరోజు ముందే టీడీపీకి చెందిన ఇద్దరు మాజీ కార్పొరేటర్లను వైసీపీలోకి తీసుకువెళ్లారు. ఇంకా బయటకు కన్పించని రహస్య వ్యూహాలు అనేకం రూపొందించుకున్నారు. ఈ విషయంలో అధికార టీడీపీ బాగా వెనుకబడిందనే చెప్పాలి. ఏ వ్యూహాలూ లేకుండానే తాము 34 డివిజన్లలో గెలిచేస్తామంటూ ఆర్భాటంగా ఆ పార్టీ నాయకులు ప్రకటనలు చేస్తున్నారు.

మేయర్ అభ్యర్థి కోసం వేట...

వైసీపీ మేయర్ అభ్యర్థిని ఎన్నికలకు ముందే దాదాపు ఖరారు చేశారు. టీడీపీ మాత్రం ఇంకా వెదుకులాటలోనే ఉంది. సామాజికవర్గ సమీకరణలను అంచనాలు వేసుకునే పనిలోనే టీడీపీ నేతలు కాలయాపన చేస్తున్నారు. కాకినాడ సిటీలో ప్రభావిత వర్గాలు, కీలకమైన నాయకులు తదితర అంశాలపై జాబితా రూపొందించే పనిలో ఆ పార్టీ నేతలు ఉన్నారు. ఆర్థికంగా, సామాజికంగా ఉన్న పట్టు తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని మేయర్ అభ్యర్థిని ఎంపిక చేయడానికి ఆ పార్టీ కసరత్తు చేస్తున్నట్టు కన్పిస్తోంది.

కీలక పోస్టుల్లో కాపు నేతలు...

రాజమహేంద్రవరం మేయర్‌గా కాపు సామాజికవర్గానికి చెందిన మహిళ ఉన్నారు. ఈ అంశాన్ని కూడా పార్టీ పరిగణలోకి తీసుకుని ఇక్కడ ఏ సామాజికవర్గం వారికి అవకాశం ఇవ్వాలన్న అంశంపై బేరీజు వేసుకుంటున్నారు. తుని, పిఠాపురం, అమలాపురం మున్సిపల్ చైర్మన్లు కూడా కాపు సామాజికవర్గం నుంచే ఉన్నారు. జిల్లా నుంచి కాపు సామాజికవర్గం కోటాలో ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప, జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్, డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజా, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, లోక్‌సభలో టీడీపీపక్ష నేతగా తోట నరసింహం ఉన్నారు. ఇటీవల చిక్కాల రామచంద్రరావుకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. గతంలో కాంగ్రెస్ నుంచి కాకినాడ సిటీలో రెండు శాతం ఓట్లు కూడా లేని సామాజికవర్గం నుంచి ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డికి వైఎస్ టికెట్ ఇచ్చి గెలిపించుకున్నారు. ఇలాంటి సంఘటలన్నీ ఇపుడు రాజకీయంగా చర్చకు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో టీడీపీ మేయర్ అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేస్తారోనని పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది.

కార్పొరేటర్ అభ్యర్థులకై కసరత్తు...


కార్పొరేషన్ పరిధిలోని 48 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం కార్పొరేటర్ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలైంది. వైసీపీ ఇప్పటికే 30 వార్డులకుపైగా అభ్యర్థుల జాబితా రూపొందించుకున్నట్టు సమాచారం. ఈ విషయంలో టీడీపీ బాగా వెనుకబడిందనే చెప్పాలి. అచితుచి అడుగేసే ధోరణితో వ్యవహరించడం వల్ల టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థుల ఎంపికలోనూ తాత్సారం చేస్తోంది. నామినేషన్ల ప్రక్రియ మొదలైనా అభ్యర్థుల ఎంపికలో జాప్యంపై టీడీపీ కేడర్ నుంచే విమర్శలు వినిపిస్తున్నాయి. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలలో పార్టీ ఇన్‌చార్జిగా ఎవరికి బాధ్యతలు అప్పగిస్తారనే దానిపైనా టీడీపీలో త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. అప్పటివరకు పూర్తిస్థాయి స్పష్టత వచ్చే అవకాశం కనిపించట్లేదు. మరోవైపు నగర పాలక ఎన్నికలపై ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ప్రత్యేక దృష్టి సారించారు.



రంగంలోకి దిగిన మంత్రి యనమల...

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికలపై దృష్టిని కేంద్రీకరించారు. టీడీపీకి ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మంగా మారనున్నాయి. కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికలు జరిగి దాదాపు 12 సంవత్సరాలు కావస్తోంది. టీడీపీ గత రెండు దఫాలుగా కాకినాడలో పాగా వేయలేకపోయింది. కోర్టు తీర్పుతో ఈ ఎన్నికలు జరగనున్నాయి. అయితే పూర్తిస్థాయిలో ఎన్నికలు జరుగుతాయనే విషయంలో ఇంకా సందేహాలు తొలగిపోలేదు. ప్రస్తుతం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసిన దృష్ట్యా అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల రణరంగంలోకి దిగుతున్నాయి. ప్రణాళికాబద్ధంగా అధికార టీడీపీ కూడా అన్ని విధాలా ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో కాకినాడ నగర పాలక సంస్థను టీడీపీ కైవసం చేసుకోవాలని సీఎం చంద్రబాబు జిల్లా పర్యటనలో అటు మంత్రులకు, ఇటు పార్టీ నేతలకు దిశానిర్దేశం చేసినట్టు సమాచారం. దీంతో సీనియర్ నేత, ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి కిమిడి కళావెంకట్రావు సమక్షంలో జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగిన ముఖ్యుల సమావేశంలో యనమల పూర్తి విశ్లేషణలకు దిగినట్టు సమాచారం. ఈ సమావేశానికి టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, పిల్లి అనంతలక్ష్మి, దాట్ల బుచ్చిబాబు, వరుపుల సుబ్బారావు, అయితాబత్తుల ఆనందరావు, పార్టీ కార్యాలయ సమన్వయ కార్యదర్శి మందాల గంగసూర్యనారాయణ పాల్గొని నగర పాలక సంస్థ ఎన్నికల్లో టీడీపీ విజయావకాశాలపై చర్చించారు. మేయర్ అభ్యర్థి ఎవరనేది అనే దానిపైనా, గత ఎన్నికల్లో నగర పాలక సంస్థకు సంబంధించి టీడీపీకి వచ్చిన ఓట్ల సంఖ్య, డివిజన్ల వారీగా పార్టీ ఓటర్లు, సామాజిక ఓటర్ల సంఖ్య, ప్రభుత్వపరంగా అమలు జరుగుతున్న సంక్షేమ పథకాల అమలుతీరు, పింఛన్ల మంజూరు, నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలు, పార్టీ శ్రేణుల సమర్థ నాయకత్వం తదితర అంశాలు చర్చకు వచ్చినట్టు తెలిసింది. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో జనం సంతృప్తికరంగా ఉన్నారన్న సంకేతాలు న్నాయని, డివిజన్లలో సమర్థ నాయకులను కార్పొరేటర్లుగా పోటీకి దింపితే విజయావకాశాలు మరింత తేలికవుతాయని యనమల చెప్పినట్లు సమాచారం.

'ప్రజలే ముందు' కార్యక్రమంలో అధికారులు పాల్గొనాలి



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజలే ముందు కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు అందరూ పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు బుధ వారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరి ంత చేరువ చేయడానికి ప్రజలే ముం దు కార్యక్రమం రూపకల్పన చేశా మని చెప్పారు. కేటగిరీలవారీగా అధి కారులు గ్రామాలకు వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరు పరిశీలించాలని ఆదే శించారు. పర్యటన వివరాలను ఉన్నతాధికారులకు అందించాలని ఆదేశం చారు. ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు నెలలో రెండు రోజులు గ్రామాల్లో పర్యటించాలని చంద్రబాబు ఆదేశించారు. జిల్లాల్లో నెలలో ఏడు రోజులు హెచ్‌వోడీలు, కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులు వారం లో మూడు రోజులు గ్రామాలను సందర్శించాలని ప్రభుత్వం ఆదేశించింది.

ఏపీ ప్రభుత్వ సెక్టార్ ఉద్యోగులకు శుభవార్త



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్:ఏపీ ప్రభుత్వ సెక్టార్ ఉద్యోగులకు సుప్రీంకోర్టులో ఊరట లభించిం ది. షెడ్యూల్ 9, 10 సంస్థల ఉద్యోగులకు 60 ఏళ్లకు పదవీ విరమణ అవకాశం కల్పిస్తూ సుప్రీం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ మధ్యకాలంలో 60 ఏళ్ల వయస్సు నిండి రిటైరైన ఉద్యోగులకు సర్వీసు ప్రయోజనాలను కల్పించాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. 58 ఏళ్లకే రిటైర్డ్ అయి 60ఏళ్లు నిండని ఉద్యోగులను సర్వీసులోకి తీసుకోవాలని, సర్వీసులో ఉన్నవారిని 60 ఏళ్ల వరకు కొనసాగించాలని సుప్రీం తీర్పునిచ్చింది. సుప్రీంకోర్టు తీర్పుతో 150 సంస్థల ఉద్యోగులు ప్రయోజనం పొందనున్నారు. తీర్పుపై ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

మొదటి పేజీ తరువాయి

అరకు అభివృద్ధికి రూ.5వేల కోట్లు

వెల్లడించారు. కాఫీ, మిరియాల పంటల ద్వారా మంచి ఆదాయ వచ్చేందుకు అవకాశాలున్నాయన్నారు. ప్రకృతి సేద్యాన్ని బాగా విస్తరించేందుకు ఈ ప్రాంతంలో అవకాశాలున్నాయన్నారు. ఆర్గానిక్ ఆహార పదార్థాలకు ఎంతో ఆదరణ్ ఉందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుంటే ఆర్థికంగా గిరిజనులు బలపడేందుకు అవకాశం ఉందన్న సీఎం రూ.10వేల కనీస ఆదాయాన్ని కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ఎవరెస్టు ఎక్కడం గర్వకారణం...

విద్యార్థులు చదువు, క్రీడలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అన్నారు. గిరిజన విద్యార్థులు ఎవరెస్టు ఎక్కడం ఎంతో గర్వకారన మన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలకు విద్యార్థులను పంపాలని తల్లిదండ్రుల కు సూచించారు. అరకును మెడికల్ అండ్ హెల్త్ హబ్ గా తయారు చేస్తామన్నారు. అనారోగ్యం బారిన పడిన వారు ఈ ప్రాంతంలో నాలుగు రోజులు ఉంటే కోలుకునే అవకాశం ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వ కృషి అభినందనీయం...గవర్నర్ నరసింహన్

అరకు బ్రాండ్ ఇమేజ్ పెంచే దిశగా ప్రభుత్వం చేస్తున్న కృషిని గవర్నర్ నరసిం హన్ అభినందించారు. అరకులో నేచర్ క్యూర్ సెంటర్ ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం తనకెం తో సంతోషంగా ఉందన్నారు. అరకుకు నవ్య అరకు అని పేరు పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నక్కా ఆనందబాబు, అయ్యన్న పాత్రుడు, గంటా శ్రీనివాసరావు, జడ్పీ ఛైర్ పర్సన్ లాలం భవానీ స్థానిక ఎమ్మె ల్యే సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సోమ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రూపాయి వచ్చేది కాదు

విజ్ఞప్తిచేశారు. నంద్యాల ఉపఎన్నిక సందర్భంగా శిల్పా మోహన్ రెడ్డితో కలిసి ఆయన కానాలలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ "ఇవాళ జరిగేది ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న ఉప ఎన్నిక. మీరందరూ ధర్మంవైపు నిలబడి ఓటు వేయండి. నంద్యాలను నా గుండె ల్లో పెట్టుకుంటా. రాబోయే రోజుల్లో మన నవరత్నాల పథకాలు ప్రతి ఇంటికి చేరాలి. ఆ నవరత్నాలు ప్రతి ఇంటికి చేరితే, పేదవాడు అనేవాడు ఉండడు. విలువలతో కూడిన రాజకీయం చేయడమే నాకు తెలుసు. నవరత్నాలతో మీ అందరి జీవితాలలో వెలుగులు నింపుతా. దేవుడి దయ, మీ ఆశీస్సులు నాకు న్నాయి. చంద్రబాబులా నా దగ్గర డబ్బులు లేవు. ఆయనలా నా దగ్గర ముఖ్య మంత్రి పదవి లేదు. చంద్రబాబులా నా దగ్గర పోలీసుల బలం లేదు. లేనిది ఉన్నట్లుగా, ఉన్నది లేనట్లుగా చూపే ఛానళ్లు, పేపర్లు నా దగ్గర లేవు. అధికారం కోసం దిగజారే మనస్థత్వం నాది కాదు. నాకున్న ఆస్తి నాన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు. మీ జగన్ అబద్ధం ఆడడు. మోసం చేయడు. మాట మీద నిలబడే విశ్వసనీయతే నా ఆస్తి. మూడున్నరేళ్లుగా దోచుకున్న అవినీతి సొమ్ము ను పంచే కార్యక్రమం చంద్రబాబు చేపట్టారు. ట్రాక్టర్లు పంచుతున్నారు. కుట్టు మిషన్లు ఇస్తారంట. ఓటుకు ఐదువేలు కూడా పంచుతారంట. ఆ డబ్బుఅంతా ఎక్కడ నుంచి వచ్చింది. ఆరున్నర కోట్ల ప్రజలకు చెందిన మూడున్నర లక్షల కోట్లను చంద్రబాబు దోచుకున్నారు. అంటే ఒక్కొక్కరి నుంచి రూ.60వేలు దోపి డీ చేశారు. అందులోంచి ఓటుకు రూ.5వేలు పంచుతారట. పాపానికి ఓటు వేయమని ఏ దేవుడు చెప్పడు. దెయ్యాలు మాత్రమే అలా చెబుతాయి. చంద్ర బాబు రూ.5వేలు ఇస్తే దర్మాన్ని తలచుకోండి. లౌక్యంగా ఓటేయండి, చంద్ర బాబు, మంత్రులు ఎప్పుడైనా నంద్యాల వచ్చారా ఇక్కడ ఉప ఎన్నిక జరుగుతుం ది కాబట్టి ఇవ్వాళ చంద్రబాబు, మంత్రులు ఇక్కడే తిష్ట వేశారు. చుట్టుపక్కల నియోజకవర్గాల ప్రజలు మా ఎమ్మెల్యేలు ఎప్పుడు పోతారా అని చూస్తున్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో చంద్రబాబు కర్నూలు వేదికగా ఎన్నో హామీలు ఇచ్చారు. ఒక్క హామీ అయినా అమలు చేశారా, ఇప్పుడు నంద్యాల ఉప ఎన్నిక కాబట్టి మళ్లీ టేపు రికార్డు ఆన్ చేశారు. అబద్ధాలు చెబుతున్నారు. ఇవాళ జరిగేది ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న ఉప ఎన్నిక. మీరందరూ ధర్మం వైపు నిలబడి ఓటు వేయండి." అని జగన్ పిలుపునిచ్చారు

నవ్యాంధ్రలో 100 మోడల్ పోలీస్ స్టేషన్లు

ఏపీ డీజీపీ నండూరి సాంబశివరావు



విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్రంలో 100 మోడల్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు ఆంధ్రప్రదేశ్ డీజీపీ నండూరి సాంబశివరావు తెలిపారు. ఇప్పటికే 40 అందుబాటులోకి వచ్చాయన్నారు. నక్సల్ కార్యకలాపాలు రాష్ట్రంలో లేవన్నారు. పోలీసు వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నట్టు సాంబశివరావు తెలిపారు. ఏపీ పోలీస్ హెడ్ క్వార్టర్‌ను ఈనెల 16న సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. సీఐడీ, డీజీపీ కార్యాలయాలన్నీ ఈ హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండబోతున్నాయని తెలిపారు. ఒక్క న్యాయ విభాగం మినహా హైదరాబాద్ నుంచి పోలీస్ కార్యాలయాలన్నీ 16నుంచి రాజధానికి తరలి వస్తాయని తెలిపారు. ఏపీ పోలీస్ హెడ్ క్వార్టర్‌ను లక్షా పదివేల చదరపు అడుగుల్లో మంగళగిరి సమీపంలో అత్యంత ఆధునాతనంగా నిర్మించారు.

హత్య చేసి రక్తంతో మరొకరి పేరు రాసి 10 లక్షలు కాజేసిన డ్రైవర్

వారణాసి : ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఓ వ్యక్తిని హత్య చేసిన నిందితుడు అనంతరం అతడి రక్తంతో గోడపై మరొకరి పేరు రాసి పరారయ్యాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఎట్టకేలకు నిందితుడిని అరెస్టు చేసి వివరాలు వెల్లడించారు. వారణాసిలో అశోక్ గుప్తా అనే వ్యక్తి ఓ ప్రయివేట్ కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నాడని, గత నెల తాను పని చేస్తున్న ఆఫీసులోనే ఆయన దారుణ హత్యకు గురయ్యాడని తెలిపారు. హత్య జరిగిన సమయంలో కంపెనీ లాకర్ నుంచి రూ. 10 లక్షలు మాయమయ్యాయని తోటి సిబ్బంది తమకు



తెలిపినట్లు పోలీసులు చెప్పారు. ఘటన స్థలిలో గోడపైన రక్తంతో వికాస్ అనే పేరును గుర్తించినట్లు చెప్పారు. అయితే, అశోక్‌కు వికాస్ అనే పేరు గల స్నేహితులు ఎవ్వరూ లేరని తెలిసిందని అన్నారు. కంపెనీలో పని చేసే సిబ్బందిపై అనుమానం వ్యక్తం చేసి, వారి పూర్తి వివరాలు, ఫోన్ నంబర్‌ను తమ చేతితో రాసి ఇవ్వాలని సూచించామని పోలీసులు తెలియజేశారు. దీనితో కంపెనీలో డ్రైవర్‌గా పని చేస్తున్న గౌతమ్ కుమార్ గౌర్ అనే వ్యక్తి చేతిరాత హత్యకు గురయిన వ్యక్తి రక్తంతో గోడపై రాసిన రాతతో సరిపోయిందని పోలీసు లు తేల్చారు. గౌతమ్ విచారణలో నేరాన్ని ఒప్పుకున్నాడని అన్నారు. ఎవరికీ అనుమానం రాకుండా గోడపై వికాస్ అనే పేరును రాసి కేసును తప్పుదోవ పట్టించాలనుకున్నట్లు నిందితుడు చెప్పినట్లు పోలీసులు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

ఎలాంటి సవాళ్లకైనా సిద్ధం

సమగ్రతను దెబ్బ తీసినట్టేనని, ఇప్పుడు చర్చలకు తాము అంగీకరిస్తే, దేశ ప్రజలు తమను అసమర్థులుగా భావిస్తారని చైనా విదేశాంగ శాఖ అధికారిణి వాంగ్ వెన్లీ అన్నారు. చైనాలోని భారత విలేకరుల బృందంతో సమావేశమైన ఆమె భారత్ సైన్యం వెనక్కు మళ్లేంత వరకూ చర్చలకు అవకాశాలు లేవని స్పష్టం చేశారు. రెండు దేశాల చైనా దళాలూ ఒకేసారి డోక్లామ్ నుంచి తిరుగు ప్రయాణం కావాలన్న భారత ప్రతిపాదన తమకు సమ్మతం కాదని చెప్పిన ఆమె ఉత్తరాఖండ్‌లోని కాలాపానీ ప్రాంతానికి లేదా కాశ్మీర్‌లోకి తమ సైనికులు చొరబడితే, ఇండియా ఏం చేయగలుగుతుందని ప్రశ్నించారు. ఇక ఇండియాతో యుద్ధానికి చైనా సన్నాహకాలు చేస్తోందా అన్న ప్రశ్నకు, భారత వైఖరిని బట్టి దానిపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఉద్రిక్తతలు చోటు చేసుకున్న డోక్లామ్ ప్రాంతం చైనాకు చెందినదేనని స్వయంగా భూటాన్ ఒప్పుకుందని, తమ భూ భాగంలోకి భారత సైన్యం చొచ్చుకువచ్చిందని ఆరోపించారు. మూడు దేశాల సరిహద్దు ప్రాంతం అయినంత మాత్రాన తాము రహదారిని నిర్మిస్తుంటే అడ్డు తగిలే హక్కు భారత్‌కు లేదని అన్నారు.

భారత్, చైనా మధ్య వివాదాస్పదంగా మారిన డోక్లామ్ సరిహద్దు ప్రాంతంలో మోహరించిన చైనా బలగాలను సమర్థంగా ఎదుర్కోవాలంటే ఇంకా రూ. 20 వేల కోట్ల రూపాయలు కావాలని రక్షణ మంత్రిత్వశాఖ కేంద్రాన్ని కోరింది. భద్రతా బలగాలను ఆధునికీకరించడంతో పాటు వారికి రోజువారీ సౌకర్యాలు కల్పించడానికి అదనపు నిధులు అవసరమని రక్షణ శాఖ సూచించింది. ఈ విషయమై రక్షణ శాఖ కార్యదర్శి సంజయ్ మిత్రా ఆర్థిక శాఖ కార్యదర్శితో సమావేశమైనట్లు తెలుస్తోంది. 2017-18 బడ్జెట్‌లో కేంద్రం రక్షణ శాఖకు రూ. 2.74 లక్షల కోట్లు కేటాయించింది. ఇందులో రూ. 1,72,774 కోట్లు సైనికుల రోజువారీ ఖర్చులు, జీతాల కోసం కేటాయించగా, రూ. 86,488 కోట్లను ఆయుధాల ఆధునికీకరణ కోసం కేటాయించింది. గత నెలన్నర రోజులుగా సాగుతున్న డోక్లామ్ వివాదం కారణంగా బడ్జెట్ నిధులు తగ్గిపోవడం వల్ల అదనపు నిధి కోసం రక్షణ శాఖ ప్రయత్నిస్తోంది.

రెచ్చిపోతే అంతు చూస్తా

చూస్తూ ఊరుకోబోయేది లేదని హెచ్చరించారు. ట్రంప్ తాజా వ్యాఖ్యలతో రెండు దేశాల మధ్య కమ్ముకున్న యుద్ధ మేఘాలు మరింతగా విస్తరించినట్లు అయిందని రాజకీయ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. అమెరికాకు చెందిన ఓ ద్వీపంపై అణు బాంబు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఉత్తర కొరియా అధికారికంగా ప్రకటించి సంచలనం రేపింది. పసిఫిక్ మహా సము ద్రంలోని అమెరికా అధీనంలో ఉన్న గువాం ద్వీపం తమకు 2,128 మైళ్ల దూరంలో ఉందని, ఆ ద్వీపాన్ని సర్వ నాశనం చేసి చూపిస్తామని ఉత్తర కొరి యా అధికార ప్రతినిధి ఒకరు మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ఈ ఐలాండ్ తీరంలో యుఎస్‌కు చెందిన సబ్‌మెరైన్ల స్క్వాడ్రన్, ఒక ఎయిర్ బేస్, కోస్ట్ గార్డు గ్రూపులు ఉన్నాయని, ఒకవేళ గువాంపై దాడిని అమెరికా అడు కుంటే, తమ తరువాతి టార్గెట్ ఆ దేశ ప్రధాన భూభాగమే అవుతుందని హెచ్చరించారు. తమ ప్లాన్‌కు అధినేత నుంచి ఆమోదం లభించిన వెంటనే ప్రప ంచ పటం నుంచి గువాం కనిపించకుండా పోతుందని అన్నారు. కాగా, మంగళ వారం మీడియాతో మాట్లాడిన ట్రంప్ ఉత్తర కొరియాపై విరుచుకుపడుతూ, తమను ఉద్దేశించి మాట్లాడడం మంచిది కాదని హెచ్చరించిన సంగతి తెలిసి ందే. దానికి ప్రతిగానే ఉత్తర కొరియా ఈ వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం.

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి

1942 నుంచి 1947 మధ్య యువత స్వాతంత్ర్యం కోసం ఎలా ఉద్యమించిందో 2017 నుంచి 2022 వరకూ అదే స్ఫూర్తిని చూపించి దేశాభివృద్ధికి యువత కృషి చేసి, ఇప్పుడు కంటున్న కలలను నిజం చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. 2022 నాటికి ఇండియాను అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్న తన కోరికను నెరవేర్చేందుకు, తనతో పాటు ముందడుగు వేయాలని నరేంద్ర మోడీ కోరారు. ఈ ప్రయాణంలో జీఎస్టీ అమలు నుంచి తాము తీసుకువచ్చిన ఎన్నో సంస్కరణలు తోడుగా నిలుస్తాయని తెలిపారు.

మనమెంతో అదృష్టవంతులం : లోక్ సభలో ప్రధాని స్ఫూర్తిదాయక ప్రసంగం

ఎంతో అదృష్టవంతులం కాబట్టే నూట పాతిక కోట్ల మంది ప్రజలకు ప్రతినిధులుగా పవిత్రమైన పార్లమెంట్‌లో కూర్చుని ఉన్నామని, వారి సమస్యలను పరిష్కరించడంలో చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రధాని వ్యాఖ్యానించారు. బుధవారం ఉదయం లోక్ సభను ఉద్దేశించి ప్రసంగించిన మోడీ స్వాతంత్ర్య ఉద్యమాన్ని, ఉద్యమ నేతలను స్మరించుకున్నారు. క్విట్ ఇండియా ఉద్యమం మొదలై 75 సంవత్సరాలు గడిచా యని గుర్తు చేసిన ప్రధాని ఈ సందర్భంగా పలు కార్యక్రమాలను నిర్వహిం చనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ సహా ఎందరో మహా పురుషులు జైలు జీవితం గడిపారని అన్నారు. భారత స్వాతంత్ర్య పోరా టం క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమైన తరువాత అంతగా ఉధృ తమవుతుందని బ్రిటీష్ వారు కూడా ఊహించలేదని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు ఏక తాటిపైకి రాగా, వారిని ముందుండి నడిపించిన ప్రతి ఒక్కరూ ఆదర్శనీయులేనని కొనియాడారు. గాంధీ పిలుపు చిన్నా, పెద్దలను ఏకం చేసిం దని అన్నారు. జీవితంలో జరిగిన మంచి పరిణాలను ప్రతి ఒక్కరూ స్మరిం చుకోవాలని, అటువంటివే మళ్లీ మళ్లీ జరగాలని కోరుకోవాలని అన్నారు. తన జీవితంలో ఇప్పటికీ ఇంకా తృప్తి పొందలేదని, ఈ విషయంలో గాంధీ చూపిన 'కరేంగే యా మరేంగే' (సాధిద్దాం లేదా మరణిద్దాం) బాట తనకు ఆదర్శమని అన్నారు. మోడీ ప్రసంగం స్ఫూర్తిమంతంగా సాగగా, ఆసాంతం బీజేపీ ఎంపీలు చప్పట్లతో హర్షధ్వానాలు చేశారు.


ఎందరినో నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందడుగు వేస్తో ందని, ఓ ప్రధానిగా ఇది తనకు గర్వకారణమని తెలి పారు. జీవన గమనంలో మంచి జీతం తీసుకునే ఉద్యో గం చేసేందుకు బదులుగా ఉద్యోగాలను సృష్టించే పను లను యువత చేపట్టాలని ప్రధాని పిలుపు ఇచ్చారు. యువతలో చట్టాల అతిక్రమణ పట్ల అవగాహన పెరిగి ందని, సమాజంలోనూ చట్ట నిబంధనలను పాటించడం పెరుగుతోందని ఇది శుభ పరిణామమని తెలిపారు. వి ంగతా విభాగాల మాదిరిగానే రాజకీయాల్లోకి వచ్చేందు కు కూడా యువత ఆసక్తి చూపాలని మోడీ కోరారు. భరత మాత ముద్దుబిడ్డలు ఇప్పుడు ఎన్నో దేశాల్లో రాణిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. దేశ ప్రజలంతా కలసికట్టుగా నడిస్తే, భారతావని కంటున్న కలలు సాకారం కావడం పెద్ద కష్టమేమీ కాదని అన్నారు.



మెగా టెంట్ డెకరేటర్స్ సదస్సును ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: నేడు మెగా టెంట్ డెకరేటర్స్ సదస్సును తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ ప్రారంభించనున్నట్లు తెలంగాణ టెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ మోహన్ సేత్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి మనోహర్ లాల్ గులాటీ, అనిల్‌రావు, అబ్దుల్ రెహ్మాన్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. నేటి నుంచి మూడు రోజుల పాటు 16వ ఆల్ ఇండియా టెంట్ డెకరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సదస్సులు రామోజీ ఫిలిం సిటీ (ఆర్ఎఫ్‌సీ)లోని ప్రిన్సెస్ స్ట్రీట్ హాల్‌లో జరుగనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో పరిశ్రమ ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించనున్నారు. దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి దాదాపు 1200 మంది డెలిగేట్లు ఈ సదస్సుకు హాజరవుతారని ఆయన వెల్లడించారు.

క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమం



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమం కూడా కొనసాగిందని ఎంపీ జితేందర్‌రెడ్డి అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం నేటితో 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా లోక్‌సభలో ఎంపీ మాట్లాడారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో అవినీతి, అంటరానితనం, కులమతాలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్‌వంటి మహానుభావులు పోరాటం చేశారని తెలంగాణ ఉద్యమంలోనూ జయశంకర్, శ్రీకాంతాచారి, వేణుగోపాల్‌రెడ్డి వంటి అమరులు త్యాగాలు చేశారన్నారు.

ఆ ఐదుగురి తీరుపై అధినేత అసంతృప్తి?

- పూర్వపు వరంగల్ జిల్లాలో రెచ్చిపోతున్న ఐదుగురు ఎమ్మెల్యేలు
- మిషన్ కాకతీయ బిల్లులో కమిషన్లకు పెద్దపీట వేస్తున్న శాసనసభ్యులు
- రియల్ ఎస్టేట్‌తో పాటు సర్కారు భూములకు గాలం వేసిన ఎమ్మెల్యే
- వరుస వివాదాలలో ఇరుక్కుంటున్న మరో గిరిజన శాసనసభ్యుడు
- రోడ్లు, ఇతర కాంట్రాక్టర్ల పనులలో మరో ఇద్దరు బిజీ బిజీ
- వరంగల్ శాసనసభ్యుల అవినీతిపై నివేదికలిస్తున్న ఇంటలిజెన్స్
- అవినీతి ఎమ్మెల్యేలకు దొరకని సిఎం కెసిఆర్ అపాయింట్‌మెంటు



మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : అవిభక్త వరంగల్ జిల్లాలో అధికార టిఆర్ ఎస్ ఎమ్మెల్యేలు పలువురు రెచ్చిపోతున్నారు. ఇందులో తొలిసారి అసెంబ్లీకి ఎన్నికయిన వారు నలుగురు ఉండగా, అవినీతి ఆరోపణల నేపథ్యంలో కెసిఆర్ ఆగ్రహానికి గురై పదవీ కోల్పోయిన మరో ఎమ్మెల్యే ఉన్నారు. మొత్తం ఐదుగురు శాసనసభ్యులు తమ నియోజకవర్గాలను రాజరిక పాలనకు కేంద్రంగా తీసుకున్నారు. తమ అనుమతులు లేకుండా చీమ కూడ కదలడానికి వీలు లేదంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. మిషన్ కాకతీయ పనులలో కాంట్రాక్టర్లను రింగ్ చేసి పర్సంటేజిల పనులకు ఓ ఎమ్మెల్యే శ్రీకారం చుడితే తాను తన అనుచరులను బినామీలుగా చేసుకుని మరో ఎమ్మెల్యే చక్రం తిప్పుతున్నారు. అన్ని పనులు తానే చేసే విధంగా పక్కా ప్రణాళిక తయారు చేసుకున్నారు. గతంలో కాంట్రాక్టర్లుగా ఉండి శాసనసభ్యులుగా ఎన్నికయిన మరో ఇద్దరు నేతలు మాత్రం వందల కోట్ల రూపాయల కాంట్రాక్టులను దక్కించుకుంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. పనుల అంచనాలను ఇష్టం వచ్చినట్లుగా తయారు చేస్తూ ప్రజా సొమ్మును దుర్వినియోగం చేసేందుకు అపసోపాలు పడుతున్నారు. వారిలో ఒకరు పార్టీ మారి అధికార పార్టీలోకి వచ్చిన వారైతే మరొకరు గత అసెంబ్లీ ఎన్నికల ముందు గులాబీ కండువా కప్పుకుని ఎమ్మెల్యేగా ఎన్నికయిన వారు. మరో నూతన గిరిజన ఎమ్మెల్యే కూడ అనేక వివాదాలలో తలదూరుస్తున్నారు. తన నియోజకవర్గంలో భూములకు సంబంధించి ఈ రెండేళ్ల కాలంలో ఆయనపై అనేక ఆరోపణలు వచ్చాయి. పలువురు బాధితులు ఆత్మహత్యా యత్నం చేసుకునేవరకు పరిస్థితులు వెళ్లాయి. వీరందరి అవినీతిపై రాష్ట్ర ఇంటలిజెన్సు విభాగం ఎప్పటికపుడు సిఎం కెసిఆర్‌కు నివేదికలు అందిస్తుంది. ఏడాది కాలంగా వీరి పనితీరును గమనిస్తున్న ముఖ్యమంత్రి కనీసం వారికి అపాయింట్‌మెంట్ ఇచ్చేందుకు నిరాకరిస్తున్నట్లు సమాచారం.

రియల్ ఎస్టేట్ అడ్డాగా ఆ ఎమ్మెల్యే నియోజకవర్గం

వరంగల్, హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఆ నియోజకవర్గ కేంద్రం ఉంటుంది. ఆ కేంద్రాన్ని జిల్లాగా చేయాలన్న డిమాండ్ కూడ స్థానికుల నుండి వినిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన బడా నేతను ఓడించాడన్న కారణంగా కొత్తలో సిఎం కెసిఆర్ ఆ ఎమ్మెల్యేకు మంచి ప్రాధాన్యత ఇచ్చారు. కానీ గడిచిన రెండేళ్ల కాలంలో ఆయన తన అసలు రూపాన్ని ప్రదర్శించారు. రియల్ ఎస్టేట్ బిజినెస్‌లో ఆరితేరిన సదరు ఎమ్మెల్యే తన నియోజకవర్గ చుట్టుపక్కల ఉన్న భూములపై కన్నేశారు. ప్రైవేట్ భూములలో ఉన్న వివాదాలను ఆసరాగా చేసుకుని చౌక ధరకు వాటిని కొట్టేశారనే ఆరోపణలున్నాయి. కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములను స్థానిక రెవెన్యూ అధికారుల అండదండలతో కాజేశే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే ఆయన గుప్పిట్లో నలభై కోట్ల రూపాయల విలువ చేసే భూములున్నాయని సమాచారం. ఇటీవల స్థానిక ఆర్‌డిఓ ఇచ్చిన ఓ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ రద్దు చేశారు. మిషన్ కాకతీయ పనులలోను ఆయన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. తన సామాజిక వర్గానికి చెందిన సుమారు ఓ ఇరవై మందిని బినామిలుగా ఏర్పాటు చేసుకున్నారు. వారంతా కేవలం టెండరు వేసేంత వరకు మాత్రమే. మిగిలిన పనులన్ని ఆయన కనుసన్నలలోనే జరుగుతాయి. దాదాపు వంద కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ పనులను ఆయన చేస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి అపాయింట్‌మెంటు కోసం తీవ్రంగా ప్రయత్నం చేసిన ఈ ఎమ్మెల్యేకు ఆరునెలలుగా దర్శనం లేదని సమాచారం.

కాంట్రాక్టర్ల అవతారంలో మరో ఇద్దరు

వరంగల్ జిల్లాలో ప్రభుత్వం చేపట్టే అన్ని ప్రభుత్వ పనులలోను ఇద్దరు ఎమ్మెల్యేలు చక్రం తిప్పుతున్నారు. జిల్లాలో చేపట్టిన రోడ్ల పనులలో వారు తొంభై శాతం పనులను దక్కించుకున్నారని సమాచారం. నాణ్యత ప్రమాణాలను పాటించకుండా అధికారులను బెదిరించారనే ఆరోపణలున్నాయి. అధికార పార్టీలో తిరుగులేని నేతలుగా చెలామణి అవుతున్న వీరిద్దరు కాంట్రాక్టు వర్క్‌లను చేజిక్కించుకుంటున్నారు. పదవులకు దూరంగా ఉంటామని తమకు పనులు దక్కితే చాలన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. వీరి నియోజక వర్గాలలో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించి ఇష్టం వచ్చినట్లుగా ఎస్టిమేషన్ రూపొందిస్తున్నారనే ఆరోపణలున్నాయి. వీరి వ్యవహార శైలిపై ఇప్పటికే టిఆర్ ఎస్ నేతలు పలువురు అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారనే వార్తలు గుప్పుమంటున్నాయి. లిక్కర్‌లోను మాఫియా అవతారం ఎత్తారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి

పార్టీ పరువును బజారున పడేస్తున్న శాసనసభ్యులు

రాజకీయ అవినీతి అంతానికి సిఎం కెసిఆర్ చర్యలు తీసుకుంటుంటే మరో ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రం అవినీతిలో బరితెగించారు. మిషన్ కాకతీయ పనులలో కాంట్రాక్టర్లతో సమావేశమైన ఓ ఎమ్మెల్యే ఇష్టం వచ్చినట్లు టెండర్ వేయరాదని గుత్తేదార్లను ఆదేశించారు. తనకు, తన అనుచరులకు ఖచ్చితంగా పర్సంటేజిలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులో పర్సంటేజీలు ఇవ్వకుంటే బిల్లులు ఇచ్చేది లేదంటూ భీష్మించు కూర్చున్నారు. గతంలోనే అవినీతి ఆరోపణలు రావడంతో ఈయనను పెద్ద పదవి నుండి తొలగించారు. అయినా ఆయన వైఖరిలో మాత్రం మార్పు రాలేదు. మరో ఎమ్మెల్యే భూవివాదాలలో ఇరుక్కుంటున్నారు. స్థానిక ప్రజల భూములను లాక్కునేందుకు ప్రయత్నించి విఫలమవుతున్నారు. ఇప్పటి వరకు అరడజను వివాదాలలో ఆయన చిక్కుకున్నారు. తొలిసారి అసెంబ్లీకి ఎన్నికయిన ఈయన వైఖరిపై ముఖ్యమంత్రి కెసిఆర్ ఆగ్రహంగా ఉన్నారు.

జోనల్ వ్యవస్థ రద్దుపై చర్చ జరగాలి

జెఏసి ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్



మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న జోనల్ వ్యవస్థ రద్దుపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరగాలని జెఏసి ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ రాష్ట్రాన్ని ఐదు లేదా ఆరు జోన్లుగా విభజించాలన్నారు. ప్రస్తుతం వేస్తున్న నోటిపికేషన్లను యథావిధిగా కొనసాగించాలన్నారు. మల్లన్న సాగర్‌పై నిజాలు మాట్లాడితే గోల చేస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోపాలపై చర్చించకుండా పంతాలకు పోతున్నారన్నారు. మిడ్ మానేరు, లోయర్ మానేరు ప్రత్యామ్నాయమైనా వరంగల్‌కు నీళ్లు వచ్చే పరిస్థితులు లేవన్నారు. ఉద్యమాల విషయంలో జెఏసి కన్నా ప్రజలే ఒక అడుగు ముందున్నారని కొనియాడారు. ఉద్యమాల విషయంలో ప్రభుత్వాల ప్రజావ్యతిరేక నిర్ణయాలలో మీడియా ఉద్యమ సంస్థలకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సమస్యలు చెప్పుకునే వేదికలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక నేతలు తాము ఏం చేయలేమని చేతులెత్తేస్తున్నారన్నారు. నాడు ఆంధ్ర పాలకులపై చేసిన పోరాటంలో జర్నలిస్టులు పోరాడారన్న కోదండరామ్ నేడు కూడ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు అంబటి శ్రీనివాస్, తిరుణహరి శేషులు పాల్గొన్నారు.

ముగిసిన విక్రమ్‌గౌడ్ విచారణ



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : సుపారీ ఇచ్చి మరీ తనపై కాల్పులు జరిపించుకున్న విక్రమ్ గౌడ్ కేసులో మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. కాల్పుల కేసులో మాజీ మంత్రి ముఖేశ్ గౌడ్ కుమారుడు విక్రమ్‌గౌడ్‌కు ఒక్కరోజు పోలీసు కస్టడీ బుధవారం ముగిసింది. బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు బంజారాహిల్స్ పోలీసులు విచారించారు. విచారణలో విక్రమ్ నుంచి ఈ కేసుకు సంబంధించి కీలక సమాచారాన్ని పోలీసులు రాబట్టినట్లు సమాచారం. మిగతా ఐదుగురు నిందితులను మరో రెండు రోజుల పాటు పోలీసులు విచారించనున్నారు. విచారణ ముగిసిన అనంతరం విక్రమ్‌గౌడ్ ని చంచల్‌గూడ జైలుకు పోలీసులు తరలించారు. కేసును పూర్తిగా చేధించామని ప్రకటించినా ఇందులో మరికొన్ని ట్విస్టులు ఉన్నాయని అనుమానిస్తున్నారు. ఇదిలావుండగా విచారణలో విక్రమ్ పోలీసులకు ఏ మాత్రం సహకరించలేదని సమాచారం. అయితే ఇప్పటికే విక్రమ్‌గౌడ్ కేసులో పోలీసులు దాదాపు దర్యాప్తు పూర్తి చేశారు. విక్రమ్‌గౌడ్ ఓ డ్రామను సృష్టించారని పోలీసులు విచారణలో వెల్లడైన విషయం తెలిసిందే. 2019లో రాబోతున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రజల్లో ఓ సానుభూతిని పొందడానికి, అలాగే అప్పుల నుంచి బయటపడేందుకు కాల్పులకు పాల్పడ్డాడని పోలీసులు దర్యాప్తులో తేలిన విషయం విధితమే.

పోచంపాడు సభకు పెద్దఎత్తున తరలిరావాలి!

డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : ఎస్ఆర్ఎస్పీ ఆయకట్టు ఆధునీకరణ పనుల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 10న నిర్వహించే బహిరంగ సభకు ప్రగతి నివేదిక సభకు వరంగల్ జిల్లా నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని డిప్యూటి సిఎం కడియం శ్రీహరి అన్నారు. బుధవారం టిఆర్ఎస్ ఏర్పాటు చేయబోయే బహిరంగ సభ సన్నాహక సమావేశం హన్మ కొండలోని నందనా గార్డెన్స్‌లో జరిగింది. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో భారీ బహిరంగ సభలను నిర్వహించిన చరిత్ర తెలంగాణకు ఉందన్నారు. అదే స్ఫూర్తితో ఈనెల 10ననిర్వహించే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభ విజయవంతం కోసం ఇప్పటికే పన్నెండు కమిటీలను నియమించామని తాజాగా ప్రచార కమిటిని కూడ ఏర్పాటు చేశామన్నారు. పార్టీ నేతలతోపాటు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు ఆసక్తిని చూపిస్తున్నారని పేర్కొన్నారు. ఈ బహిరంగ సభ కోసం పార్టీ డబ్బులు ఖర్చు చేయడం లేదని శ్రమదానం ద్వారా నిధుల సమీకరణ చేయనున్నామని వెల్లడించారు. ఈనెల 14 నుండి 20 తేదిల మధ్య శ్రమదానం చేయాలని సిఎం కెసిఆర్ నిర్ణయించారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వరంగల్ నగరంలో నిర్వహించిన సభ గిన్నీస్ రికార్డులలోకి ఎక్కిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో టిఆర్ఎస్ శ్రేణులు ఈ సభకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో బాగంగా టిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల మందితో ఈ సభను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్‌తో పాటు కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, నిజామాబాద్ తదితర జిల్లాల ప్రజలను సభకు తరలిస్తున్నామని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు తమ పాలనలో అనేక అక్రమాలకు పాల్పడ్డారని వారి అవినీతిని ప్రజల ముందు ఉంచుతామన్నారు. రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడాల్సిన అవసరం టిఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. ఈ సమావేశంలో మంత్రి వెంట ఎమ్మెల్యేలు డాక్టర్ రాజయ్య, అరూరి రమేష్, వినయ్‌భాస్కర్, కొండాసురేఖ, ఎర్రబెల్లి దయాకర్‌రావు, కుడా ఛైర్మన్ మర్రి యాదవరెడ్డి, ఎల్లావుల లలిత యాదవ్, కుమార్, పోగుల సుదాకర్, చింతం సదానందం తదితరులు పాల్గొన్నారు.



పొన్నం ప్రభాకర్ దీక్ష విరమణ

15న కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి దీక్ష




కరీంనగర్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఆస్పత్రిలో కాంగ్రెస్ నేత పొన్నం ప్రభాకర్ దీక్ష విరమించారు. పొన్నంకు మాజీ కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఐదు రోజులుగా దీక్ష చేస్తున్న పొన్నం ప్రభాకర్ దీక్షను పోలీసులు భగ్నం చేసిన విషయం తెలిసిందే. దీక్షాస్థలి నుంచి నేరుగా పోలీసులు ఆస్పత్రికి తరలించారు. అయితే పొన్నం మాత్రం వైద్యానికి నిరాకరించారు. కరీంనగర్‌లో మెడికల్ కాలేజీ ఏర్పాటుపై ప్రకటన వచ్చే వరకు దీక్ష కొనసాగిస్తానని పొన్నం తేల్చిచెప్పిన విషయం విధితమే. అయితే ప్రభాకర్ ఎట్టకేలకు బుధవారం దీక్షను విరమించారు. కాగా సంగారెడ్డికి మెడికల్ కళాశాల మంజూరు కోసం ఈ నెల 15న సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఆమరణదీక్ష చేయనున్నట్లు కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి తెలిపారు. సంగారెడ్డికి మెడికల్ కళాశాలను వెంటనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు ప్రభుత్వం దృ్ఎష్టికి తీసుకెళ్దామంటే గొంతునొక్కుతున్నారని జగ్గారెడ్డి మండిపడ్డారు.

ప్రగతి ఫలాలతో రైతులకు సిరులు

- మిషన్ కాకతీయతో వెల్లువెత్తుతున్న ఆనందం
- పూర్తి కావస్తున్న 15 మినీ ట్యాంక్‌బండ్‌లు
- రెండు విడతలు పూర్తి చేసుకొని మూడవ విడతకు పరుగులు
- మంత్రి హరీష్‌రావు, ఇరిగేషన్ అధికారులకు ప్రశంసల వెల్లువ
- ట్యాంక్‌బండ్‌ల ప్రారంభోత్సవాలకు త్వరలో శ్రీకారం

మేజర్‌న్యూస్- కరీంనగర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మిషన్ కాకతీయ మొదటి, రెండవ దశలు దాదాపు పూర్తి చేసుకుని మూడవ దశ పనులు ప్రారంభమయ్యాయి. మిషన్ కాకతీయ ప్రగతి ఫలాలతో రైతులకు సిరులు కురవనున్నాయి. గ్రామాలలోని చెరువుల మరమ్మత్తు పనుఉ పూర్తవడంతో నీటి నిలువ సామార్థ్యం పెరిగి గతంకంటే అదనంగా ఆయకట్టుకు నీరందుతుందని రైతుల్లో ఆనందం వెల్లువెత్తుతుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 4484 ఎకరాల ఆయకట్టుకు నీరందించాలనే లక్ష్యంతో ప్రతి నియోజక వర్గానికి ఒక మినీ ట్యాంక్‌బండ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 15 మినీ ట్యాంక్‌బండ్‌లు శరవేగంగా జరుగుతూ సుమారు 80శాతం వరకు పనులు పూర్తయినాయి.



సిరిసిల్ల నియోజకవర్గంలో ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, మాన కొండూర్ నియోజకవర్గంలో మానకొండూరు చెరువు, జగిత్యాల రోడ్డులోని కొత్తపల్లి, సిరిసిల్లలోని కార్గిల్ లేక్, ధర్మపురిలోని చింతా మణి, చొప్పదండిలోని కుడి చెరువు పనులు దాదాపు పూర్తయి ఆకర్షణీయంగా కనపడటానికి సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయి. సుందరీకరణలో భాగంగా మినీ పార్కులు, ల్యాన్‌లు సందర్శకులు కూర్చోని వీక్షించడానికి వీలుగా బెంచీలు ఏర్పాటు చేయనున్నారు. ట్యాంక్‌బండ్‌లపై ఇరువైపుల రెయిలింగ్ ఏర్పాటు చేస్తున్నారు. పనులు పూర్తయిన వెంటనే ముఖ్యమంత్రి, మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో ప్రారంభోత్సవాలకు నీటిపారుదలశాఖ శ్రీకారం చుట్టనుంది. నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు రైతు శ్రేయస్సే లక్ష్యంగా తీసుకున్న నిర్ణయం, అంకుటిత దీక్షతో శరవేగంగా పనులు కొనసాగించడానికి ప్రణాళిక బద్దంగా అధికారులను సమన్వయ పరుస్తూ తన లక్ష్యాన్ని చేరి రాష్ట్ర ప్రజల ప్రశంసలు పొందుతున్నాడు. మొదటి దశలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 906 చెరువులను ఎంచుకొని 877 చెరువులను సర్వే చేయగా అందులో 632 చెరువులకు పరిపాలన అనుమతులు లభించాయి. వీటి ద్వారా 69వేల 796 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యం పూర్తయింది. 233. 40 కోట్లతో 642 చెరువుల పూడిక తీత, ఇప్పటి వరకు పూర్తయిన 629 చెరువులకు రూ. 111. 62 కోట్లు బిల్లులు చెల్లించినట్లు సమాచారం. మొదటి దశలో 121, 78, 583 క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించినట్లు ఇరిగేషన్‌శాఖఅధికారులు తెలుపుతు న్నారు. రెండవ విడతలో భాగంగా 1012 చెరువుల పనులను చేపట్టాలని, 1003 చెరువుల సర్వే పూర్తి చేయగా 863 చెరువులకు పరిపాలన మంజూరు లభించింది. ఈ చెరువుల ద్వారా 75048 ఎకరాల ఆయకట్టుకు నీరందనుంది. రెండవ విడత చెరువులకు 372. 99 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించింది. 859 చెరువుల అగ్రిమెంట్ పూర్తి కాగా ఇప్పటి వరకు 514 చెరువుల పనులు పూర్తయినాయి. మిగతా చెరువుల పనులు కొనసాగుతున్నాయి. 73. 72 కోట్ల రూపాయల బిల్లులు 550 చెరువులకుగాను నీటిపారుదల శాఖ కాంట్రాక్టర్లకు చెల్లించింది. మూడవ విడత మిషన్ కాకతీయ పనులు వర్షకాలం కొంత అడ్డంకిగా ఉన్నా ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. 702 చెరువుల సర్వే పూర్తి చేసుకొని 664 చెరువులకు పరిపాలన మంజూరు లభించినట్లు సమాచారం. 651 చెరువులకు టెంటర్ల ఒప్పందం కుదరగా 633 చెరువులకు ఒప్పందాలు పూర్తయినాయి. 618 చెరువుల పనులు పురోభివృద్ధిలో ఉన్నాయి. వర్షాల అడ్డంకితో మిషన్ కాకతీయ పనుల్లో వేగం మందగించింది.

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకున్నాం : ఎస్ఈ పి. ఎ. వెంకటకృష్ణ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మిషన్ కాకతీయలో భాగంగా కరీంనగర్ సర్కిల్ పరిధిలో తమశాఖకు కేటాయించిన సమయంలో నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకున్నాం. నీటిపారుదల శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తుల సహకారంతో పనులు త్వరగా పూర్తి చేసినాం. మినీ ట్యాంక్‌బండ్ సుందరీకరణ పనులు త్వరలోనే పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిస్తాం. తరువాత ప్రారంభోత్సవాలకు ఉన్నతాధికారుల సూచనలతో శ్రీకారం చుట్టి జాతికి అంకితం చేసేలా కృషి చేస్తాం.

ఏసీబీ వలలో పంచాయతీ రాజ్ ఏఈ



మంచిర్యాల, మేజర్‌న్యూస్ : మంచిర్యాల పంచాయతీ రాజ్ సహాయ ఇంజినీరు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కాడు. ఓ గుత్తేదారుడి నుంచి రూ. 50 వేలు లంచం తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నారు. దండేపల్లి మండలం మామిడిపల్లి పంచాయతీ భవన నిర్మాణాన్ని పూర్తి చేసిన గుత్తేదారులు నరేందర్, విశ్వజిత్‌లను 8 శాతం లంచంగా చెల్లించాలని ఏఈ కుర్షిద్‌అన్వర్ డిమాండ్ చేశారు. దీంతో వారిద్దరు అవినీతి నిరోధక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఓ బేకరీలో వారు ఏఈకి రూ. 50వేలు లంచం ఇస్తుండగా.. ఏసీబీ అధికారులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



మెట్‌పల్లి, మేజర్‌న్యూస్ : శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవం చేస్తున్న సందర్భంగా రైతులు, ప్రజల్లో ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం జగ్గా సాగర్ వద్ద నున్న వరద కాల్వకు రైతులు, గ్రామస్థులు కలిసి పూజలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎస్సారెస్పీ పునరుజ్జీవంతో సాగుకు, తాగునీటికి లోటు లేకుండా ఉంటుందని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో డేగకళ్లతో విధులు నిర్వహించాలి

టిటిడి సివిఎస్‌ఓ రవికృష్ణ

తిరుపతి, : శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విశేష సంఖ్యలో విచ్చేసే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని నిఘా, భద్రతా సిబ్బంది 24 గంటలపాటు డేగకళ్లతో విధులు నిర్వహించాలని టిటిడి ముఖ్య నిఘా, భద్రతాధికారి రవికృష్ణ సూచించారు. తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనంలో గల సివిఎస్‌ఓ కార్యాలయంలో ఆయన నిఘా భద్రతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సివిఎస్‌ఓ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏవైనా సంఘటనలు జరిగితే తక్షణమే స్పందించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. సెంట్రల్ కామన్ కమాండ్ సెంటర్‌లో సిసిటివిల ద్వారా 24 గంటల పాటు తిరుమలలోని ముఖ్యమైన ప్రాంతాలలో భద్రతను పర్యవేక్షించాలన్నారు. సిసిటివిల ఆపరేటర్లు మరింత జాగురూకతతో విధులు నిర్వహించాలన్నారు. సెక్టార్ల వారీగా అధికారులు అక్కడి సిబ్బందికి విధులపై ప్రతిరోజు అవగాహన కల్పించాలన్నారు. ఆయా సెక్టార్ల పరిధిలో జరిగిన కార్యకలాపాలపై ప్రతిరోజు నివేదిక సమర్పించాలన్నారు.

అనంతరం విష్ణునివాసం, శ్రీనివాసం వసతి సముదాయాల్లో చోరీలకు పాల్పడుతున్న వారిని గుర్తించిన ఏడుగురు భద్రతా సిబ్బందిని, ముగ్గురు సిసిటివి ఆపరేటర్లను, శ్రీవారి ఆలయం మహద్వారం వద్ద అపస్మారక స్థితిలోకి వెళ్ళిన భక్తుడికి సకాలంలో ప్రథమ చికిత్స అందించి కాపాడిన ఒక హోంగార్డును, ఒక స్కౌట్‌ను సివిఎస్‌ఓ సన్మానించి, రివార్డులు అందించారు. ఈ సమావేశంలో టిటిడి అదనపు సివిఎస్‌ఓ శివకుమార్ రెడ్డి, విఎస్‌ఓలు రవీంద్రారెడ్డి, సదాలక్ష్మి, ఎవిఎస్‌ఓలు, విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బీసీ నాయకుల ధర్నా



కోదాడ, మేజర్‌న్యూస్ : బీసీల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఉద్యమంలో భాగంగా బుధవారం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంటిపులి నాగరాజుతోపాటు పలువురు నాయకులు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయను కలిసి న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రం, బొకే అందజేశారు. ఈ ధర్నాలో పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

తక్కువ ధరకే ఉల్లిపాయలు అందించేలా చర్యలు



ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు

నరసాపురం, మేజర్‌న్యూస్ : స్థానిక రైతుబజార్‌లో శిద్దాని శ్రీనువాసు ఏర్పాటు చేసిన నూతన కాయగూరల దుకాణాన్ని ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు ప్రారంభించారు. దుకాణా దారులతో మాట్లాడి కాయగూరల ధరలపై ఆరా తీసారు. ఉల్లిపాయ లు ధరలు ఎక్కువుగా ఉండడం గమనించి ప్రజలకు గతంలో మాధిరిగా తక్కువ ధరకు అందేలా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకో వాలని ఎస్టేట్ అధికారిని ఆదేశించారు.

అనంతరం స్థానిక గుర్రబండ్ల స్టాండ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మణికంఠ బెంగుళూరు అయ్యంగార్ బేకరీని ఎమ్మెల్యే ప్రారంభించి నాణ్యతతో కూడిన సరుకును ప్రజలకు అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు రాయుడు శ్రీరాములు, పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు కొప్పాడ రవీంద్రనాథ్‌ఠాగూర్, గుగ్గిలపు ధర్మాజీ, నాయకులు ,కౌన్సిలర్లు అధికారి అనంతరామారావు, ఆరేటి వేణు, పత్తివాడ మార్కండేయులు, భూపతి నరేష్, అడిదెల డానియెల్, బెజవాడ రమేష్ , కొణిదెళ్ళ చిన్ని, గునిశెట్టి రామకృష్ణ ,అగ్రికల్చరల్ ఎస్టేట్ అధికారినిలు పాల్గొన్నారు.

ఆధునిక టెక్నాలజీతో పోలీసు భవనం

- బుల్లెట్ ప్రూఫ్ అద్దాలతో డీజీపీ కార్యాలయం
- ఏపీఎస్‌పీ బెటాలియన్ ప్రాంగణంలో నిర్మాణం
- సర్వాంగ సుందరంగా ప్రారంభానికి ముస్తాబు
- 5 అంతస్తులు.. 1.10 లక్షల చదరపు అడుగులు
- 40 కోట్ల వ్యయంతో అధునాతన హంగులతో నిర్మాణం
- 16న ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : అత్యాధునిక టెక్నాలజీలో పోలీసు భవనం అమరావతిలో అందుబాటులోకి రానుంది. పచ్చని చెట్ల మధ్య ప్రకృతి ఒడిలో సర్వాంగ సుందరంగా భవనం ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. రాష్ట్ర విభజన అనంతరం హెడ్‌క్వార్టర్స్ సంగతి అటుంచి కనీసం తుపాకులు భద్రపరుచు కోవడానికి కూడా చోటులేని దుస్థితిని ఏపీ పోలీసు శాఖ ఎదుర్కొంది. అయితే ఇప్పుడు ఆ శాఖ కోసం సకల సౌకర్యాలు, అధునతాన టెక్నాలజీతో పచ్చటి ప్రకృతి ఒడిలో సర్వాంగ సుందరంగా నిర్మించిన అద్దాల భవనం సిద్ధమైంది. మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్స్ ప్రాంగణంలో రెండెకరాల స్థలంలో ఐదంతస్థుల్లో నిర్మించిన ఏపీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ త్వరలోనే ప్రారంభం కానుంది. రూ. 40కోట్ల ఖర్చుతో 1.10 లక్షల చదరపు అడుగుల్లో ఈ భవనాన్ని





నిర్మించారు. గత అక్టోబర్‌లో ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప చేతుల మీదుగా భూమిపూజ చేయించి డీజీపీ సాంబశివరావు దీని నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. నిరంతరం పర్యవేక్షిస్తూ కేవలం 10నెలల్లో మొత్తం నిర్మాణాన్ని పూర్తిచేసి ఈనెల 16న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

సీఐడీకే తొలి ప్రాధాన్యం

ఈ భవనంలో సుమారు 40వేల చదరపు అడుగుల నిర్మాణంలో ఉన్న గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు సీఐడీ విభాగానికి అప్పగిస్తున్నారు. అగ్రిగోల్డ్ లాంటి కీలక కేసులను దర్యాప్తు చేస్తోన్న సీఐడీకి డీజీపీ మొదటి ప్రాధాన్యం ఇచ్చారు. ఇక రెండు, మూడో అంతస్థుల్లో పీ అండ్ ఎల్, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు, ట్రైనింగ్ అధిపతి, శాంతి భద్రతల ఏడీజీ, టెక్నికల్ సర్వీసెస్ తదితర విభాగాల అధిపతుల కార్యాలయాలకు అద్దాల గదులు నిర్మించారు. పలువురు ఐజీలు, ఇతర అధికారులు కూడా ఆయా ఫ్లోర్‌లలో కూర్చునేలా ఏర్పాట్లు చేశారు. ఐదో అంతస్తులో డీజీపీ కార్యాలయం, పేషీతోపాటు కాన్ఫరెన్స్ హాల్, ఎస్పీలతో మాట్లాడేందుకు సాంకేతికపరమైన ఏర్పాట్లు చేశారు.

అత్యాధునిక టెక్నాలజీకి పెద్దపీట

లిఫ్ట్ మొదలుకొని ఏ గదిలోపలికి ప్రవేశించాలన్నా బయోమెట్రిక్ తప్పనిసరి. సిబ్బంది కార్యాలయంలోకి ప్రవేశించాలంటే వేలిముద్రతోనే తలుపు తెరుచుకుంటుంది. ఆఫీసర్ల పేషీల్లోకి ఆయనతోపాటు పేషీ సీసీకి మాత్రమే బయోమెట్రిక్ లాక్ తెరిచే అవకాశం ఉంటుంది. అన్నిటికన్నా పై అంతస్తులో బుల్లెట్ ప్రూఫ్ అద్దాలతో సువిశాలమైన గదిలో డీజీపీ కార్యాలయం ఉంటుంది. భవనానికి పశ్చిమాన పచ్చని చెట్లతో ఆహ్లాదంగా మంగళగిరి కొండ ఉంటుంది. మరోవైపు చెన్నై-కోల్‌కత జాతీయ రహదారి సుమారు రెండు కిలోమీటర్ల మేర కనిపిస్తుంది. డీజీపీ పేషీకి ఎదురుగా కాన్ఫరెన్స్ హాల్ ఉంటుంది. కారిడార్ నుంచి డీజీపీ పేషీ వరకూ చక్కటి కొటేషన్లతో డిస్‌ప్లే బోర్డులు అమర్చారు. భవనంలో పనిచేసేవారి మనసుకు ప్రశాంతత లభించేలా చక్కటి సంగీతం వినిపించేవిధంగా ఏర్పాట్లు చేశారు.

పార్కుతోపాటు పార్కింగ్..

జాతీయ రహదారి నుంచి ప్రధాన ద్వారం లోపల ఎకరం స్థలంలో పార్కింగ్‌కు ఏర్పాట్లు చేశారు. బెటాలియన్ కమాండెంట్ కార్యాలయానికి, పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు మధ్యలో సర్వాంగ సుందరంగా పార్కును తీర్చిదిద్దారు. భవనం చుట్టూ 15 అడుగుల ఎత్తున్న చెట్లను నాటారు. రాష్ట్ర విభజనతో పోలీసు హెడ్‌క్వార్టర్స్, శిక్షణకేంద్రం సహా ఏపీ పోలీసుశాఖ విజయవాడలోని ఆఫీసర్స్ క్లబ్‌లో పోలీసు ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుంది. ఎలాంటి సౌకర్యాలు లేకుండానే రెండున్న రేళ్లు లాక్కొచ్చినా ఇప్పుడు కొత్తగా నిర్మించుకున్న భవనంలో మాత్రం సకల సదుపాయాలు ఏర్పాటు చేసుకుంది.

ప్రశాంత వాతావరణంలో నిర్మాణం

నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా పచ్చని చెట్లను నరికేయకుండా ప్రొక్లెయిన్‌తో తొలగించి, మరో ప్రాంతంలో నాటారు. ప్రధాన ద్వారం నుంచి భవనంలోకి ప్రవేశించగానే కుడివైపున మెట్లు, లిఫ్ట్ ఉంటాయి. ఎడమవైపున రిసెప్షన్, వెయిటింగ్ హాల్ ఉంటుంది. ప్రతి ఫ్లోర్‌లోనూ ఎదురుగా కారిడార్ ఉంటే కుడివైపు అధికారి, ఎడమ వైపు సిబ్బంది పనిచేసేలా ఏర్పాట్లు చేశారు. కారిడార్‌లో సీసీ కెమెరాలతోపాటు ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు చేశారు. ఈ భవనంలో కొత్తగా చెప్పుకోవాల్సింది గోడలు లేకుండా పిల్లర్స్ వేసి అద్దాలతో నిర్మించడం. అవసరాన్ని బట్టి బుల్లెట్ ప్రూఫ్ అద్దాలు వాడినా సిబ్బంది, ఇతరత్రా గదులకు రెండు అద్దాలు అమర్చి మధ్యలో ఆర్గానిక్ గ్యాస్ నింపారు. భవనం లోపల పనిచేసుకునే వారికి బయటి ఎండ వేడి తెలియకుండా ప్రశాంత వాతావంణంలో పనిచేయడానికి వీలుగా ఏర్పాట్లుచేసినట్లు పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఇంజనీర్లు చెబుతున్నారు. ప్రతి ఫ్లోర్‌కు డైనింగ్ హాల్, సమావేశ మందిరం, రెండు కామన్ టాయ్‌లెట్లు నిర్మించారు.

ప్రభుత్వ ఉద్యోగులకు గృహయోగం

- సొంత ఇల్లు లేనివారి సర్వే
- పట్టణాల్లో అమలుకు ఉత్తర్వులు
- సొంతిల్లు పొందేలా మార్గదర్శకాలు
- రాయితీగా రూ.2.50 లక్షలు
- ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు విధానాల్లో ఇంటి నిర్మాణం
- జిల్లాలో పట్టణ ప్రాంతాలు - 9, జిల్లా జనాభా - 40 లక్షలు, ప్రభుత్వ ఉద్యోగులు - సుమారు 50 వేలు, వీరిలో ఇల్లు లేని వారి సంఖ్య- సుమారు 20 వేలు

ఏలూరు, సూర్యప్రతినిధి : జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అందరికీ గృహాలు పథకం అమలుపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఏలూరు నగరపాలక సంస్థతోపాటు మిగిలిన ఏడు పురపాలక సంఘాలు, ఓ నగర పంచాయతీల్లో సొంతిల్లు లేనివారి సర్వే జరపా లని ఆయా పురపాలక సంఘాలకు తాజాగా ఉత్తర్వులు వచ్చాయి. కిందిస్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నత స్థాయి అధికారుల వరకు సొంతిల్లు పొందేలా మార్గదర్శకాలు వెలువడ్డాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో త్వరలో అమలుకాబోయే ఈ కార్యక్రమం ఉద్యోగ వర్గాలకు వూరటనివ్వనుంది.

జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో దశల వారీగా 2022 నాటికి అందరికీ గృహాలు పథకాన్ని అమలు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద తొలి విడతగా ఏలూరు, భీమవరం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం పట్టణాల్లోని సొంతిల్లులేని నిరుపేద, మధ్య తరగతి వర్గాలకు జీప్లస్ త్రీ విధానంలో బహుళ అంతస్థుల నిర్మాణం చేపట్టి ఇళ్లు చేకూర్చాలని తలపెట్టింది. ఇప్పటికే భీమవరం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం పట్టణాల్లో అందుబాటులో ఉన్న భూముల్లో నిర్మాణాలు జరిపేందుకు ఎల్అండ్‌టీ సంస్థకు అప్పగించగా క్షేత్రస్థాయిలో పనులు మొదలయ్యాయి. ఇదేవిధంగా అందరికీ గృహాలు పథకంలో ఉద్యోగులకు అవకాశం కలుగనుంది. తాజా ఉత్తర్వులతో త్వరలో పట్టణ ప్రాంతాల్లో సొంతిల్లు లేనివారి సర్వే మొదలుపెట్టనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి అన్నిశాఖల కిందస్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతాధికారి వరకు సొంతిల్లు లేనివారు ఈ పథకంలో అర్హులే.

ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు విధానాల్లో ఇంటి నిర్మాణం

ఈడబ్ల్యూఎస్- కింది స్థాయి ఉద్యోగ వర్గాలను దృష్టిలో ఉంచుకొని ఈడబ్ల్యూఎస్ విధానంలో అతితక్కువ ఖర్చుతో ఒక పడక గది తరహాలో నిర్మాణం చేపడతారు.

ఎల్ఐజీ- రెండు పడక గదులు, వంటగది, హాలు, ఇతర సౌకర్యాలు ఉంటాయి.

ఎంఐజీ1- ఎల్ఐజీ విధానంలాగే ఇది ఉంటుంది.. అదనంగా కొన్ని సౌకర్యాలు కల్పిస్తారు.

ఎంఐజీ2- ఉన్నత స్థాయి ఉద్యోగ వర్గాలకు ఈ విధానం వర్తిస్తుంది. ఇందులో విశాలమైన విస్తీర్ణంలో మూడు పడక గదులు, వంటగది, హాలు, ఇతర సౌకర్యాలుంటాయి.

రాయితీగా రూ. 2.50 లక్షలు

ఈ నాలుగు విధానాల భవన నిర్మాణాల్లో ప్రభుత్వం రాయితీగా రూ. 2.50 లక్షలు వరకు ఇస్తుంది. మిగిలినది కొంత లబ్ధిదారుని వాటాగాను, మరికొంత బ్యాంకు రుణంగా అందుతుంది. ఇంటి నిర్మాణం విలువ తేలిన తర్వాత వీటి వివరాలు పూర్తిగా వెల్లడవుతాయి. ప్రస్తుతం ఎంతమందికి ఇళ్లులేవో గుర్తించి ఆ జాబితాను ప్రభుత్వానికి అందిస్తారు. ఇదే దశలో ఆయా పట్టణాల్లో భూమి ఏమేరకు అవసరమవుతుందో అంచనా వేస్తారు. ఈ ప్రక్రియ అంతా పూర్తయ్యాక ప్రభుత్వం ఈ తరహా ఇళ్లపై పూర్తి దృష్టి పెడుతుంది.



త్వరలో సర్వే..

పట్టణాల్లో ఉద్యోగులకు సొంతిల్లు సమకూర్చేలా సర్వే త్వరలో జరగనుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు మా శాఖ ద్వారా అన్ని పురపాలక సంఘాలకు ఇప్పటికే ఉత్తర్వులు పంపాం. సొంతిల్లు లేని ఉద్యోగులను గుర్తించి జాబితా తయారు చేయాలని సూచించాం. జిల్లాలోని అన్ని పట్టణాల్లోనూ ఈ కార్యక్రమం మొదలుకానుంది. నాలుగు విధానాల్లో గృహనిర్మాణం ఉంటుంది. అందుకు రాయితీని ప్రభుత్వం ప్రకటించింది. జాబితా తేలిన తర్వాత ఎంతమందికి అవసరమో, భూమి ఎంత కొనుగోలు చేయాలో వంటి వాటితోపాటు నిర్మాణ వ్యయం వంటి ప్రణాళికను సిద్ధం చేస్తాం. సి.హెచ్.వి.రామకృష్ణ, ఈఈ, ఏపీ టిడ్కో తెలిపారు.

రెండు ముక్కలుగా విరిగిన బోటు



- ప్రాణాలతో బయటపడ్డ మత్స్యకారులు
- స్వల్ప గాయాలతో బయటపడ్డ బాధితులు

కాకినాడ, సూర్య ప్రతినిధి : ఉప్పాడ గ్రామ శివారు మాయాపట్నం గ్రామానికి చెందిన ఓసిపిల్లి అబ్బాయి, ఓసిపిల్లి కొండబాబు, దేవేంద్ర ముగ్గురు మత్స్యకారులు కలిసి ఆదివారం అమీనాబాద్ రేవు వద్ద నుండి వేటకు బయల్దేరారు. వేటకు వెళ్ళి సముద్రంలో సుమారు కి.మీ. దాటాక బోటు రెండు ముక్కలుగా విడిపోయింది. దాంతో మత్స్యకారులు విరిగిన బోటు నుండి కిందకు పడిపోవడంతో ఈదుకుంటూ ముగ్గురు మత్స్యకారులు సముద్రపు ఒడ్డుకు చేరుకున్నారు. వారితోటి మత్స్యకారులు మరో బోటు సాయంతో విరిగిన బోటు ఒక ముక్కను తీసుకురావడం జరిగింది. మరో విరిగిన ముక్క కోసం గాలింపు చేసినా దొరకకపోవడంతో మత్స్యకారులు సముద్రపు ఒడ్డుకు చేరుకున్నారు. మంగళవారం తెల్లవారుజాము 4 గంటల సమయంలో సముద్రపు ముగించుకుని అటుగా వస్తున్న మత్స్యకారులు మరో విరిగిన బోటు ముక్కను గుర్తించి ఒడ్డుకు చేర్చారు. సుమారు విరిగిన బోటు రూ. 3 లక్షలు విలువ ఉంటుందని బోటు విరిగి పోవడంతో మత్స్యకారుల కుటుంబం జీవనోపాధి కరువైందని ఆ బోటు యజమాని ఓసుపిల్లి అబ్బాయి, కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు.

దేవుని భూముల్లో చేపలచెరువులు తవ్వితే కఠిన చర్యలు తీసుకుంటాం

జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్

ఏలూరు, బ్యూరో మేజర్‌న్యూస్ : దేవుని భూముల్లో చేపల పెంపకమా? నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా అటువంటి చేపల చెరువులను, రొయ్యల చెరువులను ధ్వంసంచేసి తీరాల్సిందేనని జిల్లా కలెక్టరు డా॥ కాటంనేని భాస్కర్ మత్స్యకారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరు కార్యాలయంలో బుధ వారం జిల్లా స్థాయి చేపలచెరువుల అనుమతుల కమిటీ (డియల్‌సి) సమావేశానికి కలెక్టరు అధ్యక్షత వహించారు. ఆకివీడు జగన్నాధస్వామి దేవస్థానానికి చెందిన వ్యవసాయ భూముల్లో చేపలచెరువులు పెంచుతున్నారని డయల్ యువర్ కలెక్టరు కార్యక్రమంలో పిర్యాదులు వచ్చాయని దీనిపై స్పందించి నిబంధనలకు విరుద్దంగా దేవుని భూముల్లో చేపలు పెంచుతుంటే తక్షణమే అటువంటి చెరువులను ధ్వంసం చేయాలని ఆదేశించానని కాని ధ్వంశం చేయడానికి వెళితే దేవస్థానంకు చెందిన అధికారులు కొంతమంది గ్రామస్థులు అడుపడటంతో చేపలచెరువులను ధ్వంసం చేయలేదని మత్స్యశాఖ ఆకివీడు యఫ్‌డిఒ చెప్పిన సాకుపై కలెక్టరు స్పందిస్తూ దేవుని మాన్యంలో చేపల పెంపకానికి అనుమతించేటప్పుడు సవ్యంగా వ్యవహరించి ఉంటే ఈనాడు చేపల చెరువులు ధ్వంసం కార్యక్రమం చేయలగలిగేవారని ఆనాడు కాసులకు కక్కుర్తిపడి అనుమతించి నేడు ఆచేపలచెరువులను ధ్వంసంచేయడానికి వెళ్ళామని దేవస్థానం ఆదాయం దెబ్బతింటున్నందున చెరువులను ధ్వంసం చేయవద్దని అడ్డుపడ్డారని కుంటిసాకులు చెబితే కుదరదని దేవస్థానం భూమిఅయినా ఎవరి భూములైనా నిబంధనలకు విరుద్దంగా చేపలు, రొయ్యలు పెంచితే ధ్వంసం చేసి తీరాలని ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే తగుచర్యలు తీసుకుంటామని డా॥ భాస్కర్ మత్స్యశాఖాధికారులను హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడ చేపలచెరువులు త్రవ్వినా నిబంధనలకు అనుగుణంగా ఉండాలే తప్ప ఎవరిష్టానుసారం వారు వ్యవహరిస్తే సహించబోమని కలెక్టరు స్పష్టంచేశారు. వ్యవసాయ రైతులకు ఇబ్బంది కలిగించే ఉటువంటి చేపలచెరువులనైనా ధ్వంసంచేయాలని నిబంధనల ప్రకారం రైతులకు ఇబ్బందిలేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని చెప్పి అమలుచేయకపోతే అటువంటి చేపల రొయ్యల చెరువులను కొట్టివేస్తామనే మాట నోటీసులో స్పష్టంగా పేర్కొనాలని డా॥ భాస్కర్ మత్స్యశాఖాధికారులను ఆదేశించారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఆక్వాజోన్స్ ఏర్పాటుపై రాష్ట్రమత్స్యశాఖ జెడి అంజలని ఆదేశించారు. జిల్లాలో అక్రమంగా ఇప్పటివరకూ ఎన్ని ఎకరాల్లో చేపలచెరువులు త్రవ్వారో, ఎంతమందికి నోటీసులిచ్చారో వాటి వివరాలను సమర్పించాలని అక్రమంగా త్రవ్విన చేపలచెరువులు, చేపలపేరుతో రొయ్యలసాగు చేస్తున్న చెరువులను ఎన్ని ధ్వంసంచేసారో ఇంకా ఎన్ని చేయాలో



తగు నివేదిక సమర్పించాలని డా॥ భాస్కర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో మత్స్యశాఖ జెడి యస్ అంజలి, వ్యవసాయశాఖ జెడి గౌసియాబేగం, గ్రౌండ్ వాటర్ డిడి యస్ రంగారావు, ఇరిగేషన్ శెట్టిపేట ఇఇ శ్రీనివాస్, జిల్లాలోని యఫ్‌డిఒలు తదితరులు పాల్గొన్నారు.

'నంద్యాలలో విజయం మాదే'



తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : నంద్యాల ఉప ఎన్నికలలో సాంప్రదా యానికి విరుద్ధంగా నడుచుకుంటూ కులాలు, మతాలు మధ్య వైఎస్ జగన్ చిచ్చు పెడుతున్నారని క్రీడాశాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆయన బుధ వారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల విలేకరులతో మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికలలో విజయం మాదేనని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చాలా సమస్యలున్నప్పటికీ వాటన్నింటిని అధిగమించి ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. నంద్యాల ఉప ఎన్నికలలో టిడిపి అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఒక తండ్రి వయస్సున సిఎం చంద్రబాబుపై జగన్ వ్యాఖ్యలను ఎన్నికల సంఘం సీరియస్‌గా తీసుకొని వైసిపి పార్టీని రద్దు చేయాలని కోరారు.

బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి ఆదేశాలిచ్చాం



ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ

తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : టిటిడితో సహా అన్ని ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీకి ఆదేశాలిచ్చామని ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజి తెలిపారు. బుధవారం ఉదయం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల విలేకరులతో మాట్లాడుతూ త్వరలో అన్ని ప్రభుత్వ శాఖల్లో బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి ఆదేశాలిచ్చామని, ఎపిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్, ప్రమోషన్‌లను పూర్తి స్థాయిలో అమలయ్యేలా చూస్తామన్నారు. అలాగే స్వామి వారి దర్శనం చాలా బాగా జరిగిందని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు.

రాఘవేంద్రస్వామికి శేషవస్త్రం సమర్పించిన టిటిడి ఇఓ



తిరుపతి, మేజర్‌న్యూస్ : కర్నూలు జిల్లా, మంత్రాలయంలోని శ్రీ గురురాఘవేంద్ర స్వామి వారి 346వ ఆరాధన మహోత్సవాల సందర్భంగా టిటిడి తరవున ఇఓ అనిల్ కుమార్ సింఘాల్ బుధవారం ఉదయం శేష వం సమర్పించారు. హైందవ సనాతన ధర్మ వ్యాప్తికి కృషి చేసిన సద్గురువులు భగవత్ భాగవత సేవల దృష్ట్యా 2006వ సంవత్సరం నుంచి శ్రీ రాఘవేంద్రస్వామి వారికి శ్రీవారి శేష వస్త్రాన్ని టిటిడి సమర్పిస్తోంది. సాక్షాత్తు శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కృపతో 1595వ సంవత్సరంలో తమిళనాడులోని కావేరిపట్నంలో తిమ్మన్న భట్ట, గోపికాంబ దంపతులకు రాఘవేంద్రస్వామి వారు జన్మించారు. శ్రీరాఘవేంద్రస్వామి పూర్వాశ్రమ నామధేయం కూడా వెంకన్న భట్ట. వెంకటాచార్యగా ప్రశస్తి. ముందుగా మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్రస్వామి వారి మఠాధిపతి సుబుదేంద్రతీర్ధ స్వామి వారికి టిటిడి ఇఓ అనిల్‌కుమార్ సింఘాల్ శేష వస్త్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీ సుబుదేంద్రతీర్ధ స్వామి ఇఓను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పార్‌పత్తేదార్ గురురాజారావు పాల్గొన్నారు.

పంద్రాగస్టు వేడుకలను పరిశీలించిన కలెక్టర్



చిత్తూరు, మేజర్‌న్యూస్ : తారకరామా స్టేడియంలో పంద్రాగస్టు రాష్ట్ర స్థాయి వేడుకల ఏర్పాట్లను తిరుపతి అర్బన్ ఎస్పి అభిషేక్ మహంతితో కలిసి జిల్లా కలెక్టర్ పి.ఎస్. ప్రద్యుమ్న పరిశీలించారు. ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తపరిచారు. బుధవారం మధ్యాహ్నం రోజు వారి పరిశీలనలో భాగంగా ఏర్పా ట్లను పరిశీలించి సంబంధిత పనులు కేటా యించిన అధికారులకు తగుసూచనలు చేశారు. స్టేడియం ముఖద్వారం, విఐపి ల ప్రవేశ ద్వారాలను అందంగా తీర్చిదిద్దాలన్నారు. జిల్లాలో ప్రముఖ స్వాతం త్ర్య సమరయోధుల చిత్రాలను ఫ్లెక్సీల ద్వారా డిస్‌ప్లే చేయాలని సూచించారు. గ్యాలరీలను ఎ, ఎఎ, బి, బి1, బీ2లుగా విభజించి ప్రాధాన్యతా క్రమంలో రాష్ట్ర మన్త్రులకు ఎమ్మెల్యేలకు, ఎంఎల్‌సిలకు, స్థానిక సంస్థల ప్రతినిధులకు ఏర్పాటు చేయాలని తెలిపారు. 15న వేడుకలు వీక్షించడానికి వచ్చే సామాన్య ప్రజలు యూనివర్శిటి మొదటి గేటు ఎదురుగా ఉన్న ప్రవేశ మార్గం నుంచి 8.30 గంటలలోవు చేరుకోవలసి ఉంటుందని అన్నారు. స్టేడియంలో చేస్తున్న భద్రతా ఏర్పాట్లు, మార్కింగులు, పోలీస్ వందనం, కవాతు తదితరాలపై మ్యాప్ ద్వారా కలెక్టర్‌కు ఎస్‌పి వివరించారు. స్టేడియంలో ఎల్‌ఇడి స్క్రీన్లను ఏర్పాటు చేసే ప్రదేశాలను గుర్తించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈనెల 10 నుంచి రిహార్సల్స్ ప్రారంభమవుతాయని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే విద్యార్థులు పోలీసు ఫోర్ట్ వాల్ వెనుక వేచి ఉండి సమయం మేరకు ప్రదర్శనలిచ్చి పడమటి రైల్వే స్టేషన్‌వద్దగల ప్రవేశమార్గం వద్దనున్న గ్యాలరీలలో కూర్చోవలసి ఉంటుందని తెలిపారు.

నామినేషన్‌కు ఇరు పార్టీల మేయర్ అభ్యర్థులు



కాకినాడ, సూర్య ప్రతినిధి : కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల షెడ్యూల్ ఖరారై మూడవ రోజుకు చేరడంతో ముమ్మరంగా బుధ వారం నామినేషన్లు దాఖలు అయ్యాయి. అయితే టిడిపి అభ్యర్థుల పేర్లు ఖరారు కానప్ప టికీ ఇప్పటికే ఎమ్మెల్యే నుండి గ్రీన్ సిగ్నల్ అందుకున్న పలువురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అదే విధంగా వైఎస్సా ర్ సీపీ నుండి కూడా పలు నామి నేషన్లు దాఖలు అయ్యాయి. ఇదిలా వుండగా కొన్ని డివిజన్లలో వైఎస్సార్ సీపీకి, మరికొన్ని డివిజన్లలో టిడిపికి అభ్యర్థుల కొరత ఉన్నట్టు స్పష్టమవుతోంది. ఉదాహరణకు 45వ డివిజన్ నుండి టిడిపి తరపున కర్రి శైలజా శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేయగా అక్కడ వైసీపీకి బలమైన అభ్యర్థి దొరకలేదనేది చర్చనీయాంశమైంది. అలాగే 43వ డివిజన్ నుండి జల్లిగంపల దినేష్‌పవన్ కుమార్ (జెడి.పవన్‌కుమార్) నామినేషన్ వేయగా అతనిపై పోటీ చేసేందుకు వైసీపీ నుండి బలమైన అభ్యర్థి కన్పించడం లేదని తెలుస్తోంది. ఈ డివిజన్ నుండి మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్, మాజీ కార్పొరేటర్ ఇనుకొండ పట్టాభిరామయ్య తొలుత పోటీ చేస్తారని భావించిన ప్పటికీ చివరి నిముషంలో విరమించుకున్నట్టు తెలుస్తోంది. అదేవిధంగా 47వ డివిజన్ జనరల్ ఉమెన్‌కు కేటాయించగా, ఇక్కడ టికెట్టు ఆశించిన కొల్లాబత్తుల రాజ్యలక్ష్మి ఎస్సీ మహిళ కావడంతో అధికార పార్టీ వేరొక జనరల్ మహిళను ఎంపిక చేసే ప్రయత్నం చేస్తోంది. దీంతో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు రాజ్యలక్ష్మి సిద్ధమవుతోంది. వైఎస్సార్ సీపీ మేయర్ అభ్యర్థిగా ప్రచారం జరుగుతున్న రాగిరెడ్డి చంద్రకళా దీప్తి గురువారం ఉదయం 10.30 గంటలకు సిబిఎం ఎయిడెడ్ స్కూల్‌లో నామినేషన్ దాఖలు చేయను న్నారు. అదేవిధంగా టిడిపి తరపున మేయర్ అభ్యర్థిగా ప్రచారం జరుగుతున్న అడ్డూరి లక్ష్మి శ్రీనివాస్ 11.30 గంటలకు శాంతినగర్ రామకృష్ణ పబ్లిక్ స్కూల్‌లో నామినేషన్ దాఖలు చేస్తున్నారు. అలాగే మేయర్ రేసులో ఉన్న టిడిపి నగర అధ్యక్షులు సుంకర తిరుమలకుమార్ సతీమణి సుంకర పావని 28వ డివిజన్‌లోను, మాకినీడి శేషకుమారి 41వ డివిజన్‌లో నామినేషన్లు దాఖలు చేయ నున్నారు.



అమృత వాక్కులు

- భగవద్భక్తి పుస్తకాలు చదవడం వల్ల రాదు. చదివి ఎవరూ పారమార్థికులు కాలేరు. అందులో చెప్పబడిన ధర్మాలు ఆచరిస్తే సార్థకత.
- భగవత్సాక్షాత్కారానికి మనస్సును పూర్తిగా స్వాధీన పరచుకోవాలి. యోగి మనస్సుకు లొంగకుండా, మనస్సునే ఎల్లప్పుడూ తన స్వాధీనంలో ఉంచుకోవాలి.

సూర్య ఆరాధన

శ్రావణ మాసంలో శ్రీ రేణుకా ఏల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న హిజ్రాలు....

అది పూనా నగరంలోని నానాపేట్ ప్రాంగణం. ఈ ప్రాంగణంలో అధికంగా హిజ్రాల కుటుంబాలకు చెందినవారు నివసిస్తుంటారు. వీరి ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఏల్లమ్మ కావడంతో, వారు అమ్మవారిని ఎంతో భక్తి,శ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహిస్తుంటారు. ప్రతి ఏటా శ్రావణ మాసం వచ్చిందంటేచాలు,హిజ్రాలు ఎంతో ఆనందంతో అమ్మవారికి భక్తిపూర్వకంగా ప్రత్యేక పూజలు నిర్వహించడంలో పూర్తిగా నిమగ్నమవుతుంటారు. అందుకే వారు ఈ ప్రాంగణంలోనే "శ్రీ రేణుకా ఏల్లమ్మ " ఆలయాన్ని దేదీవ్యమానంగా అతి సుందరంగా నిర్మించారు. తర తరాలుగా ఇక్కడి హిజ్రాలు ఎంతో భక్తి భావంతో "శ్రీ రేణుకా ఏల్లమ్మ" ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రత్యేక పూజలను గురువులు దీపక్ వామన్ భోంస్లే,గురుజీ రాజు భాయ్ ఖోప్‌డేల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరుపబడుతున్నాయి.

ప్రతి ఏటా శ్రావణ మాసంలో రెండో సోమవారం రోజున పూనాలోని నానాపేట్‌లోని శ్రీ రేణుక ఏల్లమ్మ ఆలయంనుంచి హిజ్రాలు ప్రత్యేకంగా కొల్హాపూర్‌లోని శ్రీ వైభవ లక్ష్మిమాత (శ్రీ మహాలక్ష్మి మాత) దేవాలయానికి అమ్మవారి ఘటం



విగ్రహాన్ని తీసుకువచ్చి అమ్మవారి దర్శనం చేయించడం చాలా ఏళ్లుగా అనాదిగా వస్తున్న ఆచారం. అందుకు కారణం శ్రీ రేణుకా ఏల్లమ్మ మాతా సాక్షాత్తూ శ్రీమహాలక్ష్మిమాతకు చెల్లెలు కావడం గమనార్హం. అక్కడినుంచి అమ్మవారి ఘట విగ్రహాన్ని కర్ణాటకలోని బెల్గాం జిల్లాలోని సౌంధతి వద్దగల శ్రీ రేణుక ఏల్లమ్మ ఆలయానికి భారీ ఊరేగింపుతో తీసుకెళ్ళి,అక్కడ అమ్మవారికి స్నానం,అభిషేకంవంటి పూజ కార్యక్రమాలతోపాటు అమ్మవారి కథను వినిపించడమేగాక, ప్రతి ఏటా హిజ్రాలు అక్కడి సమీప నదిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. ఈనెల 16వ తేదిన, 22వ తేదిన నానాపేట్‌లోని శ్రీ రేణుకా ఏల్లమ్మ ఆలయంలో పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని గురువులు దీపక్ వామన్ భోంస్లే,గురూజీ రాజు భాయ్ ఖోప్‌డేలు "మేజర్‌న్యూస్"కు తెలిపారు. ప్రతి ఏటా తుల్జాపూర్‌లోని శ్రీ తుల్జా భవాని ఆలయంలో, శ్రీ రేణుక ఏల్లమ్మ ఆలయం తరపునుంచి కొల్హాపూర్‌లోని శ్రీ మహాలక్ష్మి ,కాళి మాతలకు ఆలయంలో తాము నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటామని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాణాల్లో ఆనాడు జమదగ్ని ఋషి తన కొడుకు అయిన పరశురాంను తల్లి అయిన రేణుక ఏల్లమ్మ మాత శిరస్సును ఖండించమని ఆదేశిస్తారు. అందుకు పరశురాంకూడ తండ్రి ఆజ్ఞను పాటించి,జన్మ నిచ్చిన కన్న తల్లిని గొడ్డలితో శిరస్సును ఖండిస్తాడని వారు గుర్తుచేశారు. కన్న తల్లి శిరస్సును ఖండించిన తర్వాత పరశురాంను జమదగ్ని ఋషి ,కన్న కొడుకును, నా ఆజ్ఞను పాటించినందుకు, నువ్వు ఏదైన కోరిక కోరుకోమని చెప్పడంతో, ఒక్కసారిగా పరశురాం తాను గొడ్డలితో అతి క్రూరంగా కన్న తల్లి శిరస్సును ఖండించినందున, తిరిగి నా కన్న తల్లిని బతికించాలని తండ్రికి తన కోర్కెను విన్నవిస్తాడు. అందుకు తండ్రి జమదగ్ని ఋషి, కొడుకు పరశురాంకు ఇచ్చిన మాట ప్రకారం తిరిగి శ్రీ రేణుకా ఏల్లమ్మ మాతకు పునర్ జన్మను ప్రసాదిస్తాడని వారు గుర్తుచేశారు. ఈ సృష్టిలో శ్రీ రేణుకా ఏల్లమ్మ తల్లి ఎంతో శక్తివంతమైనదని, ఏభక్తులైతే అమ్మను ఎంతో నిష్టతో,భక్తిభావంతో పూజిస్తారో, వారి కుటుంబాల్లో సుఖ,శాంతులు కలుగడమేగాక, ఐశ్వర్యం,సమృద్ధి కలుగుతాయని వారు చెప్పారు. ఈ పూజ కార్యక్రమంలో సమీరా తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా ఇక్కడి ఆలయంలో నిర్వహించే పూజ కార్యక్రమానికి పలువురు మంత్రులు,ఎం.పి.లు,ఏమ్మెల్యేలు తదితరులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని హిజ్రాలనుంచి ప్రత్యేక ఆశీర్వాదాలు అందుకోవడం ఇక్కడి ప్రత్యేకత. హిజ్రాలు అమ్మవారికి ఎంతో భక్తిభావంతో పూజిస్తుండడంతో, భక్తులకుకూడ హిజ్రాలు అమ్మవారి దూతలుగా భావించి, ప్రత్యేకంగా హిజ్రాలచేత భక్తులు ప్రత్యేక ఆశీర్వాదాలు పొందుతుండడమేగాక,వీరిద్వారా ఆశీర్వాదాలు పొందితే,సాక్షాత్తూ శ్రీ రేణుకా ఏల్లమ్మ అమ్మవారినుంచి ప్రత్యేక ఆశీర్వాదాలు పొందిన అనుభూతి కలుగుతుందనే భావం భక్తుల్లో బలంగా ఉంది. ఏదిఏమైన సమాజంలో హిజ్రాలపట్ల ప్రజల్లోకూడ కొంతమేరకు భక్తిభావం ఉంది,అందుకే,అమ్మవారి ఆలయానికివచ్చే భక్తులు తప్పని సరిగ్గా హిజ్రాలనుంచికూడ ప్రత్యేక ఆశీర్వాదాలు పొందడమేగాక, వారికి ప్రత్యేకంగా కానుకలుకూడ అందజేయడం తరతరాలుగా వస్తున్న ఆచారం.

- గోగికార్ శ్రీనివాస్‌జీ



అన్నవరాలిచ్చే అన్నవరం సత్యదేవుడు





కోరిన కోర్కెలు తీర్చే భక్త వరదుడు అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి. అన్న వరాలు ఇచ్చే స్వామిగా, భక్తుల కొంగు బంగారంగా అన్నవరం సత్యనారాయణస్వామి దేవస్థానం ప్రసిద్ధికెక్కింది. సత్యనారాయణ స్వామికి కుడి పక్కన ఈశ్వరుడు, ఎడమ పక్కన అనంతలక్ష్మి అమ్మవారు దర్శనమిస్తారు. ఇలా ఒకే పీఠంపై ఉండే దేవాలయం మరెక్కడా లేదు. ఇక్కడ ప్రతిరోజూ సుప్రభాతసేవ మొదలుకొని ప్రత్యేక కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహిస్తూనే ఉంటారు. నిత్యం వేల సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ప్రధానంగా ఈ దేవాలయం వివాహాది శుభకార్యాలకు ఎంతో ప్రసిద్ధి గాంచింది. వివాహం చేసుకున్న నూతన వధూవరులు తప్పనిసరిగా సత్యదేవుని వ్రతమాచరిస్తారు. ప్రతిరోజూ వ్రతాలు, నిత్యకల్యాణం కొండపై నిర్వహిస్తారు...అంతటి పవిత్రమైన అన్నవరం సత్యదేవుని పుణ్యక్షేత్రం గురించి తెలుసుకుందాం.

స్థల పురాణం...

అది 1981...ఖర నామ సంవత్సరం...శావణ శుద్ధ విధియ.. .రత్నగిరి పర్వతాలపై అంకుడు చెట్టు పక్కన తాను వెలుస్తున్నానని గోర్స దివానం జమిందార్ రాజా ఇనుగంటి



వెంకట రామారాయలుకు శ్రీసత్యదేవుడు కలలో సాక్షాత్కారించి చెప్పినట్లు ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తోంది. కలలో తనకు ప్రత్యక్షమైన విషయాన్ని గ్రామ పెద్దలకు రాజావారు వివరించడంతో వారంతా కలిసి స్వామివారి విగ్రహాల కోసం వెతికారట. కలలో చెప్పినట్టుగానే అంకుడు చెట్టు వద్ద శ్రీ సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్ల విగ్రహాలు లభ్యమవ్వడంతో తాత్కాలికంగా పందిరివేసి విగ్రహాలను ప్రతిష్ఠించారట. అనంతరం స్వామి వారి ప్రధానాలయాన్ని రథాకారంలో నిర్మించారు. ఆలయంలో శ్రీ గణపతి అతిథ్యం, అంబికా మహేశ్వరులనందును శ్రీ మత్రిపాద్విభూతి మహా వెకుంఠ నారాయణ మహాయంత్రం ఉపరితమలమున, శ్రీ సత్యదేవునికి ఎడమ పక్కన శ్రీ అనంతలక్ష్మి సత్యవతిదేవి అదేవిధంగా దక్షిణ భాగమున శ్రీమహేశ్వరునితో వెలిశారు. సహజ ప్రకృతి రమణీయ ప్రదేశాలతో పంపానదీ తీరాన రత్నగిరి కొండపై నిత్యతోరణం, పచ్చతోరణంగా మహవెభవోపేతంగా భాసిల్లుతోంది ఈ క్షేత్రం..

దర్శనీయ క్షేత్రాలవి...

దేవస్థానం పరిసరాల్లో అనేక దర్శనీయ క్షేత్రాలున్నాయి. కొండదిగువున ఘాట్‌రోడ్డు ప్రారంభంలో గ్రామ దేవత శ్రీ నేరుళ్లమ్మ తల్లి ఆలయం, తొలిమెట్టు వద్ద శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయం, కొండపైకి వచ్చే మెట్ల మార్గంలో మధ్యలో వనదుర్గ అమ్మవారి ఆలయం, రత్నగిరి కొండపై క్షేత్రపాలకులు సీతారామచంద్రుని ఆలయం ఉన్నాయి. ముఖ్యంగా ఫలభాయంత్రం అదేనండి సూర్యగడియారం..ఇక్కడి ప్రత్యేకత. ఈ గిడాయారం సూర్య కాంతితో కాలాన్ని తెలుపుతుంది.

కొండపై ప్రకృతి చికిత్సాలయం...

రత్నగిరి కొండపై భక్తుల ఆయురారోగ్యాల కోసం ప్రకృతి చికిత్సాలయం ఉంది. శ్రీ సత్యదేవ యోగ ప్రకృతి చికిత్సాలయం పేరుతో నిష్ణాత్తులైన యోగ విద్య నిపుణులు, ప్రకృతి వెద్య నిపుణుల ఆధ్వర్యంలో చిక్సిత అందిస్తారు. ఇక్కడ స్త్రీ, పురుషులకు వేర్వేరు చికిత్సా విభాగాలు ఉన్నాయి. చికిత్సకు అత్యాధునిక పరికరాలు, ప్రత్యేక ధ్యాన మందిరం, గ్రంథాలయం, యోగ సాధనకు సువిశాలమైన హాలు, పౌష్టికాహారం, మినరల్‌వాటర్ తదితర ఏర్పాట్లు చేశారు.

సకల శుభదాయకం సత్యదేవుని వ్రతం..

సత్యదేవుని వ్రతానికి ఎంతో విశిష్టత ఉంది. నిత్యం వందల సంఖ్యలో వ్రతాలు కొండపై జరుగుతుంటాయి. సత్యదేవుని ఆలయంలో జరిగే ప్రధాన పూజ సత్యదేవుని వ్రతం. కలియుగంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, దారిద్ర్యం, తొలిగే మార్గం చెప్పమని ఋషులు నారధుడిని కోరగా.. కలియుగ దైవవెన శ్రీ సత్యదేవుని వ్రతమాచరిస్తే అన్ని సమస్యలు తీరతాయని చెప్పినట్లు స్థలపురాణం చెబుతోంది. ఈ వ్రత కథ ఐదు అధ్యాయాల్లో ఉంటుంది. రోజూ ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ వ్రతాలు నిరంతరాయంగా జరుగుతుంటాయి. వ్రతం చేయించుకునే సమయంలోనే టికెట్టు తీసుకోవచ్చు. వ్రతమాచరించే భక్తులు మాత్రం టికెట్టు తీసుకుని వారి వెంట కేవలం కొబ్బరికాయలు, అరటిపళ్లు తీసుకొస్తే సరిపోతుంది. మిగిలిన పూజా సామగ్రి, స్వామివారి రూపు, పసుపు, కుంకుమ, తమల పాకులు, పత్రి తదితర పూజా సామగ్రిని దేవస్థానమే సమకూర్చుతుంది. వ్రతానికి బార్య, భర్త, పిల్లలను అనుమతిస్తారు. ప్రతీరోజూ ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకూ శ్రీస్వామివారి నిత్యకల్యాణం జరుగుతుంది. దీనికి భక్తులు ఎటువంటి పూజాసామగ్రి తెచ్చుకోనవసరం లేదు. 750 రూపాయల టికెట్టును మాత్రమే తీసుకోవాలి. పూజాసామగ్రినంతటిని దేవస్థానంమే సమకూరుస్తుంది. అంతేకాకుండా కల్యాణం చేయించుకునేవారికి కండువా, జాకెట్టు ముక్క, ప్రసాదం, బంగీప్రసాదం అందజేస్తారు.

స్వామికి నిత్యం జరిగే పూజలు..

ఆలయంలో నిత్యం తెల్లవారు జామున 3.30 గంటలకు సుప్రభాతసేవ మెదలుకుని అనేక పూజా కార్యక్రమాలుంటాయి. తెల్లవారుజామున 5 గంటలకు ధూపసేవ, 6 గంటలకు బాలభోగం, మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన, రాత్రి 7.30 గంటలకు దర్బారుసేవ, రాత్రి 8.30 గంటలకు ఏకాంతసేవ నిర్వహిస్తారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ స్వామి వారి దర్శనానికి అనుమతిస్తారు. ఇక ఇతర పూజల విషయానికి వస్తే... ప్రతీనెల మఖనక్షత్రం రోజున శ్రీ స్వామివారి మూలవరులకు అభిషేకం,శ్రీస్వామివారి లక్షపత్రి పూజ, అమ్మవారికి లక్షకుంకుమార్చన, పవళింపు సేవ తదితర కార్యక్రమాలు జరుగుతాయి.అంతే కాదు రత్నగిరిపై సప్త గో పూజ నిత్యం జరుగుతుంది.

దేవస్థానంలో జరిగే ఉత్సవాలు..

నిత్య కళ్యాణం పచ్చతోరణంగా భాసిల్లుతున్న అన్న వరం క్షేత్రంలో ఏడాది పొడుగునా ఏదో ఒక ఉత్సవం జరుగుతూనే ఉంటుంది. చెత్రశుద్ధ పాడ్యమి పంచాంగ శ్రవణం, చెత్రశుద్ధ అష్టమి నుండి బహుళపా పాడ్యమి వరకూ శ్రీరామ నవమి కల్యాణ ఉత్సవాలు జరుగుతాయి. చెత్ర బహుళ షష్ఠి నుంచి అమావాస్య వరకు కనకదుర్గఅమ్మవారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. వెశాఖ శుద్ధ దశమి లగాయితు బహుళ పాడ్యమి వరకూ శ్రీ సత్యదేవుని బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.



యాక్షన్ తరహాలో స్పైడర్ టీజర్

సూపర్ స్టార్ మహేష్ బాబు తాజా చిత్రం స్పైడర్ టీజర్ మహేష్ బాబు పుట్టిన రోజు ఆగష్టు 9న ఉదయం విడుదలైంది. దీంతో ఈ టీజర్ కోసం ఎన్నాళ్లగానో ఎదురుచూస్తున్న అభిమానులు సోషల్ మీడియాలో తెగ హడావుడి చేసేస్తున్నారు. పైగా మహేష్ బాబు పుట్టినరోజు కావడంతో వాళ్ళ ఆనందం రెట్టింపైంది. ఇక టీజర్ విషయానికొస్తే ఎక్కువగా సినిమాలోని యాక్షన్ కంటెంట్ ను ఎలివేట్ చేసే విధంగా ఉందీ టీజర్. మహేష్ తో పాటు విలన్ పాత్ర చేస్తున్న ఎస్.జె సూర్య చెప్పే డైలాగ్స్, యాక్షన్ సీక్వెన్సులు బాగా ఆకట్టుకుంటున్నాయి. వాటికి హారీశ్ జైరాజ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా పర్ఫెక్ట్ గా సెట్టైపోయింది. దీంతో సినిమాపై కూడా అభిమానుల్లో, ప్రేక్షకుల్లో నమ్మ కాలు ఇంకాస్త పెరిగాయి. తెలుగుతో పాటు తమిళంలో కూడా సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయనున్నారు.





సాయిధరమ్‌తేజ్ వి.వి.వినాయక్ భారీ చిత్రం

మెగా హీరో సాయిధరమ్ తేజ్ కథానాయకుడిగా, లావణ్య త్రిపాఠి కథానాయికగా సి.కె.ఎంటర్టైన్‌మెంట్స్ ప్రై. లిమిటెడ్ పతాకంపై సెన్సేషనల్ డైరెక్టర్ వి.వి.వినాయక్ దర్శకత్వంలో ప్రొడక్షన్ నెం.4గా సి.కళ్యాణ్ నిర్మిస్తున్న భారీ చిత్రం బుధవారం ఉదయం 9.27 గంటలకు ప్రారంభమైంది. మెగాస్టార్ చిరంజీవి చిత్ర యూనిట్‌కి ఆల్ ది బెస్ట్ అంటూ అందించిన ఆశీస్సులతో ఈ చిత్రాన్ని ప్రారంభించారు. హీరో సాయి, దరమ్‌తేజ్‌పై తీసిన ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ రచయిత పరుచూరి వెంకటేశ్వరరావు క్లాప్ నివ్వగా, మరో ప్రముఖ రచయిత సత్యానంద్ కెమెరా స్విచ్చాన్ చేశారు. ఈ చిత్రానికి కథ, మాటలు అందించిన ఆకుల శివ ఫస్ట్ షాట్‌ని డైరెక్ట్ చేశారు. హీరో సాయిధ రమ్ తేజ్ తల్లిగారైన శ్రీమతి విజయదుర్గ స్క్రిప్ట్‌ని అందించారు. ఇప్పటివరకు చేసిన సినిమాలతో ఎనర్జిటిక్ హీరోగా పేరు తెచ్చుకున్న సాయిధరమ్‌తేజ్, పవర్‌ఫుల్ సినిమా లకు చిరునామా అనిపించుకుంటున్న వి.వి.వినాయక్ మొదటి కాంబినేషన్‌లో రూపొందుతున్న మరో పవర్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఇది. ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ సెప్టెంబర్ మొదటి వారంలో ప్రారంభ మవుతుంది. సాయిధరమ్‌తేజ్, లావణ్య త్రిపాఠి జంటగా నటించే ఈ చిత్రంలో ప్రముఖ తారాగణం ముఖ్యపాత్రలు పోషిస్తారు. ఈ చిత్రానికి కథ, మాటలు: ఆకుల శివ, సినిమాటోగ్రఫీ: విశ్వేశ్వర్, ఎడిటింగ్: గౌతంరాజు, ఆర్ట్: బ్రహ్మ కడలి, మేకప్: బాషా, కాస్ట్యూమ్స్: వాసు, స్టిల్స్: శ్రీను, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్: జి.జి.కె.రాజు, సతీష్ కొప్పినీడి, కోడైరెక్టర్స్: సూర్యదేవర ప్రభాకర్ నాగ్, వుల్లారావు కొప్పినీడి, సహనిర్మాతలు: సి.వి. రావు, పత్స నాగరాజా, నిర్మాత: సి.కళ్యాణ్, స్క్రీన్‌ప్లే, దర్శ కత్వం: వి.వి.వినాయక్. ఈ చిత్రంలో నటించే ఇతర నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల ఎంపిక జరుగుతోంది.



అందుకే యాక్షన్‌ను వదలను –దర్శకుడు బోయపాటి శ్రీను

బన్నీ, సింహ, లెజెండ్, సరైనోడు లాంటి యాక్షన్ చిత్రాలకు దర్శకత్వం వహించి మాస్ ను ఊరమాస్ చేసిన దర్శకుడు బోయపాటి శ్రీను ఇప్పటి వరకు స్టార్ హీరోలతోనే సినిమాలు చేసి యాక్షన్ లో వారి ఇమేజ్ ను తారా స్థాయికి తీసుకెళ్లిన ఆయన మొదటి సారి అప్ కమింగ్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ తో జయ జానకి నాయక ను తెరకెక్కించారు. ఈ కాంబినేషన్ లో వస్తున్న ఈ చిత్రం శుక్రవారం విడుదల కానుండం తో దర్శకుడు బోయపాటి మీడియా తో ముచ్చటిస్తున్న సందర్భం లో కొన్ని ప్రశ్నలకు జవాబులిస్తూ...

ప్ర: ఎప్పుడూ పవర్ ఫుల్ టైటిల్స్ పెట్టె మీరు ఈసారి సాఫ్ట్ టైటిల్ పెట్ట డానికి కారణం?

జ: అవునండి.. ఈ టైటిల్ కొంచెం భిన్నంగా ఉంటుంది. కానీ కథకి కనెక్టై ఉంటుంది. సినిమా చూశాక టైటిల్ కరెక్టే అనిపిస్తుంది.

ప్ర: అసలు ఈ జయ జానకి నాయక ఎలా ఉండబోతోంది ?

జ: ఇది ప్రతి ఒక్క ప్రేక్షకుడి గుండెను చేరే సినిమా అవుతుంది. భద్ర తర్వాత అదే జానర్లో నేను చేసిన సినిమా. ఎన్నాళ్లగానో ఈ కథ చేయాలని అనుకున్నా. కానీ యాక్షన్ పంథాలోకి వెళ్లడం వలన చేయలేకపోయా. ఇప్పుడు శ్రీనివాస్ ను దృష్టిలో పెట్టుకొని స్టోరీ ప్రిపేర్ చేసుకోవడం తో ఈ సినిమా చేసాను.

ప్ర: శ్రీనివాస్ తో ముందు ఒక ప్రాజెక్ట్ ఆగిపోయింది కదా ఆ కథ ఇదేనా?

జ: లేదు. అది వేరే కథ. అది అప్పటి టైమ్ కి సరిపోయే కథ. ఇది ఇప్పటి టైమ్ కి సరిపోయే కథ.

ప్ర: సరైనోడు తర్వాత పెద్ద హీరోతో సినిమా చేయకుండా చిన్న హీరోతో చేయడానికి కారణం?

జ: సరైనోడు ఒక జానర్, ఇదొక జానర్ సినిమా. నా ఇంతకు ముందు సినిమాల తో పోల్చుకుంటే ఈ సినిమా ఒక పాయింట్ ఎక్కువగానే ఉటుంది తప్ప తగ్గదు. చిన్న హీరో కదా అని నా స్థాయికి తగ్గి సినిమా చేయను. డిస్ట్రిబ్యూటార్లకు నా సినిమా అంటే ఒక అంచనా ఉంటుంది. ఆ అంచనాలకు తగ్గట్టే ఈ సినిమా కూడా ఉంటుంది.

ప్ర: మీ యాక్షన్ డోస్ ను శ్రీనివాస్ క్యారీ చేయగలడా ?

జ: నా సినిమాలో యాక్షన్ హీరోని బట్టే ఉంటుంది. ఎంత హెవీగా ఉన్నా అది హీరోలోనించే వస్తుంది. ఇందులో 24 ఏళ్ల కుర్రాడికి ఎలాంటి యాక్షన్ పెట్టాలో అదే పెట్టాం.

ప్ర: సినిమాలో శ్రీనివాస్ పాత్ర ఎలా ఆకట్టుకుంటుంది ?

జ: సినిమా చూసిన వాళ్ళు శ్రీనివాస్ బాగా యాక్టింగ్ చేశాడు, బాగా ఫైట్స్ చేశాడు, డైలాగ్స్ చెప్పాడు అనరు. ఇలాంటి కుర్రాడు ఒకడు మన ఇంట్లో ఉంటే బాగుటుంది అంటారు.

ప్ర: ఇంతకు ముందు దేవిశ్రీతో ఒక ఇష్యూ జరిగింది. ఇప్పుడు జర్నీ ఎలా సాగింది?

జ: దేవిశ్రీ నాకు చాలా మంచి ఫ్రెండ్. జర్నీలో అలాంటి చిన్న చిన్న ఎదురుదెబ్బలు సాధారణం. ఇప్పుడు అలాంటివి ఏమీ లేవు. ఈ సినిమాకి మంచి మ్యూజిక్ ఇచ్చాడు. కథలో నుండే పాటలు పుట్టాయి కనుక చాలా సులభంగా చేసేశాడు. బిజిఎం అయితే అదరగొట్టాడు.

ప్ర: మీ సినిమాలో యాక్షన్ తప్పనిసరి ఎందుకు ?

జ: యాక్షన్ నా సినిమా కు హెల్తీగా ఉంటుందని నా నమ్మకం. అందుకే యాక్షన్ ను వదలను. ఆ యాక్షన్ కూడా ఎమోషన్ తో కూడి ఉంటుంది. సీట్లలో కూర్చున్న ప్రేక్షకులు కొట్టాలి అంటేనే హీరో కొడతాడు. అంతలా జనానికి కనెక్టవుతుంది.

ప్ర: భారీ బడ్జెట్ అయ్యింటుంది కదా శ్రీనివాస్ తో అదంతా వెనక్కి వస్తుందా ?

జ: ఈ సినిమాలో స్టార్ హీరో లేదు. కానీ మంచి కథ ఉంది. అందుకే ఎలాంటి టెంక్షన్స్ లేదు. ఇక డబ్బులు అంటారా డిస్ట్రిబ్యూటర్లంతా లెక్కలు వేసుకునే సినిమాను కొనుక్కున్నారు.

ప్ర: ఈ సినిమాలో మెసేజ్ ఏమైనా ఉంటుందా ?

జ: ఉంటుంది. నా ప్రతి సినిమాలోను సమాజానికి కావాల్సిన ఏదో ఒక మెసేజ్ ఇస్తాను. ఈ సినిమాలో కూడా ఇచ్చాను. సొసైటీకి మంచి చేయకపోయినా పర్వాలేదు చెడు చేయకుండా ఉంటే చాలు అని చెప్పాను.

రావోయి మాయింటికి గీతావిష్కరణ

తెలుగు హిందీ మలయాళ భాషల్లో పలు చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించిన సాకేత్ సాయి రామ్ దర్శకుడిగా రూపొందిస్తున్న చిత్రం 'రావోయి మాఇంటికి'.. బ్లాక్ పెప్పర్ స్క్రీన్స్ పతాకం పై డాలీ భట్ నిర్మిస్తున్న ఈ చిత్రం లో శ్రీధర్, కావ్యా సింగ్, అవంతిక, సాకేత్, సాయిరాం, తదితరులు నటించిన ఈ చిత్ర గీతావిష్కరణ బుధవారం ఉదయం ఫిలిం ఛాంబర్ లో జరిగింది. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకొని, నిర్మాణాంతర కార్యక్రమాలను జరుపుకుంటోంది. కామెడీ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రేక్షకులను అలరించే కామెడీ ఉంటుందంటున్నారు. పలు చిత్రాల ద్వారా సుపరిచమైన కావ్యా సింగ్ రొమాంటిక్ గా ఆకట్టుకోనుందట, ఇందులో అయిదు పాటలు ఉంటాయి, త్వరలో సినిమా విడుదలకు సన్నాహాలు జరుగుతున్నాయని చిత్ర యూనిట్ పేర్కొన్నారు.

ఈ చిత్రానికి మాటలు శ్రీధర్, సినిమాటోగ్రఫీ: వై. రామాంజనేయులు, ప్రవీణ్ రెడ్డి, ఎడిటింగ్: గోపి సిందం, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కె. దిలీప్ కుమార్ రెడ్డి, కథ- స్క్రీన్ ప్లే- సంగీతం- దర్శకత్వం: సాకేత్ సాయిరాం



కరప్ట్ ఆఫీసర్ కు బోల్డు ఆఫర్లు...



పటేల్ .. సినిమాలో అవినీతి ఆఫీసర్ గా ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బెంగళూరు ముద్దుగుమ్మ ఇప్పుడు సౌత్ ఇండియాలో ఆఫర్ల వర్షం కురుస్తోంది.

పటేల్ .. సినిమాతో ఓ ప్రత్యేక క్రేజ్ ని సంపాదించిన తాన్యా హోప్ కు తమిళ కన్నడ సినిమాల్లో ఆఫర్ల వర్షం కురుస్తోంది. అప్పట్లో ఒకడుండే వాడు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన తాన్యా, రెండు సినిమాలతోనే ఉపేంద్ర సరసన ఛాన్స్ కొట్టేసింది. తెలుగు, కన్నడ భాషల్లో నిర్మితమౌతున్న హోమ్ మినిస్టర్ సినిమాలో లీడ్ రోల్‌ని తాన్యా సొంతం చేసుకుంది.

ప్రస్తుతానికి హోమ్ మినిస్టర్ సినిమాతో పాటు, తమిళంలో హీరో అరుణ్ విజయ్ తో 'తడం' అనే సినిమా చేస్తోంది తాన్యా. కన్నడలో అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ సునిల్ కుమార్ దేసాయి నిర్మిస్తున్న మరో సినిమాకి కూడా సెలెక్టయింది తాన్యా హోప్.



ఆయనకు కథ చెప్పడానికి భయమేసింది

దర్శకుడు హను రాఘవపూడి

కృష్ణగాడి వీర ప్రేమగాథ తో మంచి విజయం అందుకున్న దర్శకుడు హను రాఘవపూడి హీరో నితిన్‌తో చేసిన సినిమా లై. కొత్త తరహా టైటి ల్‌తో రూపొందిన ఈ చిత్రం ఆగస్టు 11న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా హను రాఘవ పూడి మీడియాతో ముచ్చటించారు. అవేంటో ఇప్పుడు చూద్దాం..

ఇదే లై కథ: ఎప్పుడూ అబద్దాలాడే ఒక కుర్రాడు చెప్పిన ఒక అబద్దం అతన్ని ఒక పెద్ద సమస్య లోకి తీసుకెళ్లి పడేస్తుంది. అప్పుడు కథ పూర్తిగా యూ టర్న్ తీసుకుంటుంది. కథలో మంచి మలుపులుంటాయి. ఈ సినిమాలో నరేషన్ కొత్తగా ఉంటుంది. ఇందులో నితిన్ పాత్ర విష యానికి వస్తే అతనెప్పుడూ అబద్దాలకు దగ్గరగా బ్రతుకుతుంటాడు. ఈజీ మనీ కోసం ట్రై చేస్తుం టాడు. పాత బస్తీలోని అతని కథ ఎక్కడికి వెళ్ళింది, ఎలా వెళ్ళింది, దాని వెనుక ఎవరున్నారు అనేదే సినిమా.

విలన్ పాత్ర బలంగా ఉంటుంది: ఇందులో విలన్ పాత్ర చాలా బలంగా ఉంటుంది. అసలు మూడేళ్ళ క్రితం ఆయన పాత్రతోనే ఈ కథ మొదలైంది. పాత వాళ్ళు చేస్తే అందులో వైబ్రేషన్ పోతుంది పైగా కొత్తగా ఉండాలి. అందుకే ఆయన్ను ఎంచుకున్నాను. అసలు ఆయనకు కథ చెప్పడానికి భయమేసింది. చెప్పగానే వెంటనే ఒప్పుకున్నాను

రాని భావాన్ని చూపించదు: బాగా చేసింది. ఆమె నటించదు ప్రవర్తిస్తుంది. రాని భావాన్ని తీసుకొచ్చి ముఖంటలో పెట్టుకోదు. అలా బిహేవ్ చేసి వెళ్ళిపోతుంది. అదే ఆమెకు పెద్ద ప్లస్ పాయింట్. సినిమాలో చూస్తే ఆమెకిది మొదటి సినిమా అనిపించదు అంత బాగా నటించింది.

సినిమా లో హైలెట్స్: ఇందులో 90 శాతం సన్నివేశాలు చాలా బాగుంటాయి. మొగత 10 శాతం కనెక్టింగ్ సీన్స్ ఉంటాయి. అదే కథను జాయిన్ చేస్తాయి. మంచి ఎగ్జైట్మెంట్స్ ఉంటాయి. అర్జున్, నితిన్ పాత్రలు ఎక్కువ హైలెట్ అవుతాయి. అలానే ఈ చిత్రం లో ప్రత్యేకించిన కామెడీ అంటూ ఏం లేదు. ఫన్ కథలోనే ఉంటుంది. మొదటి సినిమా కృఎష్ణగాడి వేరే ప్రేమగాథలో ఇలానే ఫోర్స్ కామెడీ పెట్టాను. ఇందులో అలా లేదు. నాకసలు కథతో సంబంధంలేని కామెడీని సినిమాలో ఎలా పెట్టాలో తెలీదు.

ఆడియో కు రెస్పాన్స్ బాగుంది: ఇంతకు ముందు నా రెండు సినిమాలకి కొత్త సంగీత దర్శకులతోనే చేశాను. కానీ ఈ సారి కావాలనే మణిశర్మగారిని ఎంచుకున్నాను. ఆయన చాలా కష్టపడ్డారు. మంచి మ్యూజిక్ ఇచ్చారు. కొత్తగా చేయాలని ఈ సంగీతం ఇచ్చారు. బిజిఎం చాలా బాగుంటుంది.

తదుపరి చిత్రాలు: నాని, నితిన్‌తో సినిమాలున్నాయి. నాని సినిమాను ఇప్పుడే చేయలేం. ఎందుకంటే అది ఆర్మీ బేస్డ్ సినిమా. మే తర్వాతే చేయగలం. పర్మిషన్ ఇబ్బందులున్నాయి.

జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్ టీజర్ విడుదల

అనురాగ్ ప్రొడక్షన్స్ లో అనురాధ కొత్తపల్లి సమర్పించు 'జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్'. నవీన్ చంద్ర, నివేత థామస్ కలసి నటించిన ఈ చిత్రానికి అజయ్ వోదిరాల దర్శకత్వం వహించగా కొత్తపల్లి రఘు బాబు, కె బి చౌదరిలు సంయుక్తంగా నిర్మస్తున్నారు. ఈ చిత్ర టీజర్ విడుదల కార్యక్రమం మంగళవారం సాయం త్రం జరిగింది. ఈ సందర్భంగా నవీన్ చంద్ర మాట్లాడుతూ చాలా కొత్త కథతో దర్శకుడు అజయ్ తెరకెక్కి స్తున్నారు, ప్రతి లవర్ ఒక ఇడియట్టే. టైటిల్‌లో ఉన్నట్టే నేనొక ఇడియట్ లాంటి లవర్ సినిమా కనిపిస్తాను. అజయ్ కథ చెప్పినప్పుడు చాలా కొత్తగా అనిపించాయి. డైలాగ్స్ చాలా బావున్నాయి. ఈ చిత్రం తరువాత అందరూ నన్ను ఇడియట్ నవీన్ చంద్ర అంటారు, ఖచ్చింతగా అందరికీ నచ్చే లవ్ స్టోరీ అవుతుంది అన్నారు. ఇక నిర్మాత కొత్తపల్లి రఘుబాబు మాట్లాడుతూ కథ అంతా విన్న తర్వాత నవీన్ చంద్ర అయితే సరిపోతాడనిపించి, ఆయనకు కథ చెప్పడం, ఆయన ఓకే చెప్పడం జరిగాయి. నివేదా థామ్స్, నవీన్ మధ్య కెమిస్ట్రీ బాగా కుదిరింది. మేకింగ్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చేశాం. దర్శకుడు అజయ్ చాలా కేర్ తీసుకున్నాడన్నారు. దర్శకుడు సుకుమార్‌గారి దగ్గర నేను ఆర్య నుండి 100% లవ్ మరక పనిచేశాను. సబ్జెక్ట్ బావుంటుంది. ఓ జూలియట్, ఓ ఇడియట్ లవ్ చేస్తే ఎలా ఉంటుందని ఆలోచించి కథ తయారు చేశాం. సీన్స్ అన్నీ బాగా వచ్చాయి. కామెడి, ఎమోషన్స్ అన్ని చక్కగా ఉంటాయి. ఇప్పటికీ నవీన్ అందరూ అందాలరాక్షసి నవీన్ అంటుంటారు. ఈ సినిమాతో జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్ నవీన్‌చంద్ర అంటారని భావిస్తున్నాను. సినిమా చూసినవ్వారు బావుందని చెబుతున్నారు అని దర్శకుడు అజయ్ వోధిరాల తెలిపారు.





అప్పట్లో రాజీవ్ గాంధీని అసమర్ధుడిగా అంచనా వేసిన అమెరికా నిఘా సంస్థ

వాషింగ్టన్ : టెక్నాలజీ పరంగా మన దేశ స్థితిగతులను మార్చిన దివంగత ప్రధాని రాజీవ్ గాంధీని ఓ అసమర్ధుడిగా అమెరికా నిఘా సంస్థ సీఐఏ గతంలో అభిప్రాయ పడింది. ఇందిరా గాంధీ హత్యకు సుమారు రెండేళ్ల ముందు ఇచ్చిన నివేదికలో ఒకవేళ ఇందిర హత్యాన్మరణానికి గురైతే కాంగ్రెస్ పార్టీని నడిపించగల రాజకీయ సమర్ధత రాజీవ్‌లో లేదని సీఐఏ పేర్కొంది. అదే జరిగితే కాంగ్రెస్ పార్టీ బలహీనపడడం ఖాయమని అభిప్రాయపడింది. అయితే, ఊహించని విధంగా 1984 అక్టోబర్‌లో ఇందిర దారుణ హత్యకు గురి కావడం, ఆమె వారసత్వాన్ని రాజీవ్ కొనసాగించడం జరిగింది. మన దగ్గర 'సమాచార హక్కు'లాగే అమెరికాలో 'ఫ్రీడమ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్' యాక్ట్ ఉంది. ఈ సదుపాయం ద్వారా సేకరించిన 'ఇండియా ఇన్ ది మిడ్ 1980స్: గోల్స్ అండ్ చాలెంజెస్' అనే డాక్యుమెంట్‌లో ఈ విషయం వెల్లడైంది. ఒకవేళ ఇందిర మరణం సంభవిస్తే రాజకీయ నేతగా రాజీవ్ ఎలా ఎదుగుతాడనే విషయాన్ని అంచనా వేయడం కష్టమని ఈ డాక్యుమెంట్‌లో సీఐఏ తెలిపింది. వయసులో చిన్నవాడు కావడం, రాజకీయాల పట్ల అవగాహన లేకపోవడమే దీనికి కారణమని పేర్కొంది. ఒకవేళ ప్రధాని పదవిని రాజీవ్ చేపట్టినా, తన తల్లిలా గొప్ప రాజకీయ వ్యూహకర్తగా ఎదగకపోతే అతని అధికారం స్వల్ప కాలానికే పరిమితం కావచ్చని అంచనా వేసింది. పార్టీని నడిపించగలిగిన ఇతర నేతల్లో రక్షణ శాఖ మంత్రి ఆర్. వెంకట్రామన్, విదేశాంగ శాఖ మంత్రి పీవీ నరసింహారావు, ఆర్థిక శాఖ మంత్రి ప్రణబ్ ముఖర్జీ, పరిశ్రమల శాఖ మంత్రి ఎన్‌డి తివారీ ఉన్నారని సూచించింది.

రాజ్యసభ ఎన్నికల్లో క్షణ క్షణం ఉత్కంఠ

- అమిత్ షా, స్మృతి సునాయాస గెలుపు
- హై డ్రామా మధ్య గెలిచిన అహ్మద్ పటేల్
- మోడీ, అమిత్‌లకు షాక్!
- అహ్మద్ పటేల్‌ను గెలిపించిన బీజేపీ ఎమ్మెల్యే?
- నన్ను ఓడించేందుకు ఎన్ని ప్రయత్నాలు చేశారో
- నా తదుపరి లక్ష్యం గుజరాతే: అహ్మద్ పటేల్

గాంధీనగర్ : రాజ్యసభకు జరిగిన ఎన్నికల్లో నరాలు తెగే ఉత్కంఠ మధ్య చివరికి కాంగ్రెస్ అభ్యర్థి అహ్మద్ పటేల్ విజయం సాధించారు. పటేల్ విజయంతో కాంగ్రెస్ సంబరాలు చేసుకుంది. విజయం అనంతరం అహ్మద్ పటేల్ ట్వీట్ చేస్తూ సత్యమేవ జయతే అని పేర్కొన్నారు. మంగళవారం గుజరాత్‌లో జరిగిన రాజ్యసభ ఎన్నికలు రాజకీయాల్లో వేడి పుట్టించాయి.

దేశం మొత్తం దృష్టిని తమ వైపు తిప్పుకున్నాయి. బుధవారం తెల్లవారుజాము వరకు హై డ్రామా కొనసా గింది. నరాలు తెగే ఉత్కంఠ మధ్య చివరికి కాంగ్రెస్ అభ్యర్థి అహ్మద్ పటేల్ విజ యం సాధించారు. మరో వైపు బీజేపీ నుంచి పెద్దల సభకు పోటీ పడిన అమిత్ షా, స్మృతి ఇరానీ సులభంగా విజయం సాధించారు. ఒక్క అహ్మద్ పటేల్ విషయంలోనే ఉత్కంఠ నెలకొంది. తమ పార్టీ ఎమ్మెల్యేలు ఇద్దరు క్రాస్ వోటింగ్ కు పాల్పడడంతో వారి వోట్లను రద్దు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేయడంతో టెన్షన్ మొదలైంది. ఫిర్యాదు కారణంగా లెక్కింపు ప్రక్రియ ఆగిపోయింది. చివరికి కాంగ్రెస్ డిమాండ్‌తో దిగివచ్చిన ఈసీ అర్ధరాత్రి సమయంలో ఆ రెండు వోట్లను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది.

ఆ తరువాత వోట్ల లెక్కింపు మొదలైనా రాత్రి 1.15 గంటల సమయంలో ఈసారి బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యేల వోట్ల గోప్యత విషయంలో బీజేపీ అభ్యంతరాల కారణంగా లెక్కింపు ప్రక్రియకు మరోమారు అవరోధం కలిగింది. చివరికి 1.35 గంటలకు లెక్కింపు తిరిగి మొదలైంది.

ఈ ఎన్నికల్లో బీజేపీ నుంచి బరిలోకి దిగిన అమిత్ షా, స్మృతి ఇరాని విజయం సాధించగా ఇటీవల కాంగ్రెస్ నుంచి వచ్చి బీజేపీ తీర్థం పుచ్చుకున్న బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ నుంచి బరిలోకి దిగిన అహ్మద్ పటేల్ విజయం సాధించారు.



మోడీ, అమిత్‌లకు షాక్!

అహ్మద్ పటేల్‌ను గెలిపించిన బీజేపీ ఎమ్మెల్యే?

మంగళవారం రాత్రి నాటకీయ పరిణామాల మధ్య గుజరాత్‌లో ఖాళీ రాజ్యసభ స్థానాల ఎన్నికల్లో కాంగ్రెస్ నేత అహ్మద్ పటేల్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇక్కడ ఖాళీ అయిన మూడు స్థానాల్లో ముగ్గురే పోటీ పడి ఉంటే, ఎన్నికలు లేకుండా ముగ్గురూ ఎన్నికై ఉండేవారే. కానీ, మూడింటిలోనూ పాగా వేయాలన్న ఎత్తుగడతో బీజేపీ మరో వ్యక్తిని పోటీకి నిలిపింది. కాగా, ఇక్కడ మొత్తం 176 మందికి వోట్లు ఉండగా, 45 వోట్లు వచ్చిన వారి విజయం ఖాయమవుతుంది. వోటు వేసిన వారిలో ఇద్దరు ఫిరాయింపు కాంగ్రెస్ ఎమ్మె ల్యేలు తమ వోట్లను బయటకు చూపుతూ వోటుయ వేసినందున వారి వోట్లు చెల్లక పోవడంతో మ్యాజిక్ ఫిగర్ 44కు తగ్గింది. ఇదే కాంగ్రెస్‌కు కలసి వచ్చిన తొలి అదృష్టం. ఆపై పోలింగ్ సమయంలో కాంగ్రెస్‌కు చెందిన 44 మందిలో 43 మంది అహ్మద్ పటేల్‌కు వోటు వేశారు. గెలుపు కోసం అవసరమైన ఆ 44వ వోటు ఎవరు వేశారన్న దానిపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఎలాగైనా అహ్మద్ పటేల్‌ను ఓడించాలని చూసిన బీజేపీ అధినేతలు నరేంద్ర మోడీ, అమి త్ షాలకు ఆ పార్టీ రెబల్ ఎమ్మెల్యే నితిన్ భాయ్ పటేల్ షాకిచ్చినట్టు తెలుస్తోం ది. ఆయన వోటే అహ్మద్‌ను సురక్షిత స్థానానికి చేర్చిందని పలువురు వ్యాఖ్యా నించారు. కాగా, కాంగ్రెస్ మాత్రం జేడీయూ ఎమ్మెల్యే ఛోటూ భాయ్ లేదా ఎన్సీపీ లేదా జీపీపీ పార్టీ ఎమ్మెల్యే ఒకరు తమకు వోటు వేసి ఉండవచ్చని భావి స్తోంది.

నన్ను ఓడించేందుకు ఎన్ని ప్రయత్నాలు చేశారో

నా తదుపరి లక్ష్యం గుజరాతే: అహ్మద్ పటేల్

తాను రాజ్యసభకు ఎన్నిక కాకుండా ఉండేందుకు ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ చేశారని, అయితే చివరికి సత్యమే గెలిచిందని కాంగ్రెస్ సీనియర్ నేత అహ్మద్ పటేల్ పేర్కొన్నారు. రాజ్యసభకు ఐదోసారి ఎన్నిక కావడంపై సంతోషం వ్యక్తం చేసిన ఆయన తనను గెలిపించిన ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్‌లో సత్యమేవ జయతే అని పోస్ట్ చేశారు. తనను ఓడించేందుకు డబ్బును విచ్చలవిడిగా వెదజల్లారని, అధికార బలాన్ని ప్రదర్శించారని ఆరోపించారు. అయినా తన గెలుపును ఆపలేకపోయారని ఎద్దేవా చేశారు. ఇది తాను సాధించిన విజయం కాదని, రాష్ట్రంలో విచ్చలవిడి డబ్బు పంపకం, అధికారం ఓటమి పాలయ్యాయని అభివర్ణించారు. ఇక తన భవిష్యత్ లక్ష్యం గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలేనని మనసులో మాటను అహ్మద్ పటేల్ బయటపెట్టారు. కాగా, రాజ్యసభకు జరిగిన ఎన్నికల్లో నాటకీయ పరిణామాల మధ్య అహ్మద్ పటేల్ విజయం సాధించారు.

'బిగ్ ఫైట్...గుడ్ ఫైట్...గుడ్ విన్' అంటూ అహ్మద్ పటేల్‌ను అభినందించిన మమత

కోలకతా : గుజరాత్ రాజ్యసభ సభ్యుల ఎన్నికలు తీవ్ర ఉత్కంఠ రేపిన సంగతి తెలిసిందే. అయితే, అర్ధరాత్రి దాటిన తరువాత ఫలితాలను వెల్లడిస్తూ, బీజేపీ సభ్యులు ఇద్దరు, కాంగ్రెస్ సభ్యుడు ఒకరు గెలిచినట్టుగా ఈసీ ప్రకటించడంతో హై డ్రామాకు తెర పడింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేత అహ్మద్ పటేల్ విజయంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఆమె అభినందనలు తెలుపుతూ 'బిగ్ ఫైట్, గుడ్ ఫైట్, బిగ్ విన్' అని అన్నారు. గుజరాత్‌లో మంగళవారం జరిగిన మహా సమరంలో, ధర్మయుద్ధంలో గొప్ప విజయం సాధించిన అహ్మద్ పటేల్‌కు అభినందనలు అంటూ ఆమె ట్వీట్ చేశారు. కాగా, సంఖ్యా బలం లేకున్నా బీజేపీ బల్వంత్ సింగ్ రాజ్‌పుత్‌ను బరిలో నిలపడం పట్ల వివిధ వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



ఎమ్మెల్యే పదవికి అమిత్ షా రాజీనామా



గాంధీనగర్ : భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా బుధవారం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. ఇప్పటి వరకు ఆయన గుజరాత్‌లోని నరన్‌పుర ప్రాంతానికి ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నారు. సోమవారం జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో అమిత్ షా విజయం సాధించడంతో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. సీఎం విజయ్ రూపానీ, ఇతర బిజెపి నేతలతో కలసి వెళ్లిన అమిత్ షా తన రాజీనామా పత్రాన్ని గుజరాత్ అసెంబ్లీ స్పీకర్ రమణ్‌లాల్ ఓరాకు సమర్పించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మూడు రాజ్యసభ స్థానాలకు బిజెపి నుంచి అమిత్ షా, స్మృతి ఇరానీ, బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ పోటీ చేశారు. మూడు స్థానాల్లో రెండింటిలో అమిత్ షా, స్మృతి ఇరానీ గెలుపొందగా మరో స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి అహ్మద్ పటేల్ విజయం సాధించారు. రాజ్యసభ సభ్యుడిగా తొలిసారి అమిత్ షా ఎన్నికయ్యారు.

భారత్, చైనాలకు దలైలామా హితబోధ



న్యూఢిల్లీ : డోక్లామ్ స్టాండాఫ్ నేపథ్యంలో భారత్, చైనా మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న తరుణంలో, బౌద్ధ మత గురువు దలైలామా ఇరు దేశాలకు హితబోధ చేశారు. రెండు దేశాలు శాంతి సామరస్యాలతో ఉండాలని, అన్నదమ్ముల్లా కలసి మెలసి ఉండాలని సూచించారు. భారత్‌లో స్వేచ్ఛ ఉంటుందని, తన అభిప్రాయాలను స్పష్టంగా చెప్పే అవకాశం ఇక్కడ ఉంటుందని దలైలామా చెప్పారు. స్వేచ్ఛ లేని ప్రదేశాన్ని తాను ఇష్టపడనని అన్నారు. చైనాలో ఉన్న కమ్యూనిస్ట్ ప్రభుత్వం ఆ దేశ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజాస్వామ్య విధానాలను అవలంబించాలని సూచించారు. ఎంతో చిన్నదైన తమ టిబెట్ దేశం కూడా ప్రజాస్వామ్యబద్ధంగా ఉంటుందని చెప్పారు. ప్రజలే నిజమైన పాలకులని, ప్రజలను చైతన్యవంతులను చేయాలంటే మీడియాపై ఆంక్షలు ఉండరాదని అన్నారు.

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి సొంతం చేసుకోవాలనేదే అందరి కోరిక: పార్లమెంట్‌లో జైట్లీ



న్యూఢిల్లీ : 1962లో చైనాతో జరిగిన యుద్ధం నుంచి ఎంతో నేర్చుకున్నామని రక్షణ శాఖ మంత్రి అరుణ్ జైట్లీ తెలిపారు. మన భద్రతా బలగాలు 1965, 1971 సంవత్సరాలలో జరిగిన యుద్ధాల ద్వారా మరింత బలోపేతమయ్యాయని చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌లో పాకిస్తాన్ ఆక్రమించుకున్న భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలని ప్రతి ఒక్క భారతీయుడు కోరుకుంటున్నాడని తెలిపారు. మన దేశ భద్రతను కాపాడేందుకు సమర్ధమైన భద్రతా బలగాలు మనకు ఉన్నాయని ఆయన అన్నారు. సమస్య తూర్పు నుంచి ఎదురైనా, పడమర నుంచి వచ్చినా సమర్థంగా తిప్పికొట్టగలమని చెప్పారు. క్విట్ ఇండియా 75వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

చైనాను భయపెట్టిన మరో భూకంపం



బీజింగ్ :భూకంపాలు చైనానుభయపెడుతున్నా యి. మంగళ వారం రాత్రి సు చుయాన్ రాష్ట్రంలో సంభ వించిన భారీ భూకంపం ధాటికి వంద మందికి పై గా మృతి చెందగా వేలాది మంది క్షతగాత్రుల య్యారు. భూకంపానికి లక్షలాది ఇళ్లు నేలకూ లాయి. ఓ వైపు సహాయ కార్యక్రమాలు కొనసాగుతుం డగానే జింజి యాంగ్ ప్రాంతంలో మరో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత 6.3గా రిక్ట ర్ స్కేలుపై నమోదైంది. వరుస భూకంపాలతో చైనీయులు వణికిపో తున్నారు.

వంద మందికి పైగా మృతి: వేలల్లో క్షతగాత్రులు... సిచుయాన్ అతలాకుతలం చైనా చిగురుటాకులా వణికిపోయింది. భూకంపం ధాటికి విలవిల్లాడింది. సిచుయాన్ రాష్ట్రంలో సంభవించిన ఈ భూప్రకోపానికి వంద మందికి పైగా ప్రాణాలు కోల్పోగా వేలాది మంది క్షతగాత్రులయ్యారు. లక్షలాది ఇళ్లు నేలమట్టమయ్యాయి. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 7.0గా నమోదైంది. భూమి లోపల 20 కిలో మీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్టు శాస్త్రవేత్తలు గుర్తిం చారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

ఈ భారీ భూకంపానికి కొద్ది సేపటి ముందు కూడా 3.3 తీవ్రతతో ప్రకంపనలు వచ్చినట్టు సమాచారం. 2008లో ఇదే ప్రాంతంలో సంభవించిన భూకంపానికి ఏకంగా 70 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. చైనా చరిత్రలో ఇదే అత్యంత విషాదకరమైన భూకంపం. కాగా, శిథిలాల కింద చిక్కుకున్నవారిని సహాయ బృందాలు వెలికి తీస్తున్నాయి.

చెన్నై నరక కూపంగా మారింది

లైంగిక దాడి, హత్యకు గురైన అమ్మాయి తండ్రి ఆవేదన



చెన్నై : చెన్నై సిటీ నరక కూపంగా మారిందంటూ ఓ తండ్రి ఆవేదన వ్యక్తం చేశాడు. వివరాల్లోకి వెళితే చెన్నైలో తన కుటుంబంతో కలసి ఎంతో హాయిగా జీవిస్తున్న రాజేష్ జీవితం ఫిబ్రవరిలో తలకిందులై పోయింది. తమ పొరుగున ఉన్న ఓ 23 ఏళ్ల నీచుడు చేసిన పనికి రాజేష్ కుటుంబం సర్వనాశనం అయిపోయింది. రాజేష్ ఏడేళ్ల కుమార్తెను తన ఇంటిలోకి తీసుకువెళ్లిన ఆ కామాంధుడు ఆమెపై లైంగిక దాడికి పాల్పడి, ఆపై హత్య చేశాడు. అనంతరం ఆ చిన్నారి మృతదేహాన్ని తగలబెట్టాడు. ఈ ఘటనతో రాజేష్ కుటుంబం అతలాకుతలమైంది. ఆయన భార్య ఇప్పటికీ ఆ ఘటన నుంచి తేరుకోలేకపోయింది. ఐదేళ్ల ఆయన కుమారుడు ఇప్పటికీ ఆ దారుణ ఘటన గురించి భయపడుతూనే ఉన్నాడు. అక్క కోసం ఏడుస్తూనే ఉన్నాడు. ఈ నేపథ్యంలో, తన సర్వస్వం అయిన కూతురును అంతం చేసిన ఆ నీచుడిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చెన్నైలోని మాంగాడు పోలీస్ స్టేషన్‌కు గత ఆరు నెలల్లో ఎన్నో సార్లు వెళ్లానని రాజేష్ చెప్పాడు. అయినా ఇంత వరకు చార్జ్‌షీట్ కూడా వేయలేదని వాపోయాడు. ఈ ఆరు నెలల కాలంలో కమిషనర్ దగ్గర నుంచి కానిస్టేబుల్ వరకు ఎందరో మారిపోయారని, కొత్తగా వచ్చిన ప్రతి అధికారికి జరిగిన ఘటన గురించి వివరిస్తూనే వచ్చానని, ప్రతిసారి కన్నీరు కారుస్తూనే ఉన్నానని, కానీ ఇంత వరకు పోలీసుల వైపు నుంచి ఎలాంటి చర్యా లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ నేపథ్యంలో ఏపీలోని తన సొంత ఊరుకు తన కుటుంబాన్ని తీసుకువెళ్లిపోయానని చెప్పాడు. తన కుమార్తెను హత్య చేసినవాడిని చంపేద్దామనుకున్నానని, కాని వ్యవస్థపై తనకు నమ్మకం ఉందని, చట్ట ప్రకారమే పోరాడుతానని రాజేష్ చెప్పాడు. జరిగిన దానిని మరచిపోయే ప్రయత్నం చేయాలని, జీవన ప్రయాణంలో ముందుకు సాగాలని తనకు తన బంధువులు, స్నేహితులు చెబుతున్నారని, అయితే ఈ నీచుడిని ఇంతటితో వదిలేస్తే మరో చిన్నారి జీవితాన్ని నాశనం చేస్తాడని అన్నాడు. ఆ నీచుడికి మరణ శిక్షను విధించాలని డిమాండ్ చేశాడు. ఇప్పటికే నేరస్థుడైన ఇతను పదేళ్ల పాటు జైలులో ఉంటే మరింత రాటుదేలుతాడని చెప్పాడు. చెన్నైలో అయితే పిల్లలకు మంచి చదువు ఉంటుందనే భావనతోనే ఇక్కడకు వచ్చామని రాజేష్ చెబుతూ, అయితే, పిల్లలకు రక్షణే లేకపోతే చెన్నైలో ఉండి ఏమి లాభమని ప్రశ్నించాడు. ఇప్పుడు తన కుమారుడు తన ఊరిలోని స్కూలుకు వెళుతున్నాడని, గ్రామాలే సురక్షితమని చెప్పాడు. తనను అర్థం చేసుకున్న తాను పని చేస్తున్న సంస్థ విదేశాలకు వెళ్లడానికి కూడా తనకు ఆఫర్ ఇచ్చిందని, అయితే, తన కుమార్తెకు న్యాయం జరిగిన తరువాత, ఆ నీచుడిని ఉరి తీసిన తరువాతే తాను చెన్నైను వదలిపెడతానని చెప్పాడు. మరో వైపు కమిషనర్ విశ్వనాథన్ మాట్లాడుతూ, ఈ వారంలో నిందితుడిపై చార్జ్‌షీట్ దాఖలు చేస్తామని తెలిపారు.

సైకిల్‌పై వెళుతున్న ఇంటర్ అమ్మాయిని అడ్డుకుని చంపేసిన యువకులు



లక్నో : సైకిల్‌పై కళాశాలకు వెళుతున్న ఓ ఇంటర్ అమ్మాయిని ఐదుగురు యువకులు అడ్డగించి వేధించిన ఘటన ఉత్తర ప్రదేశ్‌లో చోటు చేసుకుంది. ఆమె ప్రతిఘటించడంతో దారుణంగా కత్తితో పొడిచి చంపేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే, బాజా అనే గ్రామానికి చెందిన రగ్నీ దుబే (17) రోజూ వలే సైకిల్‌పై కాలేజీకి బయలుదేరింది. ఆమె బాన్సీ దేహ్ అనే ప్రాంతంలోకి రాగానే అదే సమయంలో అక్కడకు రెండు బైకులపై ఐదుగురు యువకులు వచ్చారు. తమతో మాట్లాడాలని ఆమెను వేధించారు. అనంతరం ఆమెను కింద పడేసి కత్తులతో పొడిచారు. ఆ బాలిక తల్లిదండ్రులు విషయాన్ని తెలుసుకుని ఘటన స్థలికి చేరుకుని ఆమెను ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆమె ప్రాణాలు కోల్పోయిందని వైద్యులు చెప్పారు.

మరి రెండు వారాల్లో తెరపైకి రజనీకాంత్ పార్టీ జెండా, అజెండా ప్రకటన?



చెన్నై : దేశవ్యాప్తంగా ఆసక్తిగా ఎదురు చూస్తున్న తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ రాజకీయ రంగ ప్రవేశంపై మళ్లీ వార్తలు ఊపందుకున్నాయి. మరి రెండు వారాల్లో రజనీ తన రాజకీయ పార్టీని ప్రకటించనున్నారని, అప్పుడే జెండా, అజెండాను కూడా ప్రకటిస్తారని గాంధేయ మక్కళ్ ఇయక్కం అధ్యక్షుడు తమిళరువి మణియన్ పేర్కొన్నారు. ఇటీవల రజనీకాంత్‌ను రెండు సార్లు కలుసుకున్నట్లు చెప్పిన ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ, రజనీ మరి రెండు వారాల్లో ప్రజల మధ్యకు రానున్నట్లు తెలిపారు. తనకు సినీ జీవితాన్ని ప్రసాదించిన ప్రజలకు ఏదైనా చేయాలనే గట్టి పట్టుదలతో రజనీ ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేయాలంటే రాజకీయాల్లోకి రావాలని, కాబట్టి తప్పకుండా వస్తానని చెప్పినట్లు వివరించారు. మరి రెండు వారాల్లో రజనీ పార్టీని ప్రకటిస్తారని తమిళరువి తెలిపారు. కాగా, ఇటీవల 'కాలా' చిత్రం షూటింగ్‌లో బిజీ అయిపోయిన రజనీ మళ్లీ రాజకీయాలపై దృష్టి సారించారు. ఇప్పటికే పలువురితో చర్చించినట్లు తెలుస్తోంది. అభిమానులతో రెండో విడత సమావేశం అనంతరం భారీ బహిరంగ సభకు రజనీ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఆ సభలో తన పార్టీని ప్రకటించనున్నట్లు సమాచారం.


హర్యానా బీజేపీ చీఫ్ కుమారుడి అరెస్టు

కొత్త కథనం వినిపించిన పోలీసులు

చండీగఢ్ : చండీగఢ్‌లో యువతిని వెంటాడి వేధించిన కేసులో హర్యానా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్ బరాలా కుమారుడు వికాస్ బరాలాను పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. ఐఏఎస్ అధికారి కుమార్తె వర్ణికా కుందును కారులో వెంబడించి, వేధించి, కిడ్నాప్‌కు ప్రయత్నించిన ఘటన పెను కలకలం రేపిన సంగతి తెలిసిందే. దీనిపై తొలుత కేసు నమోదు చేసేందుకు నిరాకరించిన పోలీసులు బాధితురాలు ఫేస్‌బుక్‌లో ఘటన వివరాలు పోస్టు చేయడంతో వికాస్‌ను అరెస్టు చేశారు. అనంతరం స్టేషన్ బెయిల్ ఇచ్చి విడుదల చేశారు. దీనిపై తీవ్ర విమర్శలు చెలరేగగా, బీజేపీ నేత కుమారుడికి మద్దతుగా పలువురు బీజేపీ నేతలు అర్ధరాత్రి మహిళ ఎందుకు బయటకు వెళ్లిందని ప్రశ్నించారు. దీంతో ఇది మరింత పెను వివాదంగా రూపుదాల్చింది. ఈ నేపథ్యంలో సీసీ ఫుటేజ్ లేదని పోలీసులు చెప్పడంతో అన్ని వైపుల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో సీసీ ఫుటేజ్ సంపాదించిన పోలీసులు, వికాస్‌పై కేసు నమోదు చేసి, బుధవారం ఉదయం పదకొండు గంటలకు విచారణకు రావాలంటూ ఆయన నివాసం ముందు గేటుకు నోటీసులు అంటించారు. దీంతో సుబాష్ బరాలా స్పందించి, తన కుమారుడు అనుకున్న సమయానికి పోలీస్ స్టేషన్‌కు వస్తాడని చెప్పారు. వర్ణిక తన కుమార్తె వంటిదని, తప్పు చేస్తే ఎవరైనా శిక్షించబడాలని అన్నారు. అందుకే నోటీసులు అంటించగానే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోవాలని సూచించానని, మార్గమధ్యంలో ఉన్నాడని, కాసేపట్లో లొంగిపోతాడని తెలిపారు. అయితే, సుభాష్ బరాలా ప్రకటన చేసిన మూడు గంటల తరువాత తీరిగ్గా వికాశ్ బరాలా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. దీంతో ఆయనను పోలీసులు అరెస్టు చేశారు.అనంతరం దీనిపై పోలీసులు మాట్లాడుతూ, స్నేహితుడితో పందెం కాసిన వికాస్ బరాలా...వర్ణికా కుందు కారును వెంబడించాడని, ఆ కారు డ్రైవ్ చేసేది పురుషుడా? స్త్రీనా అన్న సంగతి తెలుసుకునేందుకే అలా వేగంగా ఆమె కారును వెంబడించాడని కొత్త కథనం వినిపించారు. అలా అయితే ఆమె కారును ఎందుకు ఆపాడు? ఆమెను కారు దిగాలని ఎందుకు డిమాండ్ చేశాడు? అంటూ పలువురు నెటిజన్లు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు.



బాలీవుడ్ సినిమాలో బాబా రామ్‌దేవ్?



ముంబయి : ఈ నెల్ల 18న విడుదల కానున్న 'యే హై ఇండియా' చిత్ర ప్రచార కార్యక్రమాల్లో యోగా గురువు బాబా రామ్‌దేవ్ జోరుగా పాల్గొంటున్నారు. ఈ సినిమాతో ఆయన బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వనుండడమే ఇందుకు ప్రధాన కారణం. ఈ సినిమాలోని 'సయ్యా సయ్యా' అనే పాటలో ఆయన కొద్ది సేపు కనిపించనున్నారు. లోమ్ హర్ష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో గావీ చాహల్, దయానా ఉప్పల్ నటించారు. 'ఈ సినిమాలో భారతదేశ సామర్థ్యం గురించి చక్కగా చూపించారు. ఆ విధానం నాకు బాగా నచ్చింది. అందుకే బాగా ఆలోచించి ఈ సినిమాకు ప్రచారం చేయాలని నిశ్చయించుకున్నాను' అని బాబా రామ్‌దేవ్ తెలిపారు. తమ చిత్రానికి బాబా రామట్దేవ్ కంటే గొప్ప ప్రచారకర్త దొరకదని, ఆయన మద్దతు తెలుపుతున్నందుకు రుణపడి ఉంటానని చిత్ర దర్శకుడు లోమ్ హర్ష్ చెప్పాడు.

ముంబయిని దిగ్బంధించిన మరాఠాలు

ముంబయి : మరాఠాలు ముంబయిని దిగ్బంధించారు. మరాఠా క్రాంతి మోర్చా ఇచ్చిన పిలుపు మేరకు సుమారు 5 నుంచి పది లక్షల మంది మరాఠాలు ముంబయిని చుట్టుముట్టారు. ముంబయిలోని బైకుల్లా నుంచి ఆజాద్ మైదానం వరకు దారి తీసిన రహదారులన్నీ కాషాయ రంగు పులుముకున్నాయి. భారీ ఎత్తున కాషాయ జెండాలు చేతబట్టిన మరాఠాలు రిజర్వేషన్ల కోసం మౌన ప్రదర్శన చేశారు. మహారాష్ట్రలో మరాఠాలే ప్రజా ప్రతినిధులుగా ఉన్నారు. అయితే, ప్రజా ప్రతినిధులుగా వారు తమ కోసం చేసిందేమీ లేదని మరాఠాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతోనే బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను కుదించాలని, తమకు రిజర్వేషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రిజర్వేషన్లు ఉపయోగించుకుని వారంతా బాగుపడిపోతున్నారని, తాము మాత్రం అలాగే ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ర్యాలీ ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను మరాఠా క్రాంతి మోర్చా ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా మరాఠాల కోసం ప్రతి జిల్లాలో ఒక్కో హాస్టల్ నిర్మించనున్నామని అన్నారు. ఇందు కోసం ఐదు కోట్ల రూపాయలను ఇప్పుడే కేటాయిస్తున్నామని చెప్పారు. అలాగే మరాఠాలకు రిజర్వేషన్ కల్పించేందుకు అవకాశం ఉందా అన్నది అధ్యయనం చేసేందుకు బీసీ కమిషన్‌కు ఆదేశాలు జారీ చేస్తామని చెప్పారు.



మరాఠాలకు మహా వరాలు

డిమాండ్ల సాధన కోసం ముంబయిలో మహా ప్రదర్శన చేపట్టిన మరాఠాలను సంతృప్తి పరిచేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం వారికి వరాల జల్లు కురిపించింది. ఓబీసీలకు కల్పించే విద్యా రాయితీలను మరాఠాలకూ వర్తింపచేయనున్నట్టు మహా సర్కార్ స్పష్టం చేసింది. మరాఠా విద్యార్థుల హాస్టళ్ల నిర్మాణం కోసం ప్రతి జిల్లాలో స్థలం కేటాయించడంతో పాటు రూ 5 కోట్ల నిధులు కేటాయిస్తామని పేర్కొంది. ఉద్యోగాల్లో కోటా అంశాన్ని పరిశీలించేందుకు బీసీ కమిషన్‌కు నివేదిస్తామని తెలిపింది. మరాఠా మోర్చా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశమైన ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్వయంగా ఈ వివరాలు వెల్లడించారు. ఉద్యోగ, విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు, రైతు రుణ మాఫీ, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కోరుతూ మరాఠాలు కొంత కాలంగా ఆందోళనలు చేపడుతున్న విషయం విదితమే. రాష్ట్ర వ్యాప్తంగా 50కి పైగా ర్యాలీలు నిర్వహించిన మరాఠా మోర్చా ముంబయిలో బుధవారం నిర్వహించిన ప్రదర్శనకు 10 లక్షల మందికి పైగా మరాఠాలు తరలి వచ్చారు. ముఖ్యమంత్రి హామీలతో మరాఠాలు తమ ఆందోళన విరమించారు.

కుంబ్లేకు బకాయిలు చెల్లించిన బోర్డు



ముంబై : భారత క్రికెట్ జట్టుకు ఏడాది కాలం పాటు ప్రధాన కోచ్‌గా సేవలు అందించినందుకుగాను చెల్లించేందుకు అంగీకరించిన మొత్తంలో మిగిలిన బకాయలను బుధవారం నాడు బీసీసీఐ అనిల్ కుంబ్లేకు చెల్లించింది. సుమారు రూ. 97.50లక్షలను కోచ్ ఫీజ్ కింది కుంబ్లేకు అందజేసినట్లు బీసీసీఐ ప్రతినిధులు తెలిపారు. జూన్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ అనంతరం అనిల్ కుంబ్లే టీమిండియా కోచ్ పదవి నుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అతనికి చెల్లించాల్సిన మొత్తాన్ని పెండింగ్ ఉంచకుండా అందజేసినట్లు వారు పేర్కొన్నారు.

మే, జూన్‌కి సంబంధించిన ప్రొఫెషనల్ ఫీజు కింద ఒక్కో నెలకి రూ.48.5 లక్షల చొప్పున రెండు నెలలకి కలిపి రూ.97.50 లక్షలను కుంబ్లేకి అందజేసినట్లు బోర్డు ప్రతినిధులు తెలిపారు. కుంబ్లేకు చెల్లించాల్సిన విషయంలో బీసీసీఐ వద్ద ఎలాంటి బకాయిలు లేవని ఈ సందర్భంగా బీసీసీఐ ప్రకటించింది. తన కోచింగ్ శైలి పట్ల కోహ్లీకి అభ్యంతరం ఉన్న నేపథ్యంలో తాను కోచ్ పదవికి రాజీనా మా చేసినట్లు అనిల్ కుంబ్లే చెప్పారు. అతని స్థానంలో రవిశాస్త్రి కోచ్ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రవిశాస్త్రి ఆధ్వర్యంలోని భారత జట్టు శ్రీలంకలో పర్యటిస్తోంది.

సింధు, సైనాకు బై

ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో





న్యూఢిల్లీ : ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత అగ్రశ్రేణి మహిళా షట్లర్లు పీవీ సింధు, సైనా నెహ్వాల్‌కు బైస్ లభించాయి. స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో ఆగస్టు 21న ఈ టోర్నీ ప్రారంభం అవుతోంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రెండు సార్లు కాంస్యం సాధించిన పీవీ సింధు రెండో రౌండ్లో కిమ్ హ్యూ మిన్ (కొరియా) లేదా హదియా హోస్నీ (ఈజిప్ట్)తో తలపడనుంది. క్వార్టర్ ఫైనల్లో చైనా షట్లర్ సన్‌యూతో ఆమె తలపడే అవకాశాలున్నాయి. ప్రపంచ ఛాంపియన్‌షిప్-2015 రజత పతక విజేత సైనా నెహ్వాల్ తన తొలి పోరును సర్బినా జాకెట్ (స్విస్), నటాల్యా (ఉక్రెయిన్) మ్యాచ్ విజేతతో తలడనుంది. ప్రీ క్వార్టర్స్‌లో కొరియా రెండో సీడ్ సంగ్ హ్యూన్‌తో ఆమె తలపడే అవకాశాలున్నాయి. వరుసగా ఇండోనేషియా, ఆస్ట్రేలియా సూపర్ సిరీస్‌లు గెలిచిన కిదాంబి శ్రీకాంత్ తన తొలి పోరును సెర్గీ సిరాంత్ (రష్యా)తో ఆరంభిస్తాడు.

★ బీ సాయిప్రణీత్ స ల్యూకా వ్రాబర్ (ఆస్ట్రియా), ★ సమీర్ వర్మ స పాబ్లో అబియన్ (స్పెయిన్) ★ రితూపర్ణ దాస్‌స ఐరి మిక్కెల (ఫిన్లాండ్)
★ తన్వీలాడ్ స క్లోయ్ బిర్చ్ (అమెరికా)తో తలపడనున్నారు.

జట్టు నుంచి వెళ్లిపోతానన్నా...

ప్రపంచ కప్ అనుభవాలను పంచుకున్న గోస్వామి



కోల్‌కతా : మహిళల ప్రపంచకప్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లో తన ప్రదర్శన పట్ల తీవ్ర అసంతృప్తికి గురైనట్లు జులన్ గోస్వామి తెలిపారు. దీంతో ఓ క్రమంలో జట్టు నుంచి బయటకు వెళ్లిపోవాలని నిర్ణయించుకొని... తనను జట్టు నుంచి తప్పించాలని కోచ్ తుషార్‌ను కోరినట్లు వెల్లడించింది. కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (సీఏబీ) ఆధ్వర్యంలో వార్షిక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం బుధవారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, భారత మహిళ క్రికెటర్ జులన్ గోస్వామి, సీఏబీ అధ్యక్షుడు, టీమిండియా మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా జులన్ గోస్వామి మాట్లాడుతూ... "ఇటీవల ఇంగ్లాండ్‌లో జరిగిన మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భారత్ ఆడిన తొలి రెండు మ్యాచ్‌ల్లో నా ప్రదర్శన పట్ల తీవ్ర అసంతృప్తి చెందాను. ఈ మ్యాచ్‌ల్లో నేను ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాను. దీంతో వెస్టిండీస్‌తో మ్యాచ్ అనంతరం కోచ్ తుషార్ వద్దకెళ్లి తదుపరి మ్యాచ్ నుంచి నన్ను తప్పించమని కోరాను. కానీ, ఆయన మాత్రం అందుకు ఒప్పుకోలేదు. జట్టులో కొనసాగమన్నారు. దీంతో మిగతా మ్యాచ్‌ల్లో ఆడాను" అని జులన్ వివరించింది. టోర్నీలో భాగంగా సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో తలపడ్డాం. ఫైనల్ చేరాలంటే ఈ మ్యాచ్ తప్పక గెలవాలి. ఆస్ట్రేలియా ప్రపంచంలోనే గొప్ప జట్టు. ఆ జట్టు సారథి మెగ్ లాన్నింగ్ ఎంతో ప్రతిభావంతురాలు. ఆమె బ్యాటింగ్‌కి వస్తే నేనే బౌలింగ్ చేస్తానని మిథాలీకి ముందుగానే చెప్పా. ఆమె ఒప్పుకోవడంతో లాన్నింగ్ బౌలింగ్ చేసి పరుగుల ఖాతా తెరవనీయకుండానే పెవిలియన్‌కి పంపగలిగాను అని జులన్ తన అనుభవాలను పంచుకుంది. ఈ సందర్భంగా గంగూలీ సీఏబీ తరఫున జులన్ గోస్వామికి రూ.10 లక్షల చెక్కును అందజేశారు. జులన్ గోస్వామి ప్రపంచకప్ టోర్నీలో 10 వికెట్లను తన ఖాతాలో వేసుకుంది. ఇంగ్లాండ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మూడు వికెట్లు తీసుకొని షహబాష్ అనిపించింది.

ధోనీ, కోహ్లీల ప్రోత్సాహమే

బౌలింగ్‌లో, ఆల్ రౌండర్ విభాగంలో టాప్‌లో నిలిపింది : జడేజా





న్యూఢిల్లీ : ఐసీసీ తాజాగా ప్రకటించిన టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాడు రవీంద్ర జడేజా బౌలర్, ఆల్ రౌండర్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఎప్పట్నుంచో ప్రథమ స్థానంలో ఉన్న జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కి చెందిన షకీబ్ ఆల్ హసన్‌ను వెనక్కినెట్టి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా పలువురు సోషల్ మీడియా ద్వారా జడేజాకి అభినందనలు తెలిపారు. ట్విటర్ వేదికగా కెప్టెన్ కోహ్లీ శుభాకాంక్షలు కూడా తెలిపాడు. అనంతరం జడేజా ట్విటర్ ద్వారా ఒక ఫొటోని పంచుకుని అభిమానులకు, కుటుంబసభ్యులకు, బీసీసీఐ, ఐసీసీ, టీమిండియాకి ధన్యవాదాలు తెలిపాడు. ప్రధానంగా కెప్టెన్లు ధోనీ, కోహ్లీల ప్రోత్సాహం ఉండడం వల్లే తాను టెస్టుల్లో బౌలింగ్, ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకోగలిగానని పేర్కొన్నాడు. భారత్-శ్రీలంక మధ్య చివరి టెస్టు ఈ నెల 12న ప్రారంభంకానుంది. ఐసీసీ విధించిన సస్పెన్షన్ కారణంగా జడేజా ఈ మ్యాచ్‌కి దూరమైన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే జడేజా టాప్ ర్యాంక్‌లో స్థానం దక్కించుకున్న నేపథ్యంలో ప్రస్తుత కెప్టెన్ విరాట్ కోహ్లీ అతనిని అభినందనలతో ముంచెత్తాడు. గతంలోనూ టీమిండియా కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహించిన మహేంద్ర సింగ్ ధోనీ కూడా జడేజాపై పలు సందర్భాల్లో ప్రశంసల వర్షం కురిపించేవాడు. ఈ నేపథ్యంలో జడేజా అందరివాడిలో జట్టులో కొనసాగిస్తున్నాడు.

డిప్యూటీ కలెక్టర్‌గా విధుల్లో చేరిన సింధు



హైదరాబాద్ : ఒలింపిక్ రజత పతక విజేత భారత స్టార్ బాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్‌లో డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. విజయవాడలోని గొల్లపూడిలో ఉన్న ఏపీ భూపరిపాలన (సీసీఎల్ఏ) కమిషనర్ కార్యాలయానికి చేరుకున్న సింధు ఉద్యోగంలో చేరుతున్నట్లు సీసీఎల్ఏ ప్రధాన కమిషనర్ పునేతాకు రిపోర్ట్ చేశారు. ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించిన సింధుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రూప్-1 ఉద్యోగం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఆమెను డిప్యూటీ కలెక్టర్‌గా నియమిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నియామక పత్రాన్ని అందజేశారు.



వారియర్స్ చిత్తు

31-25తో బెంగళూరు విక్టరీ

నాగ్‌పూర్ : వివో ప్రొ కబడ్డీ ఐదో సీజన్‌లో భాగంగా నాగ్‌పూర్ వేదికగా బెంగళూరు బుల్స్, బెంగాల్ వారియర్స్ జట్లు బుధవారం హోరాహోరీగా తలపడ్డాయి. బెంగళూరులో అజయ్ కుమార్ 8, రోహిత్ కుమార్ 6, ఆశిష్ కుమార్ 5 పాయింట్లతో చెలరేగడంతో బెంగాల్ 31-25 తేడాతో పరాజయం పాలైంది. బెంగాల్‌లో జాన్ కున్ లీ 8 పాయింట్లు సాధించిపెట్టగా... బెంగళూరు14 రైడ్, 12 ట్యాకిల్, 2 ఆలౌట్, 3 అదనపు పాయింట్లు సాధించింది. బెంగాల్ 15 రైడ్, 8 ట్యాకిల్, 2 ఆలౌట్ పాయింట్లు చేసింది. బెంగళూరు జట్టులోని ఫెనోమినల్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకోగా... సొంతగడ్డపై పూర్తిస్థాయిలో ఆధిపత్యాన్ని కనబర్చింది. ఈ మ్యాచ్‌లో వివో పర్‌ఫెక్ట్ రైడర్ అవార్డును అజయ్‌కుమార్ (బెంగళూరు) అందుకోగా... టీవీసీ జూపిటర్ జెడ్ జాదా కా ఫాయిదా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు బెంగళూరుకే చెందిన అశీష్ కుమార్‌కు దక్కింది. ఇక సాహీ హాయ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ స్టార్ స్పోర్ట్స్ ప్రతినిధి అజయ్ కుమార్ (బెంగళూరు) సొంతం చేసుకున్నాడు.

శ్రీలంక క్రికెట్ బోర్డుపై రణతుంగ ఫైర్!



కొలంబో : సొంతగడ్డపై జరుగుతున్న టెస్టు సిరీస్‌లో శ్రీలంక వరుసగా పరాజయాల పాలవ్వుతుండడంతో... ఆ దేశ మాజీ క్రికెటర్ అర్జున రణతుంగ అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతటితో ఆగక ఆ దేశ క్రికెట్ బోర్డుపై దుమ్మెత్తిపోశారు. బోర్డు అధ్యక్షుడు తిలంగ సుమతిపాలపై నిప్పులు చెరిగారు. ఆయనపై విచారణ చేపట్టాలని ఐసీసీని డిమాండ్ చేశారు. టీమిండియాతో జరుగుతున్న మూడు టెస్టుల సిరీస్‌లో శ్రీలంక తొలి రెండు మ్యాచ్‌లు ఓడి సిరీస్ కోల్పోయింది. అంతకు ముందు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలోనూ లీగ్‌దశలోనే నిష్క్రమించింది. ఈ నేపథ్యంలో మ్యాచ్ ఫిక్సింగ్, క్రమశిక్షణ రాహిత్యం గురించి రణతుంగ తీవ్ర విమర్శలు చేశాడు. ఆటగాళ్లకు సంబంధమేమీ లేకున్నా అధ్యక్షుడు సుమతిపాల ఆటలో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపించారు. చాలా మంది అధికారులు, ఆటగాళ్లు మ్యాచ్ ఫిక్సింగ్ సంబంధాలపై విచారణకు నిరాకరిస్తున్నారని, గ్యాంబ్లింగ్ అంశాల్లో సుమతిపాలకు సంబంధాలు ఉన్నాయని, వీటిని విచారించాలని ఐసీసీని రణతుంగ డిమాండ్ చేశాడు. రణతుంగ ఆరోపణలను సుమతిపాల కొట్టిపారేశారు. ప్రతిసారీ ఆట మధ్యలోనే ఆటగాళ్లపై బయటి ప్రభావం పడుతోందని, జట్టు సభ్యులు అంచనాలకు తగ్గట్టు ఆడడం లేదని సుమతిపాల అన్నారు. 2016 జనవరిలో క్రికెట్ బోర్డు అధ్యక్షుడిగా ఎంపికవ్వాలని ప్రయత్నించి విఫలమైన రణతుంగ తనను తొలగించాలనే లక్ష్యతోనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఎదురుదాడికి దిగారు. గతనెలలో రణతుంగ 2011 ప్రపంచకప్‌లో ఫైనల్ ఓటమిపై మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే.

పీసీబీ అధ్యక్షుడిగా నజామ్ సేథీ



కరాచి : పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడిగా నజామ్ సేథీ ఎన్నికయ్యారు. నేటి నుంచి ఆయన మూడు సంవత్సరాలపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. షహర్యార్ ఖాన్ స్థానంలో సేథీ బాధ్యతలు చేపట్టారు. ఈ రోజు ఉదయం నిర్వహించిన సమావేశంలో పీసీబీ బోర్డు గవర్నర్లు సేథీని కొత్త అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు. సేథీ నియామకం పట్ల పలువురు మాజీ పాక్ ఆటగాళ్లు సంతృప్తి వ్యక్తం చేశారు. పాకిస్థాన్ క్రికెట్ లీగ్‌ను విజయవంతం చేయడంలో సేథీ కీలక పాత్ర పోషించారని వసీం అక్రమ్ తెలిపాడు. అధ్యక్ష పదవికి సేథీ పేరును ఆ దేశ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నామినేట్ చేశారు. అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం సేథీ.. షరీఫ్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటి వరకు బోర్డులో గవర్నర్‌గా ఉన్న సేథీ స్థానంలో ఆరీఫ్ ఇజాజ్ వచ్చి చేరాడు.

శంకుస్థాపన చేశారు, నిర్మాణం మరిచారు



- తిరుపతిలో భవన నిర్మాణాల పనులూ అదే దారిలో...
- ఇప్పటికీ అద్దె భవనాల్లోనే-పట్టించుకోని అధికారులు
- తిరుపతిలో ఐఐటీ, ఐఐఎస్ఈఆర్ దుస్థితి ఇది


తిరుపతి, సూర్య ప్రతినిధి : రాష్ట్ర విభజన నేపథ్యంలో తిరుపతినగరికి ప్రముఖ విద్యా ధామంగా ఖ్యాతిని తీసుకువచ్చే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ విద్యా సంస్థలైన ఐఐటీ, ఐఐఎస్ఈఆర్ సంస్థల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాయి. 2015 మార్చి 28న ఏర్పేడు మండలంలోని శ్రీనివాసపురం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, అప్పటి కేంద్ర మంత్రి ఎం.వెంకయ్యానాయుడు, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ తదితరులు కలసి ఈ విద్యాసంస్థల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఇంకా ప్రహరీ పనులు పూర్తికాలేదు. అధికారుల ప్రణాళిక లోపంతో పనులు అనుకున్న మేర జరగడంలేదు. ఉన్నత చదువులు చదువుకునే రాష్ట్ర విద్యార్థులకు జాతీయ విద్యా సంస్థలు అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ఒప్పించి జాతీయ విద్యాసంస్థలైన ఐఐటీ, ఐఐఎస్ఈఆర్‌లను ఏర్పాటు చేయించింది. ఇక్కడి విద్యార్థులు బయటి రాష్ట్రాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తే అవసరమైన మేరకు కేటాయింపులు ఉండవన్న కారణంగా వీటిని ఇక్కడకు ఏర్పాటు చేయించారు. రెండేళ్ల కిందట వీటి ఏర్పాటుకు బీజం పడినా ఇప్పటి వరకు శాశ్వత భవన నిర్మాణాలు ప్రారంభం కాకపోవడం, కేవలం ప్రహరీ నిర్మాణాలు కొనసాగుతుండటంతో విద్యా సంస్థల అభివృద్ధి అనుకున్న స్థాయిలో జరగడంలేదు.

విద్యాసంస్థ- ఐఐటీ సేకరించిన భూమి- 536 ఎకరాలు, పనులు ఎక్కడ- ఏర్పేడు మండలం మేర్లపాక సమీపం, తొలి విడత కేటాయించిన నిధులు- రూ.8.80 కోట్లు, తాత్కాలికంగా ప్రస్తుతం నడుస్తున్నది : చదలవాడ శ్రీకృష్ణతేజ విద్యాసంస్థలప్రాంగణం, విద్యాసంస్థ-ఐఐఎస్ఈఆర్ సేకరించిన భూమి- 252 ఎకరాలు,'పనులు ఎక్కడ ఏర్పేడు మండలం శ్రీనివాసపురం, తొలి విడత కేటాయించిన నిధులు- రూ.7.30 కోట్లు, తాత్కాలికంగా విద్యాసంస్థ నడుస్తున్నది. శ్రీఅన్నమాచార్య కళాశాల ప్రాంగణం, అడుగడుగునా.. అడ్డంకులే, జాతీయ విద్యా సంస్థల ఏర్పాటుకు ప్రారంభం నుంచి అడ్డాలు అభ్యంతరాలు కారణంగా పనులు నానాటికి మరింత ఆలస్యంగా జరుగుతున్నాయి. ప్రధానంగా ఐఐటీ కోసం ఏర్పేడు మండలం మేర్లపాక సమీపంలో 331 నుంచి 372 సర్వే నంబర్ల పరిధిలోని 536 ఎకరాల భూములను కేటాయించారు. ఈ కేటాయింపు చేసిన భూముల్లోని కొంత భాగాన్ని 115 మంది రైతుల నుంచి స్వీకరించారు. ఐఐఎస్ఈఆర్ విషయానికి వస్తే ఏర్పేడు మండలంలోని శ్రీనివాసపురం వద్ద 3, 4, 5 సర్వే నంబర్ల పరిదిలోని జంగాలపల్లి వద్ద 12 ఎకరాలు, 230 సర్వే నంబరులో చిందేపల్లి సమీపంలో 50 ఎకరాలు, 380 నుంచి 418 సర్వే నంబర్ల వరకు పంగూరు వద్ద 186 భూములతో పాటు మిగిలిన ప్రభుత్వ భూములను కలిపి 252 ఎకరాలు అందజేశారు. భూముల సేకరణకు సంబంధించి నిర్వాసిత రైతులకు పరిహారం చెల్లింపులు పూర్తయ్యాయి. నిర్వాసితులు ఇంటికో ఉద్యోగం, సేకరించిన భూముల్లో ఉన్న బోర్లు, మామిడి ఇతరత్రా చెట్లకు సంబంధించి పరిహారాన్ని కూడా ఇవ్వాలంటూ పట్టుబట్టాయి. ఇదే విషయమై పలు దఫాలు నిర్వాసితులు జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా అడ్డుకున్నారు. ఫలితంగా పనులు నానాటికి ఆలస్యమవుతూ వచ్చాయి. దీనికి తోడు ఇక్కడి విద్యాసంస్థల్లో ప్రహరీ నిర్మాణం పనులను దక్కించుకున్న గుత్తేదారులకు తొలుత బిల్లులు అందని కారణంగా కొన్నాళ్లపాటు పనులు నిలుపుదల చేశారు. ఇలా ప్రారంభించినప్పటి నుంచి ఎన్నో అడ్డంకులు, అభ్యంతరాలతో పనులు ముందుకు సాగలేదు. జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న సూచనతో ఉప పాలనాధికారి ఇక్కడి నిర్వాసిత రైతులతో ఇటీవల చర్చలు జరపడంతోమళ్లీపనులు ప్రారంభమయ్యాయి.

జరిగింది కొంతే..

కేంద్ర ప్రభుత్వం అనుమతులు వచ్చిన వెనువెంటనే జాతీయ విద్యా సంస్థల పక్కా భవన నిర్మాణ పనులు ప్రారంభమయినా తరచూ వస్తున్న అభ్యంతరాలతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందాన తయారైంది. ఇప్పటికిప్పుడు పనులు పూర్తి కావన్న భావనతో ఐఐటీకి శ్రీచదలవాడ కృష్ణతేజ విద్యాసంస్థల ప్రాంగణంలోను, ఐఐఎస్ఈఆర్ సంస్థను అన్నమాచార్య కళాశాల ప్రాంగణంలో నడుపుతున్నారు. ఏర్పేడు సమీపంలో కేటాయించిన భూముల్లో ఇప్పటి వరకు జరిగిన పనులు పరిశీలిస్తే కొంతే. ఇంకా చేయాల్సిన పనులు ఎంతో ఉంది. జరుగుతున్న పనుల పర్యవేక్షణను ప్రభుత్వం ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, పక్కా గృహనిర్మాణ శాఖ, వెద్య, ఆరోగ్యశాఖల పర్యవేక్షణ కింద చేపట్టే విధంగా ఆదేశాలిచ్చింది. ఆ ప్రకారం ప్రస్తుతం పనులు ప్రారంభమయ్యాయి.

ఐఐటీకి రూ.8.80 కోట్లు నిధులు కేటాయించగా ప్రస్తుతం విద్యాసంస్థలకు కేటాయించిన స్థలంలో ప్రహరీ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. విస్తీర్ణం ఎక్కువ కావడం, కొండ ప్రాంతాన్ని ఆనుకుని ఉండటంతో వర్షాలకు నిర్మాణాలు దెబ్బతినకుండా దాదాపు పది అడుగుల లోతు నుంచి పనులు చేసుకుంటూ వస్తున్నారు. ప్రహరీ నిర్మాణం ఒక మోస్తారుగా పూర్తి చేశారు. ఇక ఐఐఎస్ఈఆర్ విషయానికి వస్తే.. ఇటీవలే పనులు ప్రారంభమయ్యాయి. ప్రహరీ నిర్మాణానికి పలు చోట్ల పిల్లర్లు మాత్రం వేశారు. నిర్మాణ పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. ఇప్పటి నుంచి నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్తే తప్ప.. వీలైనంత త్వరలో పనులు పూర్తయ్యే అవకాశాలు కన్పించడం లేదు.



త్వరగా పనులు పూర్తి చేస్తాం

జాతీయ విద్యా సంస్థలకు కేటాయించిన స్థలంలో ప్రస్తుతం ప్రహరీ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. తొలుత వచ్చిన అభ్యంతరాలతో కాస్తంత ఆలస్యం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు అన్నీ అడ్డంకులు తొలగిపోయాయి. ప్రస్తుతం వేగవంతంగా చేపడుతున్నాం. తమతో పాటు మరిన్ని శాఖలు కూడా పనులు చేపడుతున్నాయి. వీలైనంత త్వరలోనే తమకు అప్పగించిన పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నామని డిప్యూటీ ఇంజినీరు, ఆర్అండ్‌బీ విభాగం, సహదేవరెడ్డి తెలిపారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·